శ్రీరస్తు ! శ్రీ రాజరాజేశ్వరీ త్రిపురసుందరీ సదాశివ పరదేవతాభ్యాం నమః

శ్రీ పరాభవ నామ సంవత్సర పూర్ణ శాస్త్రీయ సనాతన పఞ్చాఙ్గమ్

బ్రహ్మశ్రీ పిడపర్తి చినపూర్ణార్య సిద్ధాంతినః ద్వితీయ పుత్రస్య సుబ్రహ్మణ్యశాస్త్రిణః

ద్వితీయ పుత్రస్య శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిణః

పుత్రైః సర్వశ్రీ 1. వీరేశ్వరశాస్త్రి, 2. సీతారామ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, 3. భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రిభిశ్చ

విఘ్నేశ విధిమార్తాండ చంద్రేంద్రోపేన్ద్ర వందిత ।
నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే ॥
వేదమయీం నాదమయీం బిందుమయీం పరపదోద్య దిందుమయీం ।
మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీం ॥

సంవత్సర ఫలమ్

శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు.

ఈ సం॥న రాజు - సస్యాధిపతి-నీరసాధిపతి గురుడు। మంత్రి కుజుడు। సేన-అర్ఘ మేఘాదిపతిగా చంద్రుడు। ధాన్యాదిపతి-బుధుడు, రసాధిపతి-శని ఇట్లు నవనాయకులలో 7 ఆధిపత్యములు శుభులకు 2 ఆధిపత్యములు పాపులకు ఏర్పడినవి। 30 ఆధిపత్యము లందు 7ఆదిపత్యములు పాపులకు 23 ఆధిపత్యములు శుభులకు ఏర్పడినవి। ఈసం॥న పశుపాలకుడిగా దొడ్డి నుండి విడిపించువానిగా శ్రీ కృష్ణునికి దొడ్డిపెట్టు వానిగా బలరామునికి ఆధిపత్యములు ఏర్పడినవి। పశువులు ఆరోగ్యకరముగా నుంటు సుభిక్షముగా నుండకలవు। 4 కుంచములు వర్షము -మధ్యమ వర్షములు కురియును। ఈ వర్షము నందు '8' భాగములు సముద్రముపైన పర్వతములపై '9' భాగములు '3' భాగములు భూమి మీద వర్షించును। ఈ సం॥న బ్రాహ్మణుని చేతిలో కుంచముండును। సామాన్య వర్షములుకాలోచితముగా కాక వైశాఖంలో కొన్ని ఉండి, నిజజ్యేష్ఠ-ఆషాఢ బహుళ ములందు-శ్రావణ బాద్రపదములందు సామాన్యముగా



ఉంటు తూర్పువానలు సగటుగా కురియ కలవు '16' వీసములందు '9' వీసముల పంట ఫలించ కలదు। పూర్వసస్యముల కంటే ఉత్తరసస్యములు సమృద్ధిగా ఫలించును। అన్ని రకముల పంటలు బాగుగా ఫలించును।

ఈ సం॥న మన ప్రాంతములందు కనిపించు గ్రహణము లేవు జ్యేష్ఠము ఈ సం॥న అధికమాసముగా ఏర్పడినది। 2-06-2026 నుండి శ్రీ యమునా నదికి పుష్కరములు ప్రారంభమగును। శ్రీప్లవంగలో 26-06-2027న గోదావరి నదికి పుష్కరములు ప్రారంభమవ్వకలవు.

సర్వేషాం సమస్త సన్మంగళాని భవన్తు

కలియుగ గతాబ్దములు	5127	శాలివాహన శకాబ్దములు	1948
ఫసలీసన్	1435-36	హిజరీసన్	1447-48
హూణశకం	2026-27	భారత స్వాతంత్ర్య శకం	79-80
శ్రీ శంకరాచార్య సం॥లు	2097	శ్రీ రామానుజాచార్య సం॥లు	1009

పంచాంగ పద్ధతి వివరణము

ఇందు కాలమానము యథాప్రకారముగా రాజమండ్రి, కాకినాడ, ఏలూరు మొదలగు ఆంధ్రప్రదేశ్ మధ్యభాగమునకు చూపబడినది. తిథి, నక్షత్రములు, రవిప్రవేశములు, రవేతరగ్రహముల రాశి ప్రవేశములు ఘటికలలోను, గంటలలోను చూపబడినవి. పాఠకుల సౌకర్యము కొరకు యోగ కరణములు, రవేతర గ్రహముల పాద ప్రవేశములు శుభముహూర్తములు వర్జ్యములు, దుర్ముహూర్తములు, అమృతకాలములు, మహాపాతలు, గంటలలో మాత్రము చూపబడినవి. దినప్రమాణము, రవి భుక్తులు ఘటికలలో చూపబడినవి. ఆబ్దికాదులకు సందేహ తిథి నిర్ణయములు చూపబడినవి. భారత ప్రభుత్వముచే నియమించబడిన కాలెండరు రీఫార్మ్ కమిటీవారి నిర్ణయము ననుసరించి ప్రకటింపబడిన ఇండియన్ ఎఫెమెరిను అండ్ నాటికల్ అల్మానాక్కునకు సరిపడునట్లు చూపబడినవి. నూతన వేధశాలలయందు కనుగొనబడిన భూకేంద్రమునకు సరిపడు వాస్తవిక రవిచంద్రులచే సాధింపబడిన తిథ్యాధికము, గ్రహసంచారము చూపబడినవి. ఈ తిథ్యాధి గ్రహ సంచారములే పంచాంగమున వ్రాసినట్లు ఆకసమున సరిపడుచున్నవి. అందు తిథ్యాధి ఘటికలు ఉదయాస్తమయములు, శుభముహూర్తములు, దుర్ముహూర్తములు, లగ్నాంతకాలములు రాజమండ్రి, కాకినాడ, ఏలూరు ప్రాంతములకు చూపబడినవి. నిరయణ స్ఫుటగ్రహములు ఇండియన్ స్టాండర్డు టైము ననుసరించి A.M. గం॥ 5-30ని॥లకు చూపబడినవి, దేశాంతర చక్రములును చూపబడినవి. ఇందు వేదాంగ జ్యోతిష్యమున సూచింపబడిన అశ్విన్యాదిని గ్రహించి ఈపంచాంగ రచన చేసియున్నాము. కావున వైదికము, సనాతనము కూడా యగుచున్నది. 1 అక్షాంశ లగాయతు 30 అక్షాంశ వరకు లగ్నప్రమాణములు ఇవ్వబడినవి. శాస్త్రమునకు, ప్రత్యక్షమునకు సముచితమై యొప్పు ఈ పంచాంగమును గ్రహించి శ్రౌతస్మార్తకర్మల నాచరింపగోరుచున్నాము. విజయవాడకు, విజనగరమునకు, హైదరాబాద్‌నకు, మద్రాసు(చెన్నై)నకు, తిరుపతిల ప్రతిరోజు సూర్యోదయాస్తమయ గంటలు, అనుదిన రాశిచక్రములు ఇవ్వబడినవి.

వెల : 120/-

విషయసూచిక

తిథి సందేహములు	2
దేశాంతర చక్రము	4
రాశిలగ్న ప్రమాణములు	5
ముఖ్య పండుగలు	6
ఆంధ్రప్రదేశ్, భారతదేశముల సౌభాగ్యములు-దేశారిష్ట యోగములు	10
పీఠికా ప్రారంభము	11
బ్రహ్మయుఃప్రమాణము	12
పరాభవనామ సంవత్సర ఫలం	13
నాయకులకు- ఉపనాయకులు ఫలితం	13
వర్షధాన్యాది ప్రమాణములు	15
రవ్యాది గ్రహ సంచార ఫలములు	16
కందాయ - ఆదాయ వ్యయాది ఫలములు	17
మకర సంక్రాంతి పురుష లక్షణము	18
శుభముహూర్తములు	19
వర్ష యోగములు	25
ధరవరలు	26
మాసాధిపతులు, కార్తులు - ఫలములు	27
వాస్తు ప్రకరణము	28
వధూవర గుణమేళన చక్రం	30
వధూవర రాశి కూటాది చక్రం	31
ఉపయుక్త విషయములు	32
తిరుమల సూర్యోదయాస్తమయములు	34
విజయవాడ సూర్యోదయాస్తమయములు	35
విజయనగర ప్రాంత సూర్యోదయాస్తమయములు	36
మద్రాసు సూర్యోదయాస్తమయములు	37
హైదరాబాదు సూర్యోదయాస్తమయములు	38
మహిళలకు శుభాశుభ సమయములు	39
నామనక్షత్ర పరిజ్ఞానము	41
బాలారిష్ట గ్రహములు-భంగములు	42
జాతిశౌచాది విషయములు	42
గౌరీ పంచాంగము- ఆనందాది యోగములు	47
తారాబలం చూచుకొనే విధానము	48
గృహారంభాది శుభముహూర్తములు	50
గోచార (రాశి) ఫలములు	49
పంచాంగం తిథులు -లగ్నాంతకాలములు - గ్రహస్పుటములు	62
రాశి చక్రములు -	114
రవ్యాది స్ఫుటగ్రహములు యురేనస్, నెప్ట్యూన్	120
అమెరికా పంచాంగం (Los Angeles)	121

సందిగ్ధతిథి నిర్ణయము : తిథి సందేహములు

సూర్యోదయాది కాలిక దేశ భేదములు

1. 23.10.2026 అశ్వ శు.ద్వాద శుక్ర ప 2.36 అపరాహ్ణాంతః ప3.19
"తిథి(12+13) ద్వయం "
24.10.2026 త్రయో.శని ప1.37 అపరాహ్ణాదిః ప12.59
చతుర్దశీ తిథిః

ఏలూరు నుండి పశ్చిమ ప్రాంతములకు

2. 28.12.2026 మార్గ బ.పంచమి.సోమ ప2.59 అపరాహ్ణాంతః ప3.16
పంచమీ తిథిః
29.12.2026 షష్ఠి.మంగళ ప 1.25 అపరాహ్ణాదిః ప1.04
తిథి(6+7) ద్వయం

విజయనగరాది తూర్పు ప్రాంతములకు

సూర్యోదయాది కాలిక దేశ భేదములు

1. 29.06.2026 నిజ.జ్యేష్ఠ శు.పూర్ణిమ సోమ(౬౦.౦౦) 24.00
30.06.2026 శు.పూర్ణి మంగళ (౦.౦౫)ఉ5.27న తదాది బ.పాడ్యమి

2. 03.10.2026 భాద్ర.బ.సప్త శని(౫౩) ప 8.00
04.10.2026 బ.అష్ట.ఆది (౦.౧౦)ఉ5.52(౫౫.౦౫)ఏష్యా నవ.రా3.54

3. 16.10.2026 ఆశ్వ.శు.షష్ఠి (౬౦.౦౦) 24.00
17.10.2026 బ.షష్ఠి (౦.౧౦) ఉ5.55 తదాది సప్తమి

4. 30.01.2027 పుష్య.బ.నవమి శని(౬౦.౦౦)24.00

31.01.2027 బ.నవ ఆది(౦.౦౮) ఉ 6.34 తదాది దశమి

విజయనగరాది తూర్పు ప్రాంతములకు

5. 08.12.2026 కార్తి బ.అమా.మంగళ (౫౯.౫౫) తె 6.24

09.12.2026 మార్గ శు.పాడ్య బుధ (౬౦.౦౦) 24.00

ఏలూరి నుండి పశ్చిమ ప్రాంతములకు

(ప్రాంతీయ అపరాహ్ణ- సూర్యోదయ బేధములు పరిశీలన చేసుకోగలరు.)

జానకీ పురాగ్రహార వర్ణనమ్

శ్లో॥ యత్ర స్వర్లోక నిశ్శ్రేణ్యధి వసతి వసిష్ఠాపగా శ్రోత్రియాణాం
వేదాభ్యాసాత్ప్యయంభూ రపి వితతభియా మ్రేడనే బద్ధ దీక్షః
యత్ర శ్రీరామచంద్రః కృతవసతి రభూత్సీతయా భక్త బృందై
శ్చైతాద్భాగ్జానకీపు ర్యభిజయతి కృతా జానకీ ఖ్యాత రాజ్ఞ్యా.

జగద్గురు వర్ణనమ్

శ్లో॥ జగతాం గురవో నిత్యం శంకరాచార్య రూపిణః
స్మరణే మోక్షదాతారః కామకోటి మఠేశ్వరాః
శ్రీ చంద్రశేఖర జయ శంకర విజయ సంజ్ఞికాః
వయమింద్ర సరస్వత్యో-వంతు మూర్తిత్రయాత్మకాః



జగద్గురు వర్ణనమ్

శ్లో॥ సత్యమద్వయార్ధ తత్త్వ భాషణై ర్విభూషితమ్
మూల కాంచికామకోటి పీఠ ఉత్తరాధిపమ్ ॥
యోగలింగ చంద్రమౌళి పూజనం గురూత్తమమ్
సత్యచంద్రశేఖరేంద్ర మాశ్రయే సరస్వతీమ్ ॥

కులగురుస్తుతిః

ఉచ్చైరాగ్రహనిగ్రహం ప్రవితత జ్యోతిః పదైకాశ్రయం ।
విద్యాగోచర మహతోరుతమసం త్రయ్యాత్మకం నిస్సమం ॥
శ్రీమన్నోరి కులాగ్రణీ మణిమిమం శ్రీ సూర్యనారాయణం ।
విద్వాంసం తమిమేవయం శుభధియా నిర్విఘ్నమారాధ్నుమః ॥



శ్రీ పిడపర్తి
చినపూర్ణయ్య సిద్ధాంతి



శ్రీ పిడపర్తి
సుబ్రహ్మణ్య శాస్త్రి

శ్రీ పిడపర్తి
సుబ్రహ్మణ్య శాస్త్రి

గురుంచపితరంవందే సుబ్రహ్మణ్య సుధీమణిం ।
జ్యోతిశ్శాస్త్రేచ నిష్ణాతం ధర్మశాస్త్ర విశారదం ॥
శ్రీపాదాన్వయ సంభూతం । లక్ష్మీ నారాయణం గురుం ।
మహాభాష్యార్థతత్వజ్ఞం । వందేశాబ్దిక శేఖరం ॥
కృష్ణాఖ్యశాస్త్రిణం వందే । శ్రీవిద్యాపరిపూజకం ।
యత్కృపాలేశమాత్రేణ । పంచాంగం వితనోమ్యహం ॥

స్వీయ వంశక్రమః

శ్రీ కౌండిన్యస గోత్రే పిడపర్త్యాఖ్యాన్వయే ప్రసిద్ధతమే । త్రిస్కంధ శాస్త్ర కృతినో భవంతి శశ్వద్బహోఃకాలాత్॥ చలమాఖ్య వేంకట చలాఖ్యస్తత్రాభ వద్విబుధః । యోలుప్తమాస విషయక వాదే నా గణయదపిచ విశ్వపతిం॥ తస్య సుతస్తత్సదృశః శేషాచలదైవవిత్ప్రవరః ॥ జిజ్ఞాతే తస్యతౌపూర్ణౌ విద్యాసుపరిపూర్ణౌ । తయోర్ద్వితీయో-ద్వితీయ ప్రతిభావాన్బుధోత్తమః। శ్రీ పుష్కరాది సంప్రాప్తోజ్జ్వల దృశాః । తద నుగ్రహాప్త విద్యాః పంచసుతాస్తస్య శంభు వక్త్రసమాః। శాంతస్తేషాం ద్వితీయ శ్శ్రీసుబ్రహ్మణ్య స్సుధీమణిః । బాల్యే వయసితాతేన జ్యోతిశ్శాస్త్రే సుశిక్షితః । వారాణస్యాంగురు ర్యస్య ద్వెపాఖ్య మురళీధరః తదనుగ్రహసంప్రాప్త గోళవిద్యావిచక్షణః ॥ బాపూ దేవోక్త టిప్పణ్యాం విచారణ విశాలధీః॥ సుధాకరోక్త మర్మజ్ఞశ్శిష్యైక ప్రియదర్శనః । సర్వ సిద్ధాంతవేత్తా చ సర్వతంత్ర స్వతంత్ర ధీః । ధర్మ శాస్త్రే మహాప్రాజ్ఞశ్శాబ్దే కృత పరిశ్రమః । జేతాసభాసు శత్రూణాంగణితే భీమ పరాక్రమః । మహారాజస్య విజయనగర్యాందైవ విన్మణిః । శైవ బాలా మహామంత్ర శివ పూజా పరాయణః ॥ యస్మైదత్తం శ్రీముఖం శ్రీకామకోటి మఠేశ్వరైః ॥ గజానన గుహౌశంభోరివద్వౌ తస్య నందనౌ । తయోర్ద్వితీయో-ద్వితీయ స్సుబ్రహ్మణ్య స్సుధీమణిః ॥ త్రయో-గ్నయ ఇవత్రయః పుత్రాః తస్యజాతా మహాత్మనః ॥ జ్యేష్ఠో వీరేశ్వరఖ్యాతః శబ్దశాస్త్ర విచారకః ॥ గణితేజాతకేస్కందే ముహూర్తేచ కృతశ్రమః । సీతారామ సుధీరస్యః సుబ్రహ్మణ్యపదాభిదః । తృతీయోభాస్కర ఖ్యాతః జ్యోతిశ్శాస్త్ర విభాకరః । కాలనిర్ణయకశ్చైవ ప్రశ్నజాతక హస్కరః । పితృసంప్రాప్త విద్యాస్తేవయంసమ్మిల్యసోదరాః । పంచాంగసిద్ధి సరణిం కుర్మః వంశక్రమాగతామ్ ॥ తేవయం మద్పితి సంవిధాయచ పితుః పాదారవిందం ముహుర్నత్వా సాహితి పాణినీయ కణభుక్తం త్రాది తత్తద్గురూన్ । జ్యోతిర్మాన వినిర్ణయే నిగదితా యేహేతవ స్తైర్భృశం । శాస్త్రం ప్రాక్తన సంప్రదాయ సహితం సంచిత్యపిత్రాయధా । విచింత్య శాస్త్రాణి యథామతీదం విరచ్యతే దేశిక సంప్రసాదాత్ । మాత్సర్య ముత్సార్య మనీషి వర్యైరాస్తిక్యబుద్ధ్యా పరిపాల నీయమ్ ॥

తిథ్యాదులయందు దేశాంతర చక్రము

గ్రామము	చైత్ర మేష	వైశాఖ వృషభ	జ్యేష్ఠ మిథున	ఆషాఢ కర్కాటక	శ్రావణ సింహ	భాద్ర కన్యా	ఆశ్వయు తుల	కార్తీక వృశ్చి	మార్గ ధను	పుష్య మకర	మాఘ కుంభ	ఫాల్గుణ మీన
శృంగేరి	ల-65	-73	-79	-80	-79	-73	-65	-57	-53	-49	-53	-57
మైసూరు	-50	-60	-69	-72	-69	-60	-50	-41	-32	-28	-32	-41
బెంగళూరు	-42	-51	-58	-61	-58	-51	-42	-33	-26	-23	-26	-33
అనంతపురం	-42	-47	-51	-57	-51	-47	-42	-37	-33	-31	-33	-37
బళ్ళారి	-42	-52	-55	-56	-55	-52	-42	-46	-44	-43	-44	-46
కర్నూలు	-33	-40	-42	-43	-42	-40	-33	-34	-32	-31	-32	-34
హైదరాబాదు	-32	-31	-30	-30	-30	-31	-32	-33	-33	-34	-33	-33
తంజావూరు	-27	-40	-51	-54	-51	-40	-27	-14	-4	-0	-4	-14
కుంభకోణం	-23	-33	-47	-51	-47	-33	-23	-9	+2	+5	+2	-9
వరంగల్లు	-24	-23	-23	-22	-23	-23	-24	-25	-25	-26	-25	-25
తిరుపతి	-25	-31	-36	-39	-36	-31	-25	-19	-14	-12	-14	-19
నెల్లూరు	-17	-23	-27	-29	-27	-23	-17	-11	-7	-5	-7	-11
మద్రాసు	-15	-24	-31	-33	-31	-24	-15	-6	-0	-3	-0	-6
కాంచీపురం	-20	-28	-36	-38	-36	-28	-20	-11	-3	-1	-3	-11
విజయవాడ	-12	-13	-14	-14	-14	-13	-12	-11	-10	-10	-10	-11
భద్రాచలం	-9	-7	-5	-4	-5	-7	-9	-12	-14	-15	-14	-12
బందరు	-7	-7	-8	-8	-8	-7	-7	-6	-5	-5	-5	-5
విజయనగరం	++16	++18	++20	++22	+20	+18	+16	+14	+12	+10	+12	+14
బరంపురం	+30	+34	+38	++41	+38	+34	+30	+26	+22	+20	+22	+26
రంగూన్	+145	+145	+144	+144	+144	+145	+145	+145	+146	+146	+146	+145

సూచన

రాజమండ్రి నుండి భారత ప్రభుత్వము వారిచే నిర్ణయింపబడిన చైత్రాది మాసారంభము అనగా మేషాది సాయన మాసారంభమునందు కలుగు దేశాంతర విఘటికలు యీ పై చక్రము నందు చూపబడినవి. స్వగ్రామమునకు సమీపమందున్న పట్టణమునకు అభీష్ట సాయన మాసాదియందుగల విఘటికలను ఈ చక్రము ననుసరించి రాజమండ్రికి పశ్చిమ దేశములయందు వారు యీ పంచాంగమందలి తిథ్యాదులలో తీసివేయుగాను ప్రాగ్దేశముల వారు కలుపగాను స్పష్టనమునకు సూర్యోదయాది తిథ్యాది కాలములగుచున్నవి. యీ రాజమండ్రి యమ్యోత్తర రేఖకు సమీపమందుగల దక్షిణోత్తరదేశములవారు ఇందు ఆయా మాసములలో చూపిన +ధన -ఋణ చిహ్నములను గుర్తించి సంస్కరించుకొనవలెను. ఇందు చూపిన ఘటికలు మాసాదియందు చూపబడినవి. మాసమధ్యమందు త్రైరాశికముచే దేశాంతరమును సంస్కరించినచో సూర్యోదయాది స్ఫుట తిథ్యాది కాలములగును. ఇష్ట గ్రామమునకు సూర్యోదయ గంటలపై ప్రకారము దేశాంతర విఘటికలగు నిమిషములను ఈ రాజమండ్రికగు సూర్యోదయ గంటలలో ధన ఋణ చిహ్నములకు వ్యత్యస్తముగా (అనగా రాజమండ్రికి పశ్చిమ దేశమందుండు వారు కలుపగను, ప్రాగ్దేశవానులు తీసివేయగను) సంస్కరించిన యెడల స్టాండర్డు టైము ననుసరించి ఇష్ట గ్రామమునకు సూర్యోదయ గంటలగును. ఈ ప్రకారము సూర్యాస్తకాలమునకు చేయరాదు. ఉదాహరణము - మే 21 తేదీ మిథునాయనం కాన విజయనగరము విఘ 20 ఇందుకగు నిమి 8. ఈ తేదీని పంచాంగమందలి ఉదయ గంటలు 5-32 తీసివేయగా 5-24 విజయనగరమునకు ఉదయం గంటలు అగుచున్నవి. ఇట్లు చెన్నపురికి చూపిన విఘటికలు 30 నిమి 12, వీటిని కలుపగ 5-44 చెన్నపురికి ఉదయ గంట అగుచున్నవి. అస్తమయమునకు ఇట్లు చేయరాదు.

లగ్నాంత కాలములయందు దేశాంతర చక్రము

గ్రామము	మీనం	మేషం	వృషభం	మిథునం	కర్కాటకం	సింహం	కన్యా	తుల	వృశ్చికం	ధనుస్సు	మకరం	కుంభం
మైసూరు	+24	+27	+29	+28	+25	+22	+17	+14	+12	+12	+15	+19
బెంగళూరు	+19	+22	+24	+23	+21	+18	+14	+11	+9	+10	+12	+15
అనంతపురం	+18	+20	+20	+20	+19	+17	+15	+13	+16	+13	+14	+15
బళ్ళారి	+21	+22	+22	+22	+21	+20	+18	+17	+16	+17	+17	+19
కర్నూలు	+16	+16	+17	+16	+16	+15	+14	+13	+12	+13	+14	+14
హైదరాబాదు	+13	+12	+12	+12	+13	+13	+13	+14	+14	+14	+13	+13
వరంగల్లు	+8	+7	+7	+7	+7	+9	+9	+10	+11	+11	+10	+8
తిరుపతి	+12	+14	+16	+15	+13	+11	+7	+5	+4	+4	+6	+9
నెల్లూరు	+9	+10	+11	+11	+10	+8	+5	+4	+3	+3	+4	+6
మదరాసు	+9	+11	+14	+12	+10	+7	+3	+0	-1	+0	+2	+5
కుంభకోణం	+14	+18	+20	+19	+16	+11	+5	+1	-1	+0	+3	+8
కాంచీపురం	+11	+4	+15	+15	+12	+9	+5	+3	+1	+1	+4	+7
భద్రాచలం	+3	+2	+2	+2	+3	+4	+4	+5	+5	+5	+4	+3
బందరు	+3	+3	+3	+3	+3	+3	+3	+2	+2	+2	+1	+2
విజయవాడ	+5	+5	+5	+5	+5	+5	+4	+4	+4	+4	+4	+4
విజయనగరం	-6	-8	-8	-8	-7	-6	-4	-4	-3	-2	-2	-5
బరంపురం	-13	-15	-16	-16	-14	-11	-9	-7	-5	-6	-8	-10

తిథులలో చూపబడిన లగ్నాంత కాలములు స్టాండర్డు టైము ననుసరించి రాజమండ్రికి లగ్నాంతకాలములు అగుచున్నవి. ఇతర దేశములవారు ఈ చూపబడిన దేశాంతర చక్రము ననుసరించి ఆయా లగ్నాంతకాలములకు చూపబడిన నిమిషములకు రాజమండ్రి పశ్చిమ దేశమున నుండువారలు ఆయా కాలములో కలుపగాను, ప్రాగ్దేశముల యందుండువారు తీసివేయగను స్టాండరు టైముననుసరించి ఇష్టమగు నాయా నగరములకు లగ్నాంతకాలములగును. తిథులలో ప్రతి మాసము దిగువను ప్రతిరోజు లగ్నాంతకాలములు చూపబడినవి.

భారతదేశమున ఆయా అక్షాంశ ప్రదేశములకు మేషాది నిరయణ రాశి ప్రమాణములు - ఘటికలు - విఘటికలు - పరలు

N.B:పది అక్షాంశ ప్రదేశమున గల పుర ప్రాంతములు మొదలు ముప్పది అక్షాంశ ప్రదేశమున గల పట్టణ ప్రాంతముల వరకు ఈ చూపిన నిరయణ మేషాది రాశి ప్రమాణములను ప్రోక్తంచేయబడ్డాను. భారతదేశమున చాలా భాగము వరకు ఈ రాశి ప్రమాణములను ప్రామాణికంచుకొనవచ్చును.

	మేషము ఘ.విఘ.పర	వృషభము ఘ.విఘ.పర	మిథునము ఘ.విఘ.పర	కర్కాటకము ఘ.విఘ.పర	సింహం ఘ.విఘ.పర	కన్య ఘ.విఘ.పర	తుల ఘ.విఘ.పర	వృశ్చికం ఘ.విఘ.పర	ధనస్సు ఘ.విఘ.పర	మకరం ఘ.విఘ.పర	కుంభం ఘ.విఘ.పర	మీనం ఘ.విఘ.పర
10	౪-౩౫-౧౬	౫-౮-౧౦	౫-౨౮-౧౧	౫-౨౦-౦౧	౫-౨-౧౯	౪-౫౭-౫౧	౫-౧౧-౦౩	౫-౨౭-౨౧	౫-౨౦-౫౧	౪-౫౦-౧౬	౪-౨౨-౦౭	౪-౧౬-౧౪
11	౪-౩౩-౨౬	౫-౭-౧౦	౫-౨౮-౩౫	౫-౨౧-౩౨	౫-౪-౨౨	౪-౫౯-౫౯	౫-౧౩-౪	౫-౨౮-౨౦	౪-౪౮-౪౪	౪-౨౦-౧౪	౪-౧౮-౧౪	౪-౧౪-౬
12	౪-౩౧-౩౪	౫-౬-౧౧	౫-౨౮-౫౭	౫-౨౩-౫	౫-౬-౨౬	౫-౨-౮	౫-౧౪-౫౫	౫-౨౯-౨౦	౫-౨౦-౫	౪-౪౭-౧౨	౪-౧౮-౧౦	౪-౧౧-౫౭
13	౪-౨౯-౪౧	౫-౫౩-౧౧	౫-౨౯-౨౦	౫-౨౪-౩౮	౫-౮-౩౧	౫-౪-౧౮	౫-౧౬-౪౭	౫-౩౦-౨౧	౫-౧౯-౪౨	౪-౪౫-౩౮	౪-౧౬-౫	౪-౯-౪౮
14	౪-౨౭-౪౮	౫-౪-౯	౫-౨౯-౨౬	౫-౨౬-౧౨	౫-౧౦-౩౮	౫-౬-౨౮	౫-౧౮-౪౧	౫-౩౧-౨౧	౫-౧౯-౧౯	౪-౪౪-౪	౪-౧౩-౫౯	౪-౭-౩౭
15	౪-౨౫-౫౩	౫-౩-౯	౫-౩౦-౭	౫-౨౭-౪౭	౫-౧౨-౪౫	౫-౮-౩౯	౫-౨౦-౩౬	౫-౩౨-౨౩	౫-౧౮-౫౫	౪-౪౨-౨౯	౪-౧౧-౫౨	౪-౫-౨౫
16	౪-౨౩-౫౮	౫-౨-౩	౫-౩౦-౩౦	౫-౨౯-౨౩	౫-౧౪-౫౩	౫-౧౧-౫౩	౫-౨౨-౩౧	౫-౩౩-౨౫	౫-౧౮-౩౧	౪-౪౦-౫౩	౪-౯-౪౩	౪-౩-౧౨
17	౪-౨౨-౧	౫-౧-౩	౫-౩౦-౫౫	౫-౩౧-౧	౫-౧౭-౨	౫-౧౩-౮	౫-౨౪-౨౮	౫-౩౪-౨౮	౫-౧౮-౭	౪-౩౯-౧౬	౪-౭-౩౪	౪-౦-౫౭
18	౪-౨౦-౩	౪-౫౮-౯౯	౫-౩౧-౨౦	౫-౩౨-౩౯	౫-౧౯-౧౩	౫-౧౫-౨౪	౫-౨౬-౨౭	౫-౩౫-౩౨	౫-౧౭-౪౨	౪-౩౭-౩౭	౪-౫-౨౭	౩-౪౮-౪౧
19	౪-౧౮-౩	౪-౫౮-౫౪	౫-౩౧-౪౫	౫-౩౪-౧౯	౫-౨౧-౨౬	౫-౧౭-౪౧	౫-౨౮-౨౭	౫-౩౬-౩౭	౫-౧౭-౧౭	౪-౩౫-౫౮	౪-౩-౯	౩-౫౬-౨౪
20	౪-౧౬-౧	౪-౫౭-౪౮	౫-౩౨-౧౦	౫-౩౬-౦	౫-౨౩-౪౧	౫-౨౦-౧	౫-౩౦-౨౮	౫-౩౭-౪౨	౫-౧౬-౫౩	౪-౩౪-౧౬	౪-౦-౫౫	౩-౫౪-౫
21	౪-౧౩-౫౮	౪-౫౬-౪౧	౫-౩౨-౩౬	౫-౩౭-౪౩	౫-౨౫-౫౭	౫-౨౨-౨౨	౫-౩౨-౩౧	౫-౩౮-౪౯	౫-౧౬-౨౭	౪-౩౨-౩౩	౩-౫౮-౩౯	౩-౫౧-౪౪
22	౪-౧౧-౫౨	౪-౫౫-౩౪	౫-౩౩-౨	౫-౩౯-౨౭	౫-౨౮-౧౫	౫-౨౪-౪౫	౫-౩౪-౫౬	౫-౩౯-౫౬	౫-౩౯-౪౬	౪-౩౦-౪౯	౩-౫౬-౨౧	౩-౪౯-౨౧
23	౪-౯-౪౫	౪-౫౪-౨౫	౫-౩౩-౨౮	౫-౪౧-౧౪	౫-౩౦-౩౫	౫-౨౭-౧౦	౫-౩౬-౪౩	౫-౪౦-౭	౫-౧౫-౩౩	౪-౨౯-౩	౩-౫౪-౧	౩-౪౬-౫౬
24	౪-౭-౩౭	౪-౫౩-౧౪	౫-౩౩-౫౫	౫-౪౩-౨	౫-౩౨-౫౮	౫-౨౯-౩౭	౫-౩౮-౫౩	౫-౪౨-౧౭	౫-౧౫-౬	౪-౨౭-౧౫	౩-౫౧-౩౯	౩-౪౪-౨౮
25	౪-౫-౨౫	౪-౫౨-౨	౫-౩౪-౨౩	౫-౪౪-౫౨	౫-౩౫-౨౨	౫-౩౨-౬	౫-౪౧-౩	౫-౪౩-౨౯	౫-౧౪-౩౯	౪-౨౫-౨౫	౩-౫౯-౧౪	౩-౪౧-౫౯
26	౪-౩-౧౧	౪-౫౦-౪౮	౫-౩౪-౫౨	౫-౪౬-౪౪	౫-౩౭-౩౮	౫-౩౪-౩౮	౫-౪౩-౧౭	౫-౪౪-౪౩	౫-౧౪-౧౧	౪-౨౨-౩౨	౩-౫౬-౧౭	౩-౩౯-౨౭
27	౪-౦-౫౪	౪-౪౯-౩౪	౫-౩౫-౨౦	౫-౪౮-౩౯	౫-౪౦-౧౯	౫-౩౭-౧౩	౫-౪౫-౩౪	౫-౪౫-౫౮	౫-౧౩-౪౧	౪-౨౧-౩౮	౩-౫౪-౧౪	౩-౩౬-౫౩
28	౩-౫౮-౩౫	౪-౪౮-౧౭	౫-౩౫-౫౧	౫-౫౦-౩౫	౫-౪౨-౫౨	౫-౩౯-౫౦	౫-౪౭-౫౩	౫-౪౭-౧౪	౫-౧౩-౧౨	౪-౧౯-౪౧	౩-౫౧-౫౪	౩-౩౪-౧౫
29	౩-౫౬-౧౪	౪-౪౫-౫౮	౫-౩౬-౧౧	౫-౫౨-౩౫	౫-౪౫-౨౭	౫-౪౨-౩౧	౫-౫౦-౧౫	౫-౪౮-౩౩	౫-౧౨-౪౧	౪-౧౭-౪౧	౩-౩౯-౯	౩-౩౧-౩౪
30	౩-౫౩-౪౮	౪-౪౫-౩౮	౫-౩౬-౫౨	౫-౫౪-౩౮	౫-౪౮-౬	౫-౪౫-౧౪	౫-౫౨-౪౦	౫-౪౯-౫౪	౫-౧౨-౧౦	౪-౧౫-౩౯	౩-౩౬-౨౯	౩-౨౮-౪౧

రాజమండ్రికి లగ్నప్రమాణం	పుష్కర కాలం(డిగ్రి)	మ.పు. కాలం
మేషము ౪-౨౨	౫౦.1-14(21)	--
వృషభము ౫-౦౧	౫౦.0-56(14)	0-28
మిథునము ౫-౩౧	౫౦.1-46(24)	1-14
కర్కాటకము ౫-౩౧	౫౦.0-31(7)	0-44
సింహం ౫-౧౭	౫౦.1-29(21)	1-17
కన్య ౫-౧౩	౫౦.0-58(14)	1-11
తుల ౫-౨౪	౫౦.1-44(24)	--
వృశ్చికము ౫-౩౫	౫౦.0-31(7)	0-53
ధనుస్సు ౫-౧౮	౫౦.1-29(21)	1-16
మకరం ౪-౩౯	౫౦.0-52(14)	--
కుంభం ౪-౦౮	౫౦.1-19(24)	1-00
మీనం ౪-౦౧	౫౦.0-22(7)	0-39

విజయనగరమునకు లగ్న ప్రమాణ కాలములు	
మేషము	౪-౨౦
వృషభము	౫-౦౦
మిథునము	౫-౩౧
కర్కాటకము	౫-౩౩
సింహం	౫-౧౯
కన్య	౫-౧౬
తుల	౫-౨౪
వృశ్చికము	౫-౩౪
ధనుస్సు	౫-౧౭
మకరం	౪-౩౮
కుంభం	౪-౦౮
మీనం	౩-౫౯

విజయవాడకు లగ్న ప్రమాణ కాలములు	
మేషము	౪-౨౩
వృషభము	౫-౦౨
మిథునము	౫-౩౦
కర్కాటకము	౫-౩౧
సింహం	౫-౧౬
కన్య	౫-౧౨
తుల	౫-౨౫
వృశ్చికము	౫-౩౬
ధనుస్సు	౫-౧౮
మకరం	౪-౪౦
కుంభం	౪-౦౮
మీనం	౪-౦౨

తిరుపతికి లగ్న ప్రమాణ కాలములు	
మేషము	౪-౨౮
వృషభము	౫-౦౪
మిథునము	౫-౩౦
కర్కాటకము	౫-౨౬
సింహం	౫-౧౦
కన్య	౫-౦౬
తుల	౫-౧౮
వృశ్చికము	౫-౩౧
ధనుస్సు	౫-౧౯
మకరం	౪-౪౫
కుంభం	౪-౦౫
మీనం	౪-౦౫

మద్రాసుకు లగ్న ప్రమాణ కాలములు	
మేషము	౪-౩౦
వృషభము	౫-౦౫
మిథునము	౫-౨౬
కర్కాటకము	౫-౨౫
సింహం	౫-౦౮
కన్య	౫-౦౪
తుల	౫-౧౭
వృశ్చికము	౫-౩౦
ధనుస్సు	౫-౨౦
మకరం	౪-౪౮
కుంభం	౪-౦౬
మీనం	౪-౦౦

హైదరాబాద్‌కు లగ్న ప్రమాణ కాలములు	
మేషము	౪-౨౧
వృషభము	౫-౦౦
మిథునము	౫-౩౧
కర్కాటకము	౫-౩౨
సింహం	౫-౦౮
కన్య	౫-౦౪
తుల	౫-౧౬
వృశ్చికము	౫-౩౬
ధనుస్సు	౫-౧౮
మకరం	౪-౪౮
కుంభం	౪-౦౬
మీనం	౪-౦౦

నిరక్ష దేశీయ మేషాది సాయనరాశి ప్రమాణములు	
మీన మేషయోః	౪-౩౮
వృషభ కుంభయోః	౪-౫౬
మిథున మకరయోః	౫-౨౨
కర్కాట ధనుషోః	౫-౨౨
సింహ వృశ్చికయోః	౪-౫౬
కన్యా తులయోః	౪-౩౬
ఇవి దశమలగ్నమున కావశ్యకములు	
అయనాంశలు	
నూతన సంస్కార సంస్కృత చైత్ర	
పక్షాయనాంశలు	
సంవత్సరాదికి	24⁰-13'-30"
వార్షికాయన గతి	50-26

2026-27 శ్రీపరాభవ నామ సం॥నందలి ముఖ్య పండుగలు

మార్చి 2026

19. ఉగాది, వాసంత నవరాత్ర ప్రారంభం,
20. చైత్ర-చంద్రదర్శనం, మేషాయనం రా8.14
21. ఉత్తమమన్వాది
23. శీపంచమి, శ్వేతవరాహకల్పః
26. స్మార్తానాం శ్రీరామనవమి,
27. శ్రీ వైష్ణవ మాధ్వశ్రీ రామనవమి
29. మత్రత్రయులకు ఏకాదశి (వాడపల్లితీర్థం)

ఏప్రియల్ 2026

1. రౌచ్యమన్వాది,
2. పాడగట్లపల్లి పోలేరమ్మవారి జాతర
5. సంకష్టహర చతుర్థి
7. మత్స్య జయంతి
13. మత్రత్రయ ఏకాదశి
14. మేషసంక్రమణం ప9.34
15. వరాహ జయన్తి,మాసశివరాత్రి
16. వాజసనేయీ 30స్యా
17. కూర్మకల్పః చైత్ర అమావాస్య
18. వైశాఖ-చంద్రదర్శనం
19. బలరామజయంతి, త్రేతాయు గాది.
20. అక్షయ తృతీయ, సింహాచల చందనోత్సవం వృషభాయనం ఉ6.21
21. శ్రీ శంకరుల జయంతి
22. శ్రీరామానుజాచార్య జయంతి
23. గంగోత్పత్తి, శ్రీ విద్యారణ్యులజయన్తి
25. శ్రీవైష్ణవ శ్రీరామజయన్తి
27. మత్రత్రయఏకాదశి, అన్నవరంలో కళ్యాణ మహోత్సవము.
30. స్మార్తానాం శ్రీనృసింహజయంతి

మే 2026

1. వైశాఖ పూర్ణిమ
4. కర్తరి ప్రవేశం రా10.10 పార్థివ కల్పః
5. భౌమ చతుర్థి
11. పెద్దకర్తరి ప్రారంభం సా 7.32
12. హనుమజ్జయంతి
13. మత్రత్రయ ఏకాదశి
15. మాసశివరాత్రి వృషభ సంక్రమణం ఉ 6.23
16. వైశాఖ- అమావాస్య, వటసావిత్రి వ్రతం
17. 33 అప్పముల నోము ప్రారంభం
18. అధిక జ్యేష్ఠ-చంద్రదర్శనం
21. మిథునాయనం ఉ 6.03
27. మత్రత్రయులకు ఏకాదశి
28. కర్తరీత్యాగం రా 2.59
29. శ్రీవైష్ణవ శ్రీనృసింహజయన్తి

జూన్ 2026

2. శ్రీయమునా నదీ పుష్కర ప్రారంభః
7. భానుసప్తమి
11. మత్రత్రయ ఏకాదశి
13. శనిత్రయోదశి, మాసశివరాత్రి
15. అమాసోమవార(వ్రతం, మిథున సంక్రమణం ప12.54
16. నిజ-జ్యేష్ఠ- చంద్రదర్శనం,
21. భానుసప్తమి, కర్కటకాయనం ప.1.55(దక్షిణాయన పుణ్యకాలం)
24. దశపాప హరదశమి
25. మత్రత్రయ(నిర్జల)ఏకాదశి
27. శనిత్రయోదశి
29. జ్యేష్ఠపూర్ణిమ, భౌత్యమన్వాది, వృషభ పూజా

జూలై 2026

10. స్మార్తనాం ఏకాదశి
11. కూర్మజయంతి, శ్రీవైష్ణవమాధ్వ ఏకాదశి
12. మాసశివరాత్రి
13. వాజసనేయీ 30స్యా
14. జ్యేష్ఠ అమావాస్య గురుమౌఢ్య ప్రారంభం సా6.58
15. ఆషాఢ-చంద్రదర్శనం
16. శ్రీజగనాధస్వామి రథోత్సవం కర్కాటక సంక్రమణం రా11.40
18. స్కంధ పంచమి,
19. కూర్మషష్ఠి
20. వివస్వత్సప్తమి
22. సింహాయనం రా12.37
23. చాక్షుష మన్వాదిః
25. మత్రత్రయ-శయనైకాదశి (తొలి)
26. చాతుర్మాస్య వ్రతారంభం
29. మహాషాడి(వ్యాస) గురుపూజా, ఆషాఢ-పూర్ణిమ

ఆగష్టు 2026

2. సంకష్టహర చతుర్థి
6. ధర్మసావర్ణి మన్వాది
9. మత్రత్రయులకు ఏకాదశి
11. కృష్ణాంగారక చతుర్థశి మాసశివరాత్రి
12. ఆషాఢ అమావాస్య గురుమౌఢ్యాన్తం ఉ7.12
14. శ్రావణ-చంద్రదర్శనం
16. దుర్వాగణపతివ్రతం
17. సింహసంక్రమణం ప 8.00
18. మంగళగౌరీవ్రతం
21. వరలక్ష్మీ వ్రతం
23. మత్రత్రయులకు ఏకాదశి కన్యాయనం ఉ7.44
26. ఋగ్వేద ఉపాకర్మ
27. వాజసనేయ ఉపాకర్మ
28. యజుర్వేద ఉపాకర్మ, హయగ్రీవోత్పత్తి, విఘనస జయంతి
31. సంకష్ట హరచతుర్థి

సెప్టెంబరు2026

1. భౌమచతుర్థి
4. మత్రత్రయ శ్రీ కృష్ణాష్టమి
7. మత్రత్రయ ఏకాదశి
9. మాసశివరాత్రి
10. రుద్రసావర్ణిమన్వాది శ్రావణఅమావాస్య (తర్పణదినం)
11. పోలాల వ్రతం
12. భాద్రపద - చంద్రదర్శనం
13. సామవేద ఉపాకర్మ తామస మన్వాది,కల్కిజయన్తి
14. వినాయక చతుర్థి
15. ఋషిపంచమి, భౌమచతుర్థి
16. భౌద్ధ జయన్తి.
17. కన్యాసంక్రమణం ఉ7.54
22. తులాయనం తె 5.36 మత్రత్రయ(పరివర్తన) ఏకాదశి
23. వామన జయన్తి,
25. అనంత పద్మనాభ చతుర్దశి
26. భాద్రపద - పూర్ణిమ
27. మహాలయపక్ష ప్రారంభం
29. బృహత్స్యమావ్రతం(ఉండ్రాళ్ళ తద్ది) సంకష్ట హర చతుర్థి

అక్టోబరు 2026

2. వ్యతిపాత మహాలయం
3. ఆర్ద్రా-మధ్యాష్టమి, సూర్యసావర్ణిమన్వాది
6. మత్రత్రయ ఏకాదశి
8. గజచ్ఛాయ, కలియుగాది మాసశివరాత్రి
9. శస్త్రహతులకు మహాలయం
10. మహాలయ అమావాస్య
11. శారదనవరాత్ర ఆరంభం
12. ఆశ్వయుజ - చంద్రదర్శనం
14. శుక్ర మోఢ్య ప్రారంభం ఉ 6.21
16. పుస్తకరూప సరస్వతీ ఆవాహన
17. దేవీ త్రిరాత్ర వ్రతం తులా సంక్రమణం సా 7.53
18. దుర్గాష్టమి, భానుసప్తమి
19. పూజోపవాసములకు మహానవమి, స్వారోచిష మన్వాది.
20. పారణ-ఉత్సవాదులకుమహానవమి, విజయదశమి-పుస్తకరూప సరస్వత్యుద్వాసన
22. మత్రత్రయులకు ఏకాదశి
23. వృశ్చికాయనం ప 3.12
24. శనిత్రయోదశి
26. ఆశ్వయుజ పూర్ణిమ
28. లలితాదేవీ యాత్ర
29. సంకష్టహర చతుర్థి

నవంబర్ 2026

1. పుష్యార్కయోగం, భానుసప్తమి
5. మత్రత్రయ ఏకాదశి
7. మాసశివరాత్రి, శనిత్రయోదశి శస్త్రహతులకుల్కాదానం, నరక14శీతైలాభ్యంగం(8th AM)
8. దీపావళి అమావాస్య, అశ్వయుజ అమావాస్య(తర్పణదినం) లక్ష్మీపూజా, అలక్ష్మి నిస్సరణం
9. అమాసోమవారవ్రతం, ఆకాశదీపప్రారంభం
10. కార్తిక - చంద్రదర్శనం, అఖండ దీపప్రారంభం
11. భగినీ హస్తభోజనం
13. నాగులచవితి
14. నాగపంచమి
16. వృశ్చిక సంక్రమణం సా 7.44
18. విష్ణు త్రిరాత్ర వ్రతం, కృతయుగాది.
19. యాజ్ఞవల్క్య జయన్తి
20. స్మార్త (బోధన) ఏకాదశి
21. శ్రీవైష్ణవ -మాధ్వఏకాదశి, క్షీరాబ్ధి ద్వాదశి, స్వాయంభువ మన్వాది
22. ధనురయనం ప 12.50, పితార్కయోగః
23. వైకుంఠ చతుర్దశీ
24. జ్వాలాతోరణం,
29. పుష్యార్క యోగం

డిసెంబరు.2026

4. మత్రత్రయ ఏకాదశి
7. మాసశివ రాత్రి
8. కార్తిక అమావాస్య
9. పోలిస్వర్గం
10. మార్గశీర్ష చంద్రదర్శనం
15. సుబ్రహ్మణ్యషష్ఠి
16. ధను సంక్రమణం ప 10.26
17. కాలభైరవాష్టమి
20. మత్రత్రయ(వైకుంఠ-ముక్కోటి) ఏకాదశి, గీతాజయంతి
21. మకరాయనం రా 2.21 (ఉత్తరాయణ పుణ్యకాలం)
22. హనుమద్వ్రతం
23. మార్గశీర పూర్ణిమ, దత్తజయన్తి,
25. పరశురామ జయన్తి
30. తిస్రోష్టకాః

జనవరి 2027

3. మత్రత్రయులకు ఏకాదశి
5. మాసశివరాతి
7. మార్గశీర అమావాస్య
9. పౌష చంద్రదర్శనం
12. భౌమచతుర్థి
14. భోగి, గోదాదేవి కళ్యాణం
15. సంక్రమణం
16. కనుమ
17. ముక్కనుమ,
18. స్మార్త ఏకాదశి, వైష్ణవమన్వాది
19. శ్రీ వైష్ణవ - మాధ్వ ఏకాదశి
20. కుంభాయనం ప 1.00
29. తిస్రోష్టకాః

ఫిబ్రవరి 2027

2. మత్రత్రయులకు ఏకాదశి
4. మాసశివరాత్రి
6. పౌష - అమావాస్య(చొల్లంగి)
8. మాఘ - చంద్రదర్శనం
11. శీపంచమి,వసంతోత్సవారంభం
13. రథసప్తమి, సూర్యజయంతి, వైవస్వత మన్వాదిః,
13. కుంభ సంక్రమణం ప10.10
14. భీష్మాష్టమి
17. మత్రత్రయ(భీష్మ) ఏకాదశి
19. వరాహకల్పః
20. మాఘ - పూర్ణిమ
28. తిస్రోష్టకాః

మార్చి 2027

4. మత్రత్రయ ఏకాదశి
6. శని త్రయోదశి
7. మాస(మహా)శివరాత్రి
7. సర్వేఅమావాస్య(తర్పణదినం)
8. అమాసోమవార వ్రతం, ద్వాపరయుగాది.
9. ఫాల్గున - చంద్రదర్శనం,
12. పుత్రగణపతి వ్రతం
13. శ్రీకంఠజయన్తి
15. మీన సంక్రమణం ఉ7.01
18. మత్రత్రయ ఏకాదశి
20. శని త్రయోదశి
22. ఫాల్గుణ పూర్ణిమ, బ్రహ్మసావర్ణి మన్వాది
23. వసంతోత్సవః
28. పాతార్కయోగం

ఏప్రియల్ 2027

2. మత్రత్రయ ఏకాదశి
5. మాసశివరాత్రి
6. ఫాల్గున అమావాస్య
7. ఉగాది.

ధర్మ సందేహాలు

వరలక్ష్మీవ్రతం :-

శ్రావణ శు.నవ.శుక్ర రా11.37(21.08.26)- వరలక్ష్మీ వ్రతం

శ్రావణ శు.పూర్ణి.శుక్ర ప 9.55 తిరిగి బ.పాడ్యమి (28.08.26)

ఈ వరలక్ష్మీ వ్రతము శ్రావణ శుక్ల పక్షమున "శుక్రవారము సాయంకాలము" చేయతగినది.

"సాయంచారుమతీ ముఖ్యాఃపూజాం చక్రు స్సులంకృతాః"

అనే దానిచే సాయంకాలమున చేసినట్లు "వరలక్ష్మీ వ్రత కల్పమున" కలదు.

"కర్మణో యస్యః యః కాలః"

అను దానిని బట్టి సాయంకాలమునకు శుక్లపక్షము ఉండితీరవలెను.

"వ్రతకల్పం"

"నభోమాసే పూర్ణిమాయ నాతిక్రాంతే

భృగోర్దినే తత్పూజా తత్రకర్తవ్యా"

కావున పూర్ణిమనాడు (28)న సాయంకాలమునకు కృష్ణపక్షము ఏర్పడుటచే వరలక్ష్మీ వ్రతమునకు కర్మకాలము "సాయంకాల వ్యాప్తి" కాన 28న వరలక్ష్మీ వ్రతము నిర్వహించుకొనకూడదు. మనము మన సౌకర్యంకై పూర్వాహ్నమున (మధ్యాహ్నము)లోపు పూజను పూర్తిచేసుకొంటున్న ఈ వ్రతమునకు శుక్ల పక్ష - శుక్రవారం - సాయకాల వ్యాపిత్వము కావలెను.

వ్రతకల్పమందే "వరలక్ష్మీ వ్రతం దివ్యం సర్వకర్మ సుమృద్ధయే

యదారవౌ కుళీరస్థే మాసేచ శ్రావణేతథా

తస్మిన్నేవ శ్రావణేమాసి శుక్ల పక్షేభృగోర్దినే

(యదారవౌ కుళీరస్థే అనేది గౌణముగా చూడాలి)

కావున 21న వరలక్ష్మీ వ్రతము నిర్వహించుకొనుటశాస్త్ర బద్ధము.

బృహత్పుమా వ్రతం(ఉండ్రాళ్ళతద్ది) :-

(28-9-26) సోమబ.విదియ సా7.14 చంద్రోదయం సా6.56

(29-9-26) భాద్ర బ.తదియ సా5.11 చంద్రోదయం సా7.42

సోమవారం చంద్రోదయమునకు విదియ తిథి ఉంది

మంగళవారం చంద్రోదయ సమయమునకు చవితితిథి ఉంది రెండు దినము లందు చంద్రోదయమునకు తదియతిథి లేకపోవుటచే ఉండ్రాళ్ళతద్ది ఏప్పుడు నిర్వహించు కోవాలి?

"సా చంద్రోదయ వ్యాపినీ గ్రాహ్య తృతీయాయుత"

అని మత్స్య పురాణము తెలుపుచున్నది.

"బృహద్గౌరీవ్రతము"నకు ద్వితీయయున్న తదియను గ్రహించమని మిగిలిన వ్రతములకు చతుర్థితో కూడిన తదియను గ్రహించమని ధర్మప్రవృత్తి తెలియజేయ చున్నది.

భవిష్యత్ పురాణంలో రెండు దినములందు తదియకు చంద్రోదయము లేనప్పుడు పరవిద్దను (చవితితో కూడిన తదియను) గ్రహించమని తెలియజేసెను.

"దినద్వయేపి చే న్నస్యాత్ తృతీయా చన్దదర్శనే

పరవిద్ధా ప్రకర్తవ్య పూర్వం త్యక్త్వా నృపోత్తమ ॥"

కావున 29-9-2026 మంగళవారం చతుర్థితో కూడిన తృతీయనుబృహత్పుమా వ్రతం(ఉండ్రాళ్ళతద్ది) నిర్వహించుకొనుట శాస్త్రబద్ధమవ్వగలదు.

ప్రాంతీయ భేదం చేత చంద్రోదయ సమయమునకు విదియ గల ప్రాంతీయులు అందరూ 29-9-2026న ఉండ్రాళ్ళతద్ది నిర్వహించుకోనుట శాస్త్రబద్ధము.

చంద్రోదయసమయమునకు తృతీయ ఏర్పడిన ప్రాంతీయులు

ఉదా:- భీదర్, తాండుర్, గద్వాల్, కర్నూల్, తాడిపత్రి, కదరి, మదనపల్లె మొన్నగు పశ్చిమప్రాంతీయులందరు 28న నిర్వహించుకొనుట శాస్త్రబద్ధము కాగలదు.

ప్రదోషము వివరణ

ప్రదోషము అనేది అనధ్యాయంగా గ్రహించాలి । ఈ ప్రదోషము ఏర్పడిన రోజున వేదములు చెప్పగూడదు. వేదాంగములు చెప్పగూడదు।

ప్రదోషదినమున, అనధ్యాయ దినమున, అపరాహ్ణమున ఉపనయనము నిర్వహించితే తిరిగి సంస్కారము చేయాలి ।

ప్రదోషం 2 విధములుగా ఏర్పడుతుంది.

1. సాధారణ ప్రదోషం: (సూర్యాస్తమమం తరువాత 3ఘడియలు ప్రదోషం)

-దీనిని నక్త వ్రతములందు గ్రహిస్తాము.

2. తిథి చేత : తిథిచేత ఏర్పడే ప్రదోషమును అనధ్యాయము వలే విడువలెను. అని జ్యోతిర్నిబంధము తెలుపుచున్నది.

"అష్టకాసు చ సర్వాసు యుగమన్వం తరాదిషు
అనధ్యాయం ప్రకుర్వీత తథాసోపపదా స్వపి
అతఏవం ప్రదోష దినం వర్జ్యం"

నిర్ణయ సింధువు 77వ పేజిలో ప్రజాపతి వాక్యము గాను,

నిర్ణయామృతమున గర్గ మహర్షి వాక్యము గాను

ప్రదోష దినమును నిర్ణయమును చూపియున్నారు।

అనధ్యాయ దినములువలే ప్రదోష దినము కూడా విడువ వలెను. అని తెలియచేసెను।

ముహూర్త చింతామణి, ముహూర్త మార్తండము, వ్రత నిర్ణయ కల్పవల్లీ లందు ప్రదోషమును చక్కగా వివరించి యుంటిరి ।

1. తదియ నాడు సూర్యాస్తమయము తదుపరి 9ఘడియలులోపు చవితి ప్రవేశిస్తే అది ప్రదోషం

(తృతీయాయా మస్తా దూర్ధ్వం ఘటినవకాత్ దర్వాక్ చతుర్థీ యది ప్రవిశేత తదా ప్రదోషః)

2. చతుర్థి సూర్యాస్తమాయం తదుపరి 2 ఘడియలు దాటి అర్ధరాత్రి లోపు ఉంటే ప్రదోషం

(చతుర్థి సాయంకాలాత్ ఉపరి ఘటీద్వయ మితాచేత్ ప్రదోషః -యామే చతుర్థ్యాద్యకే ప్రాగ్రాత్రౌ)

రెండు ఘడియలు లోపు ఉన్న అర్ధరాత్రి దాటి ఉన్న ప్రదోషం కాదు.

3. షష్ఠినాడు సూర్యాస్తయమం నుండి అర్ధరాత్రి లోపు సప్తమి ప్రవేశిస్తే ప్రదోషం

(షష్ట్యామర్ధరాత్రా దర్వాక్ యది సప్తమీ ప్రవిశేత తదా ప్రదోషః)4. సప్తమి సాయంకాలం ఒక ఘడియదాటి ఒకటినర్న యామముల లోపు ఉంటే ప్రదోషము

(సప్తమి అస్తమయా దూర్ధ్వం ఘటీమాత్ర చేత్ ప్రదోషః)

-మునిర్దళయుతే స్యాత్

అస్తమయం తదుపరి ఒక ఘడియలోపు ఉన్న-11 ఘడియల దాటిన ప్రదోషం కాదు.

5. ద్వాదశి సాయంకాలం తదుపరి అర్ధరాత్రి లోపు త్రయోదశి ప్రవేశిస్తే అది ప్రదోషం

(షష్ఠీ చ.ద్వాదశీ చైవ హ్యర్ధరాత్రో న నాడికా)

ద్వాదశికి కొన్ని మత బేధములున్నయి. వాటికి మూలము లేదు కావున దీనిని గ్రహించుట ఉత్తమముగా చింతామణి కారుని అభిప్రాయము.

6. త్రయోదశీ అస్తమయా దూర్ధ్వమర్ధఘటికా మితా చేత్ ప్రదోషః

(త్రయోదశి సూర్యాస్తమయం నుండి 1/2 ఘడియదాటి అర్ధరాత్రి లోపు పూర్తగుచున్న ప్పుడు ప్రదోషం)

చవితి 2 ఘడియలోపు, సప్తమి 1 ఘడియలోపు త్రయోదశి 1/2 ఘడియలోపు ఉంటే దానిని ప్రదోషంగా భావించనవసరం లేదు।

1. తదియ సూర్యాస్తమయం నుండి 3గంటలలోపు చవితి ఏర్పడి చవితినాడు సూర్యాస్తమయం నుండి 48 ని॥లు దాటి నిసీదిలోపు పూర్తి అవుతున్నప్పుడు 2 దినములు ఉభయప్రదోష దినములుగా గ్రహించాలి.

2. షష్ఠినాడు సూర్యాస్తమయం నుండి అర్ధరాత్రిలోపు సప్తమి ఏర్పడి సప్తమినాడు సూర్యాస్తమయం నుండి 24ని॥లు దాటి నిసీధిలోపు పూర్తి అగుతున్నప్పుడు 2దినములు ఉభయ ప్రదోష దినములుగా గ్రహించాలి.

3. ద్వాదశి నాడు సూర్యాస్తమయం నుండి అర్ధరాత్రి లోపు త్రయోదశి ఏర్పడి త్రయోదశి సూర్యస్తమయం నుండి 12 ని॥లు దాటి నిషీదిలోపు పూర్తిఅగుతున్నప్పుడు 2దినములు ఉభయప్రదోష దినములుగా గ్రహించాలి.

ఈప్రదోషవిషయంగా మరిన్ని ప్రమాణములు

1. స్మృత్యర్థ సారము-వృద్ధగర్గులవారు

"రాత్రౌ యామద్వయా మర్వాక్ సప్తమీ స్యాత్రయోదశీ
ప్రదోషః సతువిజ్ఞేయః సర్వవిద్యావిగర్హితః" ఇత్యాదిగా చక్కని వివరణ ఇచ్చియున్నారు.

2.ఆపస్తంభధర్మసూత్రం - హరిదత్తవ్యాఖ్యానం"

ప్రదోషేచాన సూక్త మృతావపి నాధీయేతా । "మాసం ప్రదోషే నాధీయేత"

ప్రదోషమున అధ్యయనము చేయకుడదని స్పష్టపరిచెను.

3. స్మృతి రత్నాకరము- సంజ్ఞా ప్రకరణమ్

మను, వృద్ధగర్గులు, శ్రీధరుని వాక్యములు స్మృతి చంద్రికా వ్యాఖ్యానములతో కూడిన చక్కని వివరణ ఇచ్చియున్నారు.

ఈ ప్రదోష దినములు అనధ్యాయమువలే సర్వఘాతక మైనవిగాను వీటిలోఉపనయనమైన తిరిగి ఉపనయనము చేసుకోవాలని శాస్త్రము తెలియచున్నది.----------

గ్రహముల మౌఢ్య సాధన

గత సంవత్సరపు పంచాంగములో మౌఢ్యవివరణలో నీచోచ్చక్రాంత్యక్షాంశాది కారణములచే దృశ్యాదృశ్యములు సంభవించును అని వివరించి యుంటిమి.

"ప్రత్యక్షం జ్యోతిషం శాస్త్రం చంద్రార్కౌ యత్ర సాక్షిణౌ"

అనేదానిని అనుసరించి జ్యోతిశాస్త్రం ప్రత్యక్షమైనదని, దానికి చంద్రసూర్యలే సాక్షీభూతులని శాస్త్రవచనములు.

సూర్యసిద్ధాంతము "తత్తద్గతివశానిత్యం యథాదృక్తుల్యతాంగ్రహాః"

భాస్కరాచార్యుల వారు సిద్ధాంత శిరోమణిలో

ప్రాగ్ద గ్గ్రహశ్చేదధికో రవేః స్యాదూనోఽథవా పశ్చిమదగ్గ్రహశ్చ
ప్రోక్తేష్టకాలాంశయుతేః కలాభిసాధ్యాస్తదానీం దివసా గతైష్యాః
తథా యదీష్టకాలాంశాః ప్రోక్తేభ్యోఽభ్యధికాస్తదా
వ్యత్యయశ్చ గతైష్యత్వే జ్ఞేయోఽహ్నాం సుధియా ఖలు

అని ఏమైనా వ్యత్యాసము వచ్చిన ప్రత్యక్షముగా అంతరమును గమనించుకొని ఉదయాస్తమముల నాడులు సంస్కరించుకొనవలెనని చెప్పియుండెను.

వివిధగ్రంధములందు శుక్రునికి తెలియచేసిన కాలాంశములు.

సూర్యసిద్ధాంతం ఋజుగతిలో 8^0 వక్రగతిలో10^0 సిద్ధాంతశేఖరం-సిద్ధాంతశిరోమణిలలో ఋజుగతిలో10^0లు వక్రములో 8^0లు బ్రహ్మస్ఫుట సిద్ధాంతము కరణ కుతుహలం 9^0లు 9^0లు వటేశ్వరులవారు 9^0లు 8^0లు అన్ని భిన్నభిన్నముగా వారి వారి కాలములకు దృక్‌కు సరిపడేటట్లుగా ఉదయాస్తమయములు సాధించుకొని యున్నారు.

మా పూర్వులు రవి శుక్రులకు క్రాంతి సాంధించి చరసంస్కృత రవి-శుక్రుల ఆధారముగా మౌఢ్యమును సాధించుచు వేధవిహిత కర్మలప్రయోజనములు పొందుటకు చక్కని మార్గమును చేసియుంటిరి. ఇవి యథార్థతకు దగ్గరయున్నవని చెప్పిన విన్న సందర్భములు యున్నవి.

మా విధానముననే కేతకి గ్రహగణితములో ఉదాహరణపూర్వక ఉదయాస్తమయములు తెలియజేసియున్నారు.

పూర్ణేశాః ఖశరేందవః స్వగిరిశాః పూర్ణగ్రహాః షడ్రసాః
పూర్ణగ్రామవసుంధరా విఘటికాచంద్రాదినాకేసదాం
ఏతావద్వివరం రవిద్యుచరయోరస్తోదయే స్యాత్కదా.
తజ్ఞాత్వా తిథిప్రతతో విగణయేత్తత్కాలఖేటోపమం॥

లంబజ్యకాఖేటదిన్యజయోర్యాహతిస్తథా ప్రోక్తవినాడికాః స్యుః
భక్తాః స్ఫుటాస్తత్ప్రమితాంతరం స్యాద్యదా సకాలో గణితేన సాధ్యః
భాస్కరద్యుచరయోరుదయస్తౌ యదినే స్ఫుటపలాంతరితౌ స్తః
తద్దినే ప్రకటనం విలయో వా ఖేచరార్క వివరదూర్ధ్వచయే స్యాత్ ॥

అదే విధముగా శుద్ధదృగ్గణితం నందు

ప్రాయఃసూర్యాల్లయపటుధనధనుర్మౌఢ్యభాగాంతికస్థాః
ప్రాయఃసూర్యాత్ శశధరముఖా మౌఢ్యమాయాంతి ఖేటాః
ఖేటాదిత్యాఽయనసహితాః ఆనయేత్ తత్రఖేట
క్రాంతిం క్షేపం చరమను కలాభేదమారం గతీచ
సూర్యే కుర్యాత్ నిజచ్చరకలాప్రాణభేదౌగ్రహేస్వ
క్రాంత్యుత్పన్నం చరమపి భుజాప్రాణయుక్తాంతరం చ.
క్షేపాభ్యస్తం త్రిభగుణహృతం చారసంజ్ఞం ఫలం తత్
దోః సంజాతం కటకమకరాద్యేఽత్ర కుర్యాత్ ధనార్ణం

తాతశ్రద్ధాధృతమణినిభాజై స్తషడ్భాగభాగాః
మూఢశ్చంద్రానిజహరగుణాః క్రాంతికోట్యావిభక్తా
స్వాస్తాంశోనగ్రహరవివిభాభుక్తిభేదేన భక్తా
మౌఢ్యారంభావసతి సమయో వక్రిణో భుక్తియుక్త్యా

ఈ విధముగా మౌఢ్యసాధన శుద్ధదృగ్గణితమందు వివరణ ఇచ్చి వారి కాలమునకు దృక్ తుల్యమున చేసుకొని యున్నారు. అది ప్రత్యక్షమునకు సరిపడేది. దృగ్గోచరమైయేది.

వర్తమానములో సూర్యసిద్ధాంతమునందు చెప్పిన కలాంశములను తీసుకొని క్రాంతి ప్రాంతీయ చరమును తీసుకొని మౌఢ్యమును సాధించుచు యుంటిమి. ఇది శాస్త్రబద్ధము అటులకాక మధ్యస్థంగా చెప్పబడిన వివిధ కలాంశములను గ్రహించుకొని మౌఢ్యనిర్ణయము చేయుట శాస్త్ర విరుద్ధమవ్వగలదు. మార్పును గ్రహించకపోవుట సూర్యసిద్ధాంతమందు చెప్పిన సూర్యచంద్రగ్రహణముల వలే ఈ మౌఢ్యములు కూడా ప్రత్యక్షమునకు దూరముగా సంభవించగలవు.

ఈ విధముగా క్రాంతిని చరమును సాధించుకొని మౌఢ్యమును సాధించుటచే ప్రత్యక్షమునకు సరిపడగలదు.

శ్రీ: శ్రీ: శ్రీ: శ్రీ: శ్రీ:

భారత ఆంధ్రదేశముల సౌభాగ్యము





ఈశ్వరాభవ నామ సం॥ వర్షలగ్నము (సాయన) మేషమై లగ్నమున ధనసప్త మాధిపతి అయిన శుక్రునితో రాజ్యలాభాధిపతి శని యుతి. భాగ్యాధిపతి గురుడు చతుర్థమందు ఉచ్ఛగతుడగుట చేతను దేశము సుభిక్షకరముగా నుండి పాలకులు సుపరిపాలన అందివ్వకలరు. దశమానికి గురువీక్షణ దశమాధిపతిలగ్న కేంద్రమందు సప్తమ కేంద్రాధిపతితో యుతిని పొందుటచే మంచినిర్ణయ ములు తీసుకొని సకాలంలో అమలుచేయుదురు.

తృతీయభావాధిపతి వ్యయమందుండి శనికుజుల వీక్షణ పొందుటచే ఇరుగు-పొరుగు రాష్ట్రాలచే తరచు వివాదములు పొందుట,వాటిని సమర్థించు కొలేక పోవుట ప్రజలలో అపకీర్తి పొందుట వంటివి ఉండకలవు. వాహనాధిపతి చంద్రుడు జలరాశి మీనమందు స్థితిపొందుట, కారకుడు శుక్రుడు మేషగతుడై చంద్రునికి బుధ యుతిచేతను వర్షములు అవసరములేని ప్రాంతములలో ఎక్కువగా నుండి అవసరమగు ప్రాంతములలో వర్షములలై ఎదురుచూచు స్థితులుండకలవు, గృహనిర్మాణపు పనులు-ప్రాజెక్టుల పనులు నెమ్మదిగా సాగగలవు. ధన-భాగ్యాధిపతులు పరస్పర కేంద్ర స్థితిచే ఆదాయములు వృద్ధిచెందగలవు, ఋణములను కొంత తగ్గించకల్గుతారు.

సప్తమాధిపతి శుక్రుడు(ప్రతిపక్షపు భావాధిపతి) లగ్న గతుడగుటచే వారు బలయుతులు అవ్వకలరు.

ఋణస్థానాధిపతి బుధుడు వ్యయస్థానమందు స్థితిచే ఆపాత్రపు ఖర్చులు పెచ్చుమీరు స్థితులున్నవి, గురువీక్షణ పొందుటచే-కుజునిచే ఓడింపబడుటచే రాష్ట్రీయ ఖర్చులను నెమ్మదిగా సమర్థించుకోగలరు

లగ్నాధిపతి వ్యయగతుడైనా వాహన - పంచమాధిపతుల యుతిని పొందుటచే స్థిరమైన ఆలోచనలు అమలుచేయకల్గుతారు,రాజ్యాధిపతి నీచ పొంది, రాజ్యమును వీక్షించుటచే పరిపాలన విధానములనందు (మంత్రుల శాఖలందు) మార్పు-చేర్పులు సూచితము.

జగల్లగ్నము మిథునమై(సాయన) గురుశుక్రులచే శుభార్గళ పొంది లగ్న ధనాధిపతులు రాజ్యమందుండి గురువీక్షణ పొందుటచే కేంద్రము స్థిరమైన సుపరిపాలనివ్వగలదు.

లగ్నమునకు శనివీక్షణ చే అంతర్గత-బహిర్గత శత్రుభాదలుంటున్న 3-6-8 భావాధిపతులు లాభస్థితిని పొందుటచేతను,లగ్నము శుభార్గళ పొందుటచేతను విశేషకీర్తి ప్రతిష్టలు కేంద్రప్రభుత్వం పొందగలదు.

ప్రతిపక్షాల స్థానాధిపతి(గురుడు) ఉచ్ఛ-స్వనవాంశను పొందుటచే వారి పాత్రను పోషించుకొందుకు మంచి అవకాశాలు ఏర్పడుతున్న కుజవీక్షణచే అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతారు.

భాగ్యలాభాధిపతుల యుతి లాభమున పొందుటచే దేశీయ ఆదాయములు వృద్ధిచెంద గలవు, జలకారకుడు శుక్రుడు సప్తక్షేత్ర స్థితి-భావాధిపతి జలరాశి గతుడగుట చంద్రునిచే వీక్షింపబడుట వంటివాటిచే జలోప్లవములకు దారితీ యునా అనిపించుచున్నది.

పంచమాధిపతి వ్యయమందుస్థితిని పొంది రవి-శని-కుజుల వీక్షణ కల్గుటచే ప్రభుత్వ నిర్ణయాలకు తరచు కోర్టువంటి ఉన్నతస్థానముల జోక్యము పెరుగు సూచనలు కలవు.

తృతీయ-భాగ్య-లాభాధిపతుల సంబంధములచే ఇతరదేశములతో వివిధములైన ఒప్పందములు భారతఖండమునకు పెద్దన్న పాత్రపోషించువలసి రావుట వంటివి ఉంటాయి.

భాగ్యాధిపతి శనికే అష్టమాధిపత్యమురావుట లాభాధిపతితో కలసి లాభస్థితి చే రవాణా వ్యవస్థ-అంతరిక్ష వ్యవస్థ కొన్ని లోపాలు-ప్రమాదములు ఎదుర్కో వలసిన స్థితులను సూచించు చున్నవి.

వర్ష-జగల్లగ అధిపతులు(కుజ-బుధులు) పరస్పర శత్రువులగుటచే కేంద్రరాష్ట్ర ప్రభుత్వపు తీరుతెన్నులందు స్వలాభాపేక్షతలచే పరస్పర విమర్శలు పెరుగు సూచలున్నవి.

దేశారిష్టములందు కాలసర్పయోగము, శని - రాహువుల 2-12 రాశులస్థితి 2నెలలు పైగా సింహాగారకత్వము, గురిని అతిచార దోషత్వము వంటివాటిచే దేశములో ఏదోనొక ప్రాంతములలో విపరీత పరిస్థితులు తరచు ఎదుర్కొనే సూచనలు--బుతువులకు భిన్నమైన బుతు ప్రభావములు గోచరించుట అధిక ప్రాంతములలో వర్షాభావ స్థితులను ఎదుర్కోవలసిన స్థితులు ఉండకలవు.

పై విపత్కరములను ఎదుర్కొనుటకు దేశ-వ్యక్తిగత అభ్యున్నతికి ప్రజలు- ప్రభుత్వము ఏకమ్తులై ఆలయములందు ప్రత్యేకపూజలు-సామూహిక ఉత్సవములు- నగరసంకీర్తనలు యజ్ఞయాగాదులు, వేదపారాయణలు జరిపించువలసిన ఆవశ్యకత గోచరించుచున్నది.

శ్రీ శ్రీ శ్రీ స్వస్తి : శ్రీ శ్రీ శ్రీ

దేశారిష్ట యోగము

1. వత్సరాది నుండి డిసెంబరు 5 వరకు శనేర్వయే రాహుః
   ఆంధ్రదేశే సస్యహానిః
2. వత్సరమంతా గురుడు మూడు రాశులందు సంచారము
   ప్రపంచమున జనహాని ఎక్కువ.
3. వత్సరాది నుండి జూలై 10 వరకు కాలసర్పయోగః
   నృప-రాష్ట్ర-సస్య వినాశనం
4. యావత్ వత్సరం మీనే శని సంచారః
   రాజపీడ - ఆకలిబాధ- అవృష్టి
5. 26 జూలై నుండి 10డిశెంబరు. మీనే శని వక్రం
   10 జన నుండి 9 మార్చి మీనే కుజ వక్రం
   దుర్భిక్షం - సస్యనాశం
6. 26 జూలై నుండి 9 అక్టోబరు. రేవత్యాం శనీ వక్రం
   దుర్భిక్షం - సస్యనాశం ప్రజాభయం
7. 18 సెప్టెం నుండి 31 అక్టో కర్కటకే గురు-కుజ యోగః
   పృష్టినాశం-చెరువులు బావులు ఎండును।
8. 12 నవం నుండి 24 జన సింహే కుజ-గురు యోగః
   9 ఫిబ్ర నుండి వత్సరాంతం కర్కా కుజ గురు యోగః
   అనావృష్టి
9. 24 అక్టో నుండి 13 నవం బుధ-శుక్ర-శన్యోఃగ్రహత్రయ వక్రం
   10 ఫిబ్ర నుండి 3 మార్చి గురు-బుధ-కుజోఃగ్రహత్రయ వక్రం
   యుద్ధ భయము
10. 31 అక్టోబరు నుండి 10 డిసెం గురుడు అతిచారం - శని వక్రం
    రాజు శక్తి హీనుడుగా నుంటు రాష్ట్రము సంక్షోభములతో కూడి ఉండును.
11. 1 నవం నుండి 24 జన వరకు గురు-శన్యోఃషష్టాష్టక స్థితిః
    వింధ్యాద్రి లంకయోర్మధ్యే పతంతి శవకోటయః।
    దుర్భిక్షం - సస్యనాశం
12. జూలై 21 నుండి ఆగ 22 వరకు ఆర్ద్రాది పంచక బుధోదయం
    అనావృష్టి దుర్భిక్షం-రాజవిద్వరం రోగభయం

। శుభం భూయాత్।

। సర్వేజానాః సుఖినోభవంతు।

శ్రీ పరాభవ సంవత్సర పంచాంగ పీఠికా ప్రారంభః

శ్లో॥ అచిన్త్యావ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే ।
సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః ॥ (1)

శ్లో॥ లంబోదరాంఘ్రిద్వయ మంబుజశ్రీ సర్వస్వహార్యన్వహమర్చయామః ।
యదర్చయా బ్రహ్మముఖామరేశా నిరంతరాయం సఫలీకృతార్హా ॥ (2)

శ్లో॥ ప్రావృట్చరన్మేఘనిభౌ భుజంగశయ్యా విభూషా విహగోక్షవాహనౌ ।
గోపాల మల్లేశ్వర దేవదేవౌ స్తుమః ప్రియాదత్త హృదర్ధదేహౌ ॥ (3)

శ్లో॥ సీతాసఖం సానుజమాంజనేయ సుగ్రీవ తారాసుత జాంబవద్భిః ।
విభీషణేనార్చిత మంబుదాభం రామం భజే సర్వజగచ్ఛరణ్యం ॥ (4)

శ్లో॥ లక్ష్మీప్రదాన సమయే నవవిద్రుమాభాం విద్యాప్రదాన సమయే శరదిందుశుభ్రాం ।
విద్వేషివర్గ విజయేచ తమాలనీలాం దేవీం త్రిలోక జననీం శరణం ప్రపద్యే ॥ (5)

జ్యోతిశ్శాస్త్ర ప్రశంసా

శ్లో॥ జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం। ప్రత్యక్ష మపిగోపితం ।
చంద్రార్కౌసాక్షిణౌతత్రశ్రౌతస్మార్తాది సాధనం ॥ (6)
స్కంధ త్రయాత్మకం శాస్త్ర మాద్యస్సిద్ధాంత సంజ్ఞికః ।
ద్వితీయోజాతక స్కంధస్తృతీయస్సంహితా హ్వయః ॥ (7)
అదికృత్యగ్రహర్షాదిజగతోయేన నిశ్చయః ।
తదంగముత్తమం విందాద్యుపాంగం శేషముచ్యతే ॥ (8)
వేదాస్తావద్యజ్ఞకర్మ ప్రవృత్తాః । యజ్ఞాఃప్రోక్తాస్తేతుకాలాశ్రయేణ ।
శాస్త్రాదస్మాత్కాలబోధోయతస్మాత్ వేదాఙ్గ త్వంజ్యోతిషస్యోక్తమస్మాత్ ॥ (9)
శబ్దశాస్త్రం ముఖం జ్యోతిషం చక్షుషీశ్రోత్రయుగ్మం నిరుక్తం చ కల్పఃకరౌ ।
యాతుశిక్షాస్యవేదస్యసానాసికా పాదపద్మ ద్వయం ఛంద ఆద్యైర్బుధైః ॥ (10)
వేదఃచక్షుః కిలేదంజ్యోతిషం ముఖ్యతా చాంగమధ్యేస్య తేనోచ్యతే ।
సంయుతోపేతరైః కర్ణనాసాదిభ్చిచక్షుషాంగేనహీనో నకించిత్కరః ॥ (11)

జ్యోతిశ్శాస్త్రజ్ఞ ప్రశంసా

శ్లో॥ అద్వేషీ నిత్యసంతోషీ గణితాగమపారగః ।
ముహూర్త గుణదోషజ్ఞో వాగ్మీకుశలబుద్ధిమాన్ ॥12॥
శాంతశ్చామృత వాక్సౌమ్యస్త్రికాలజ్ఞో జితేంద్రియః ।
నిత్యకర్మరతో యోవైసదైవజ్ఞః ప్రకీర్తితః ॥13॥
యస్తు సమ్యగ్విజానాతి । హోరాగణితసంహితాః ।
అభ్యర్చ్యస్సనరేంద్రేణ స్వీకర్తవ్యో జయైషిణా ॥14॥
నాసాంవత్సరికే దేశేవస్తవ్యం భూతిమిచ్ఛతా।
చక్షుర్భూతోహియత్రైషః పాపంతత్రనవిద్యతే ॥15॥
తస్మాద్రాజ్ఞా ధిగంతవ్యో విద్వాన్ సావత్సరాగ్రణీః ।
జయ మాయుశ్శ్రియంభోగాన్యశశ్చసమభీప్సితా ॥16॥
దశదినకృతదోషం హన్తి సిద్ధాంతవేత్తా త్రిదిన జనితమంహస్త్రంత్ర వేత్తానరాణాం ।
కరణ భగణవేత్తా చైకరాత్రోత్థపాపం జనయతి బహుపాపం చైవనక్షత్రసూచీ॥17॥

నక్షత్రసూచీ లక్షణము

శ్లో॥ అవిదిత్వైవ యశ్శాస్త్రం దైవజ్ఞత్వం ప్రపద్యతే ।
సపంక్తిదూషకః పాపీజ్ఞేయో నక్షత్రసూచకః ॥18॥
నక్షత్రసూచకోద్దిష్ట ముపవాసం కరోతియః ।
సవ్రజత్యంధతామిస్రం సార్ధమృక్షవిడంబినా ॥19॥
అగణిత సాంవత్సరిక షడ్గుణహీనస్తు జగతియో మంత్రీ।
శాస్త్రవిహీనో వైద్యస్త్రయస్తు పురుషాభవంతి యమదూతాః । ॥20॥

అబ్దాదికృత్యం

శ్లో॥ బాహ్మే ముహూర్త ఉత్థాయ దంత ధావనపూర్వకం।
స్నానాది విధివత్కుర్యా ద్వర్ణాచారానుసారతః ॥21॥
అబ్దాదౌమిత్ర సంయుక్తో మంగళ స్నానమాచరేత్।
వస్త్రైరాభరణైర్దేహమలం కృత్వతతశ్శుచిః । ॥22॥
విఘ్నేశం భారతీం ఖేటాన్ దైవజ్ఞం బ్రాహ్మణాన్ గురూన్।
సంపూజ్యోదఙ్ముఖః ప్రాఙ్ముఖోవాదైవజ్ఞస్కృతుసన్నిధౌ ॥23॥
వికాస వదనో ధీమాన్ సంవత్సర ఫలం క్రమాత్ ।
శ్రుత్వా సంవత్సర కృతసుకృతానాం ఫలం లభేత్॥ ॥24॥
కించ యద్వర్షాదౌ నింబసుమం శర్కరామ్లఘృతైర్యుతం ।
భక్షితం పూర్వయామేస్యాత్తద్వర్షం సౌఖ్యదాయకం॥ ॥25॥
సాంగోపాగం వత్సరస్యబ్రహ్మణో జన్మతః ఫలం ।
యేశృణ్వన్తిక్రతుఫలం లభన్తేతే న సంశయః ॥ ॥26॥

అద్వైతాదృశ ఫల ప్రచుర ప్రమాణ నిచయస్య - స్మర్యమాణత్వాత్। శ్రౌతస్మార్తక్రియాదృఖిల తంత్ర వ్యవహార హేతుభూతత్వాచ్చ బ్రహ్మయుుః ప్రమాణ, సప్తర్షిమానప్రమాణ వర్షవర్షాధిప తత్తద్గ్రహచార గ్రహణ, గ్రహయుద్ధసమాగమోద యాస్తమయ వక్రవక్రితాత్యాగ స్ఫుట పాత ద్విర్భవపాత।

యథాకాల సంభవ లక్ష్మీ నారాయణాద్యలభ్య యోగవృష్ట్యనావృష్టియోగసహితం సాంగం సమగ్రం పంచాంగం శ్రుతిస్మృతి సర్వసిద్ధాంతోక్త అవిచ్ఛిన్న సంప్రదాయ మార్గేణ ప్రతిపాదయిష్యతే॥

అథ శ్రీమద్గోదావరీ తీరస్థిత శ్రీమద్రాజమహేంద్రవర నగర్యాం ద్వాదశాంగుల శంకుజనిత విషువచ్ఛా యాంగుళాని 3-40 "యల్లంకోజ్జయినీ పురోపరి కురుక్షేత్రాది దేశాన్ స్పృశత్ సూత్రం మేరుగతం బుధైర్నిగదితాసా మధ్యరేఖా భువః ॥ ఇత్యుక్త బ్రహ్మసిద్ధాంత వాక్యానుసారేణ భూమధ్యరేఖాతః ప్రాగధ్వయోజనాని 50".

అథ బ్రహ్మాయుః ప్రమాణమ్



తీక్ష్ణ సూచ్యాబ్జ పుష్పస్యదళ వేధస్తు టిర్భవేత్ ।
తచ్ఛతం లవ ఇత్యుక్త స్తన్తిస్తింశత్తు నిమేషకః ॥
నిమేషై స్సప్తవింశత్యాకాలో గుర్వక్షరస్య చ ।
దశగుర్వక్షరోచ్చార కాలః ప్రాణోఽభిధీయతే ॥
షడ్భిః ప్రాణైర్వినాడిస్యాత్ తత్షష్ట్యానాడికా స్మృతా ।
సకాల నియమోస్తీహ బ్రహ్మణః పరమాత్మనః ॥

ఇత్యుక్త బ్రహ్మసిద్ధాంత వాక్యానుసారేణ బ్రహ్మణః తృటికాల ప్రమాణం = మాసాః 5, దినాని 27, ఘట్యాః 46, విఘట్యాః 40, లవకాల ప్రమాణం సం॥ 49, మాసాః 4, దినాని 17, ఘట్యాః 46, విఘట్యాః 40, నిమేషకాల ప్రమాణ సం॥ 1481, మాసాః 5, దినాని 23, ఘట్యాః 20, గుర్వక్షరోచ్చార కాల ప్రమాణ సం॥ 40. సహ. ప్రాణకాల ప్రమాణ సం॥ 4 లక్షాః విఘటికా కాల ప్రమాణ సం॥ 24 లక్షాః ఘటికా కాల ప్రమాణ సం॥ 14 కోట్ల 40 లక్షాః అహః ప్రమాణ సం॥ 432 కోటయః. అహోరాత్ర ప్రమాణ సం॥ 864 కోటయః. మాస ప్ర॥ సం॥ 25920 కోటయః । ఋతుప్రమాణ సం॥ 51840 కోటయః । అయన ప్రమాణ సం॥ 155520 కోటయః. సంవత్సర ప్రమాణ సం॥ 311040 కోటయః.

వర్తమానస్యాస్య బ్రహ్మణః పరాఖ్యస్య ఆయుషోర్ధ గతం । ద్వితీయ పరార్ధే ప్రథమ వాసరే గత ఘట్యాదయః ఘ 13, విఘ 42, ప్రాణకాలం 0, గుర్వక్షర ఉచ్చారకాలం 3, నిమేషకాల 19, లవకాల 9, తృటికాల 60, సంప్రతి ద్విషష్ఠి(62)తమే గత సౌరమాసాదయః మాసాః 3, దినాని 01, ఘట్యాః 46, విఘట్యాః 00.

అస్యబ్రహ్మణః సౌరమానేన సృష్ట్యాదిగత సౌరాబ్దాః 15552195 కోట్ల 58ల. 85 సహ. 127 సం॥లు.

ఇదానీం శ్వేతవరాహ కల్పే 1) స్వాయంభువ 2) స్వారోచిష 3) స్వారోత్తమజ 4) తామస 5) రైవత 6) చాక్షుష 7) వైవస్వత 8) సూర్యసావర్ణి 9) ధర్మసావర్ణి 10) దక్షసావర్ణి 11) రుద్రసావర్ణి 12) బ్రహ్మ సావర్ణి 13) రౌచ్య 14) భౌత్యాఖ్యేషు చతుర్దశసు మనుషు స్వాయంభు వాద్యష్టమ్యనవో గతాః ॥ ఇదానీం సప్తమే వైవస్వత మన్వంతరే సప్తవింశతి(27) మహాయుగాని గతాని ॥ అస్మిన్కలియుగే 5127 సం॥ గతాని.

సప్తర్షీంద్ర మనూనాంచ ఘటికాకాల సంభవాః. ద్వ్యబ్ధీందవో వత్సరాస్స్యుర్బ్రహ్మవత్ గణయేత్పరం। పరమాయుషి చైతేషాం యుగానామేక సప్తతిః। సప్తర్షీంద్ర మనూనాంచ స్వమానేనా యుర్వర్ష శతమేవచ । తత్ప్రమాణ సౌరాబ్దాః 30 కో.67ల. 20సహస్రములు. ఘటికాకాల ప్రమాణ సౌరాబ్దాః 142 సం॥లు. దిన ప్రమాణ సం॥లు 4260 సం॥ములు. అహోరాత్ర ప్రమాణ సం॥లు 8520 సం॥లు మాసప్రమాణ సం॥లు 255600 సం॥ములు. ఋతుప్రమాణ సం॥లు 511200 సం॥లు. అయన ప్రమాణ సం॥లు 1533600 సం॥లు. సంవత్సర ప్రమాణ సం॥ 30ల 67 సహ 200 సం॥లు. వర్తమానస్యాస్య వైవస్వత మన్వంతరే సప్తవింశతి(27) మహాయుగాని గతాని ॥ అస్మిన్కలియుగే 5127 సం॥ గతాని. వర్తమానస్యాస్య వైవస్వత మనోర్వయోగత సం॥రాః 12కో. 5ల.33 సహ.127 సం॥ములు. ఏష్యాబ్దాః 18కో. 61ల. 86 వేల 873 సం॥లు.

మహాయుగ ప్రమాణ సం॥లు 43,20,000, కృతయుగ ప్రమాణ సం॥లు 17,28,000, త్రేతాయుగ ప్రమాణ సం॥లు 12,96,000, ద్వాపరయుగ ప్రమాణ సం॥లు 8,64,000, కలియుగ ప్రమాణ సం॥లు 4,32,000, అస్మిన్ కలియుగే గత సౌరాబ్దాః 5127, శ్రీమచ్ఛంకర భగవత్పాద పూజ్యావతారాబ్దాః 2097,శ్రీభాష్యకార రామానుజ పాదపూజ్యావ తారాబ్దాః 1008. శ్రీమధ్వాచార్య పాదపూజ్యావతారాబ్దాః 911, అస్మిన్కలియుగే యుధిష్ఠిర 3046, విక్రమార్క 137, శాలివాహన శక18 సహ, విజయాభినందన 10 సహ, నాగార్జున 4 లక్షాః, కల్కి 821 ఇతి షట్చకాఃవర్తంతే, తత్ర శాలివాహన శకే గత సౌరాబ్దాః 1948. ప్రభవాది గతాబ్దాః 39. ఏష్యాబ్దాః 21

అథ వ్యవహారమాన నిరూపణమ్

అథాస్మిన్దేశే లోకవ్యవహారార్ధం చాంద్రమానాబ్దోగ్రాహ్యాః
వింధ్యస ఉత్తరదేశే బార్హస్పత్య మానాబ్దో గ్రాహ్యాః ।

ఫలప్రదర్శనార్ధం మాసనామ్నా గ్రాహ్యాః।
చాంద్రమాన వశాదయం "శ్రీ పరాభవ నామ సంవత్సరః"।

బార్హస్పత్యమాన వశాదయం "శ్రీరౌద్ర నామ సంవత్సరః"
మాసనామ వశాదయం శ్రీపౌష్యాబ్ద" ఇత్యుచ్యతే

"యుగంభవేర్వత్సర పంచకేన యుగానితు ద్వాదశ వర్ష షష్ట్యాం" ఇది శ్రీపత్యాద్యుక్తేః ప్రభవాది క్షయాన్తేషు షష్ఠి సంవత్సరేషు పంచవత్సరాత్మకాని ద్వాదశ యుగాని భవన్తి"

తత్ర విశ్వేదేవతాక అష్టమయుగం వర్తమానం. తత్ర రుద్ర దేవతాక ఇద్వత్సరనామకః పంచమో శ్రీ పరాభవ నామసం॥ అస్మిన్వత్సరే రజత దానం విశేషతః తదుక్తం విష్ణుధర్మోత్తరే ఇత్యుర్వేరజత స్యాపి దానం ప్రోకం మహాఫలం"

యుగఫలం:- స్వలోదకం పంచమమబ్దయుక్తం కించ పరాభవేగ్నిః శృస్రామయోర్తిద్విజగో భయంచ వరాహసింహితాయాం "రౌద్రోతి రౌద్రః క్షయయుతే"

శ్రీ పరాభవ నామ సంవత్సర ఫలము

పరాభవాబ్దే రాజానః ప్రాప్నువంతి పరాభవం।
భవన్తి క్షుద్ర ధాన్యాని ప్రభూతాని సువృష్టయః

ఈ సంవత్సరమున రాజులు(పాలకులు)తరచుగా పరాభవమునకు గురికా బడుతు ఉంటారు. చిఱుధాన్యములు విశేషముగా ఫలించకలవు. సువృష్టి కరముగా ఉండకలదు।

శ్రీ రౌద్ర నామ సం॥ ఫలము (బార్హస్పత్య మానంచే)

శ్లో॥ అన్యోన్య నృప సంక్షోభ శ్చోరవ్యాఘ్రాదిభి ర్భయం ।
మధ్యవృష్టి రనర్ఘత్వం రౌద్రాబ్దే మధ్యమం ఫలమ్ ।

రాజులకు పరస్పరము సంక్షోభము చోరుల వలనను, వ్యాఘ్రాదుల వలనను భయము కలుగును। మధ్యమ వృష్టి కలిగి, ధరలు హెచ్చుగా నుండును। మధ్యమ ఫలము కలుగును।

॥శ్రీ పౌష మాసాబ్ధ ఫలమ్॥

శ్లో॥ పౌషాబ్దే సుఖిన స్సర్వే ద్విజాశ్చాధ్వరతత్పరా ।
నివృత్త వైరారాజానో బహుసస్యార్ఘ వృష్టయ ।

ఈ పౌషాబ్దమందు ప్రజలందు సుఖముగా నుందురు। ద్విజులు ప్రజలు వారి వారి కర్మలందు ఆసక్తి కలవారగుదురు। పాలకులకు విరోధులు లేకుండును। భూమియంతయు మంచి ధరవరలతో ఉండకలదు।

సమిష్టి ఫలమ్

ఆంధ్రదేశమునందు సౌరచాంద్రములు కలిసిన చాంద్రమానమును లోక వ్యవహారమున గ్రహించబడుచున్నది. వింధ్యకుత్తర దేశమున బారస్పత్యమానము వ్యవహారమున గ్రహించబడు చున్నది. శ్రీపతి అనుగ్రంధకర్త చెప్పిన ప్రకారము ప్రభవలగాయతు క్షయ సంవత్సరము వరకు అరువది(60) సంవత్సరములను అయిదు(5) సం॥లు ఒకయుగముగా లెక్కించగా పండ్రెండు (12) యుగములు అగుచున్నవి.

అందు విశ్వేదేవతాకమయిన '8'వ యుగము నడచుచున్నది. యిందు రుద్రదేవతా కమయిన "5"వది అయిన ఇదావత్సరము అను శ్రీపరాభవ నామసంవత్సరము. ఈ సంవత్సర మున వెండి దానం చేసిన మహాఫలము ఈ సం॥న స్వలవర్షములుండి అగ్నిశస్త్రములచే భయము కలుగును గోబ్రహ్మణులకు పీడకరము వరాహసంహితమందు రౌద్రనామ సం॥న రౌద్రము కలిగియుండి వినాశన మేర్పరచును। బార్హస్పత్యమానంచే శ్రీరౌద్రనామ సం॥. మాస నామముచే పౌషాబ్దమని పేరు.

తస్య ఏతాదృశ ఫలవిశిష్టస్య సమస్త కళ్యాణ భాజనస్య శ్రౌతస్మార్తాద్యఖిల క్రియా తంత్ర వ్యవహార భూతస్య శ్రీ పరాభవనామ సంవత్సరస్య.

నాయకులు - ఉపనాయకులు

1. రాజా	-	గురుః	16.సర్వదేశోద్యోగపతిః	-	కుజుడు
2. మంత్రి	-	కుజ.:	17.అశ్వాధిపతిః	-	కుజుడు
3. సేనాధిపతి	-	చంద్రుః	18.గజాధిపతిః	-	శుక్రుడు
4. సస్యాధిపతి	-	గురుః	19.పశూనామధిపతిః	-	చంద్రుడు
5. ధాన్యాధిపతి	-	బుధుః	20.దేవాధిపతిః	-	గురుడు
6. అర్ఘాధిపతి	-	చంద్రుః	21.నరాధిపతిః	-	చంద్రుడు
7. మేఘాధిపతి	-	చంద్రుః	22.గ్రామాధిపతిః	-	చంద్రుడు
8. రసాధిపతి	-	శనిః	23.వస్త్రాధిపతిః	-	శని
9. నీరసాధిపతి	-	గురుః	24.రత్నాధిపతిః	-	చంద్రుడు
10.పురోహితః	-	శుక్రుడు	25.వృక్షాధిపతిః	-	బుధుడు
11.పరీక్షకః	-	గురుడు	26.జంగమాధిపతిః	-	గురుడు
12.గణకః	-	శని	27.సర్పాధిపతిః	-	శని
13.గ్రామపాలకః	-	గురుడు	28.మృగాధిపతిః	-	చంద్రుడు
14.దైవజ్ఞుః	-	చంద్రుడు	29.శుభాధిపతిః	-	గురుడు
15.రాష్ట్రాధిపతిః	-	చంద్రుడు	30.స్త్రీణామధిపతిః	-	చంద్రుడు

రాజ్ఞాం రవిః ఫలమ్

ద్విజాతయః కర్మరతా స్వధర్మగా స్సన్మార్గగా
సుభిక్షమారోగ్య సుఖే ప్రజానాం సువృష్టి రబ్దాదిపతౌ సురేజ్యే ॥

తా ॥రాజు గురుడగుటచే బ్రాహ్మణులు వారి ధర్మములందు ఆసక్తి కలవారు అగుదురు। రాజులు నీతిమంతులై మంచి మార్గమునందు నడుచుదురు। ప్రజలకు ఆరోగ్యము- సుఖము - సుభిక్షముగా ఉండును।

మంత్రిః కుజస్య ఫలమ్

పురగ్రామవనాదీని దహ్యంతే వహ్నినా భృశం ॥
వృష్టిర్మధ్యభవే ద్యుద్ధం మంత్రిణ్యవ నిజే సతి॥

తా ॥ మంత్రి కుజుడగుటచే గ్రామములు పట్టణములు అడవులు అగ్నిచేత దహింపబడును। స్వల్ప వృష్టికరముగా ఉండి, రాజులకు యుద్ధకరముగా ఉండును।

సేనాధిపతేః చంద్రస్య ఫలమ్

వర్షంతి మేఘాశ్చజలం ధరిత్యాం వ్యతీతరోగా స్సుఖినోజనాశ్చ
గావో బహుక్షీర దుఘాభవంతి సైన్యాధిపత్యే మృగ లాంఛనస్య ॥

తా ॥ భూమి అంతయు మేఘ ములు చక్కగా వర్షించును। ప్రజలు రోగములు లేనివారై సుఖముగా ఉందురు। పశువులు పుష్కలముగా పాలనిచ్చును।

సస్యాధిపతేః గురోః ఫలమ్

భవంతి గావ స్సుదుఘాః ఫలితా వృక్షజాతయః
నీతి యుక్తాస్సదా భూపాజీవే సస్యాధిపతేసతి॥

తా ॥పశువులు చక్కగా పాల నిచ్చును। వృక్షజాతులు- సమృద్ధిగా ఫలించును। ప్రజాప్రతి నిధులు నీతి మంతులై ఉండెదరు।

ధాన్యాధిపతేః బుధస్య ఫలమ్

మధ్యవృష్టిర్మంద సస్యం మేఘావాతేన పీడితాః
త్రాసస్సర్వ నరాణాంచ బుధే ధ్యాన్యాధిపే సతి॥

తా ॥ మేఘములు మధ్యము ముగా వర్షించును। సస్యములు స్వల్పముగా ఫలించును। మేఘములు గాలిచే నెగర గొట్టబడును। ప్రజలు భయభాంత్రులకు గురికా బడుదురు।

అర్ఘాధిపతేః చంద్రస్య ఫలమ్

సువృష్టి స్సర్వసస్యానా మభివృద్ధిః ప్రజాయతే।
మహతీ చార్ఘ వృద్ధి స్స్యా చంద్రే అర్ఘాధిపే సతి ॥

తా॥ అన్ని దేశములలోను అన్ని పంటలకు అనుకూల వర్షములు కురియును। ప్రజలందరు అభివృద్ధిగా నుందురు। అన్నిరకముల వస్తు లభ్యత అనుకూలము।

మేఘాధిపతేః చంద్రస్య ఫలమ్

సువృష్టి స్సర్వదేశానాం ఫలితా ధాన్యజాతయః
బహూక్షీర ప్రదాగావో మేఘాధీశే నిశాకరే ॥

తా॥ అన్నిదేశములందు సమస్త సస్యములకు పుష్కలముగా వర్షములు కురియును। అన్నిరకముల ధాన్యజాతులు బాగుగా ఫలించును। పశువులు పుష్కలముగా పాలనిచ్చును।

రసాధిపతేః శనేః ఫలమ్

తిలమాష కుళుతాద్ధి కృష్ణధాన్యాని యానిచ
కృష్ణ భూమి స్సుఫలితా మందేయది రసాధిపే ॥

తా ॥ నువ్వులు, మినుపులు, ఉలవలు మొన్నగు ధాన్యములు, నల్ల ధాన్యములు, నల్లని భూములు చక్కగా ఫలించును।

నీరసాధిపతేః గురోః ఫలమ్

పూగీఫలాన్యఖిల రత్నసువర్ణ ధాన్యకార్పాస చర్మ కుసుమానిచ చందనంచ ।
వృద్ధిం యయుర్ద్విజగణా స్సుఖినో భవంతి భూమోచ నీరసపతౌ సురరాజ పూజ్యే ॥

తా ॥ రత్నములు, బంగారం ధాన్యము దూది, చర్మములు, పూవులు, మంచి గధం, అభివృద్ధి చెందును ద్విజులకు సుఖదాయకము।

పురోహితాధి ఫలమ్

క్రూరగ్రహ ఫలం క్రూరం శుభఫల గ్రహఫలం శుభం
పురోహితాది సర్వేషాం భవేదిశ సముద్భవం॥

తా ॥ పురోహితాదులు క్రూరగ్రహమయిన క్రూరఫలమును శుభగ్రహములయిన శుభఫలము నిచ్చెదరు।

సావన వర్షాధిపతి

రెండు సూర్యోదయములకు మధ్యనున్న కాలమును సాననదిన మందురు। అట్టిరోజులు 360 అయిన సావన సంవత్సర మగును। ఈ ప్రకారము లెక్కించగా శ్రీవిశ్వా వసు సం॥ఆషాడ శు అష్టమి గురువారము(3-07-2025)న సావన వర్షారంభమయ్యెను ।

సావన వర్షాధిపతి - గురుః ఫలము

వర్షాధిపతౌ జీవే వర్షాధిక్యం హి సర్వసస్యానాం
ధాన్యార్ఘ వృష్టి రతులా సుభిక్ష మర్ఘస్సుఖం ద్విజాతీనాం

సమస్త సస్యములకు అనుకూలముగా వర్షములుండ కలవు। దాన్యాదుల ధరలు అందు బాటులో ఉండును। ద్విజులందరకి సుభిక్షముగా-సుఖముగా ఉండకలదు।

పశుపాలకాది నిర్ణయః

అస్మినబ్దే శ్రీ కృష్ణః పశుపాలకః గోష్ఠప్రాపకః బలరామః
గోష్ఠబహిష్కర్త శ్రీకృష్ణః
పశుపాలక-గోష్ఠబహిష్కర్తాశ్చ శ్రీ కృష్ణః ఫలమ్

పశుపాలకుడు-పశువులనుదొడ్డి నుండి విడచువాడు శ్రీకృష్ణుడు, శ్రీ కృష్ణునికి 2 ఆధిపత్యములు రావుటచే పశువులు పుష్కలముగా పాలనిచ్చును। ప్రజలందరు ఆరోగ్య వంతముగా నుందురు। అన్ని రకముల సస్యములు బాగుగా ఫలించును.

గోష్ఠప్రాపకస్య బలరామస్య ఫలమ్

బలరాముడు -దొడ్డిపెట్టువాడు- ఫలము అన్నిరకముల పంటలు సమృద్ధిగా పండును। అన్నిదేశములందు మంచి వర్షములు కురియకలవు। మధ్యదేశమున భయమునిచ్చు వర్షము లుండకలవు।

ఆఢకాది నిర్ణయము ఫలము

అస్మిన్నబ్దేద్రోణ పరిమితం (నాల్గుకుంచములు) వర్షం -మధ్యమ వృష్టికరము.
ఆఢకస్య ప్రమాణం -- షష్ఠి యోజన విస్తీర్ణం శతయోజనమున్నతం
అస్యవిభాగః "అష్టాభాగా స్సముద్రేషు పర్వతేషు తథానవ।
త్రిభాగా భువి పర్జన్యశ్చైవం వర్షతి చత్రిధా"

ఈ సం॥న "4"(నాల్గు) కుంచముల వాన -మధ్యమ వృష్టికరము యిందు '8' భాగములు సముద్రము పైన పర్వతముల పైన '9' భాగములు భూమి మీద '3'భాగములు వర్షించును. ఈ సం॥మంతా బ్రాహ్మణుని చేతిలో కుంచముండును వత్సరాది నుండి జూలై 2వరకు యోవ్వనవ తుడైన బ్రాహ్మణుని చేతిలోను జూలై2 నుండి ఆగ 20 వరకు వార్ధక్యుడైన బ్రాహ్మణుని చేతిలోను ఆగష్టు 20 నుండి వత్సరాంతం వరకు తిరిగి యోవ్వనవతుడైన బ్రాహ్మణుని చేతిలో కుంచముండును.

బ్రాహ్మణుని చేతిలో కుంచముండుట-దుర్భి క్షకరము.
వయస్సు ఫలమ్। యోవ్వనవతుడగుటచే ఉత్తమ వృష్టి
వృద్ధుడగుటచే సుభిక్షకరము।

మేఘాది నిర్ణయము - ఫలము

కాలనామకో మేఘుః -అల్పవృష్టి దక్షిణదిశ మేఘోత్పత్తిః
చతుర్మేఘు పక్షే ద్రోణనామకోమేఘుః తూర్పువానలు

సువహ నామకోవాయుః	-	వృష్టి
నిశ్చల నామ్ని విద్యుత్	-	అర్ఘవృద్ధిః
అబ్ద నామకో గర్జితః	-	సుభిక్షః
ఘృత నామకోస్సముద్రః	-	సుభిక్ష

విరాట నామకశ్శేషో భూమింవహతి - విరాటేతు భూమిః స్వస్థా సుభిక్షకృత్
భూమిఅంతాసస్య-ఫలములచే సువృష్టికరముగా, భూకంపములు లేకుండా స్థిరముగా ఉండును.

వర్షధాన్యాది ప్రమాణములు

1) వర్షం 17,ధాన్యం 11, శీతం 5, తృణం 13, ఉష్ణం 17, మారుత 13, ప్రజావృది 15, నాశం 15, రాజవిద్వరం 11, ఉగ్రం 5 పుణ్యం 5, పాపం 5

2) వ్యాధయుః 13, ఉపశమనం 15, ఆచారం 5, అనాచార 5, మరణము 3, పుట్టుకలు 3, దేవోపప్లవం 9, దేశస్వాస్థ్యం 7, చోరభయం 17, నాశం 7, అగ్నిభయం 13, నాశం 3, మృగోపద్రవం 13, నాశం 11, కీటకభయం 15, నాశం 9, మూషిక వృద్ధి 11, నాశం 5, సర్పవృద్ధి 9, నాశం 7, కామం 17, లోభం 5, మోహం 19, మధం 13, మాత్సర్యం 3, సుఖం: 7, దుఃఖం 9, భోగం 9, విడంబం 7, మనోవ్యధ 3, ద్వేషం 15, ప్రతిష్ఠ 9, అప్రతిష్ఠ 19, ద్యుతం 11, ప్రమాదం 19, పురుషోత్పతి 9, స్త్రీలఉత్పత్తి 15, ధాతువాదం 3, భయం7, శౌర్యం11, దుష్టనిగ్రహం 15, శిష్టపాలనం 19, సత్యం 5, అసత్యం 7, విశ్వాసం 9, అవిశ్వాసం 11, దయ 13, నిర్దయ 15, న్యాయం 17, అన్యాయం 19(21)

3). గోమాయవృద్ధి 9, నాశం 9, పురుగుల వృద్ధి 1, నాశం 1, మిడతల వృద్ధి 3, నాశం 7, దోమల వృద్ధి 1, నాశం 5, నల్లుల వృద్ధి 3, నాశం 5, తేళ్ళ వృద్ధి 7, నాశం 7, పులుల వృద్ధి 9, నాశం 7(13)

4). సస్యవృద్ధి 5, నాశం 7, చిలుకల వృద్ధి 6, నాశం 7, కొకిల వృద్ధి 7, నాశం 7, కోళ్ల వృద్ధి 8, నాశం 8(9)

5). పక్షివృద్ధి 3, నాశం 3, ఆవుల వృద్ధి 5, నాశం 5, దున్నపోతుల వృద్ధి 5, నాశం 5, లేళ్ళ వృద్ధి 3, నాశం 5, మేకల వృద్ధి 2, నాశం 2, గుర్రల వృద్ధి 4, నాశం 1, ఏనుగుల వృద్ధి 4, నాశం 1, ఒంటెల వృద్ధి 2, నాశం 4, బ్రాహ్మణ వృద్ధి 3, నాశం 4, రాజులు వృద్ధి 3, నాశం 5, కోమట్ల వృద్ధి 1, నాశం 5, శూద్రుల వృద్ధి 4, నాశం 2, మ్లేచ్ఛ వృద్ధి 4, నాశం 1, సంకర వృద్ధి 2, నాశం 3, వజ్రవృద్ధి 4, వైఢూర వృద్ధి 5, గోమేధిక వృద్ధి 1, పుష్యరాగ వృద్ధి 1, మరకత వృద్ధి 1, మాణిక్య వృద్ధి 1, నీలవృద్ధి 1, మౌక్తిక వృద్ధి 1, పగడాల వృద్ధి 1(16)

6). బంగారు వృద్ధి 12, రజత వృది 6, రాగి వృద్ధి 14, కంచువృద్ధి 8, ఇనుము వృద్ధి:12, ఉక్కువృద్ధి:8, తగరపువృద్ధి:10,సీసపు వృద్ధి:10, రసవృద్ధి 6(14)

7). జ్ఞానం 17,అజ్ఞానం 1, కపటం 7, నిష్కపటం 13, ధార్మికత్వం 17,అధార్మికత్వం1(19)

వారి వారి పేర్ల ననుసరించి పేరు యొక్క మొదటి అక్షరము చెప్పబడిన 27 నక్షత్రములలో ఏ నక్షత్రమున ఏ పాదమునకు చెందినదగుచున్నదో దానిని బట్టి యూహించవలయును. ప్రతి నక్షత్రమునకును చెప్పబడిన 4 అక్షరములను 4 పాదములుగా తెలియవలెను. జన్మ నక్షత్రమును గుర్తెరుంగని వారలకున్ను నామ నక్షత్రము ప్రధానము. కొన్ని కొన్ని విషయములకున్ను నామ నక్షత్రమును బట్టియే ఫలితముల నాలోచించి చెప్పవలెను. వ,బ లకు శ.ష లకు స ష లకు ర,ఱ లకు అభేదముగాన భావన్న అను పేరునకు రోహిణియగును. కృష్ణ మృగశిర 3వ పాదం, హృష్ణ. స్వాతి 1వ పాదం, శ్రీధర-చిత్ర 1వ సా బీ క్షేత్రపాల - హస్త 2వ పాదం, జ్ఞాన - ఆర్ద్ర 3వ పాదం, భీముడు మూల 3వ పాదం, భైరవుడు- పూర్వాషాడ 3వ పాదము, ఫణి ఉత్తర 3వ పాదము, ద్రౌపది - స్వాతి 3వ పాదము, యాదవ జేష్ఠ 2వ పాదము, ఎఱ్ఱన్న మూల 1వ పాదం - ఇట్లు జాతక చంద్రకలో ఉన్నది. ఇట్లు ముహూర్త మార్తాండము - చింతామణ్యాదులలో లేదు. ద్విత్వాక్షరములకు మొదటి అక్షరమునే గ్రహించమని పై గ్రంథములలో కలదు. శతపథ చక్రములో శవర్ణము లేదు. కాన శవర్ణమునకు బుధుడు స్వతంత్రముగా శుభత్వమునిచ్చును, సవర్ణము గ్రహించవలయును అని ముహూర్త మార్తాండము. ఒకని పేరులో ఒక పేరుకంటే ఎక్కువ పేర్లు ఉన్న అంత్య నామము యొక్క ఆద్యక్షరమును పుచ్చుకొని నిర్ణయించవలెనని శాస్త్ర నిర్ణయము.

గురు శుక్రమౌఢ్యాధిక క్షయ మాసముల యందు చేయకూడని కృత్యములు

చెప్పులు కుట్టించుట, కేశఖండనము అక్షరాభ్యాసము - ఉపనయనము- వివాహము - గర్భాదానము మంత్రమును పుచ్చుకొనుట అపూర్వ దేవతా దర్శనము అపూర్వతీర్థ స్నానము - సన్యాస స్వీకారము అగ్నిహోత్ర ప్రారంభము, "అపూర్వ రాజదర్శనము - రాజ్యాభిషేకము చాతుర్మాస్యలు - నూతన వ్రతారంభములు, వ్రతోద్యాపనములు, నుయ్యి, దిగుడు బావి, చెరువులు త్రవ్వించుట దేవతా ప్రతిష్ట ఉద్యానవన ప్రారంభము గోదానము నూతన గృహారంభ ప్రవేశములు సోమయాగము మున్నగు కర్మలు ఆధానము మహాలయము అష్టకా శ్రాద్ధము నూతన వస్త్రాలంకార ధారణములు, అతిక్రాంత నామకరణాది సంస్కారములు ఉపాకర్మ! షోడశ మహాదానములు మున్నగు వానిని చేయరాదు.

తాత్కాలిక మిత్రత్వ శత్రుత్వ సమత్వములు

ఒకరికొకరు 2, 12, 11, 3, 10, 4 స్థానములందున్న తాత్కాలిక (జననాది సమయములందు) మిత్రులగుదురు. తమ యుచ్చరాశియందున్న గ్రహము తనకు మిత్రమని కొందరి మతము, చెప్పబడిన వాటికంటే నితర స్థానములందున్న, గ్రహములు తాత్కాలిక శత్రువులు, తన మూలత్రికోణ రాశి నుండి 12, 5, 9, 4, 8 ఉన్న రాశ్యాధిపతులు మిత్రులు, ఇతరులు శత్రువులు, రెండు లక్షణములున్న గ్రహములు సములు అను విషయము 'స్వస్వాంత్యధీ ధర్మ స్వోచ్ఛాయు స్సుఖపా' సూత్రమున గలదు. దీనిచే నగు శత్రు మిత్రాది విచారము పై శ్లోకములలో వివరించబడినది. దానిచే నగు తత్వాదులు ఈ శ్లోకము నగు తాత్కాలిక శత్రుత్వాదులను గమనించి అధిమిత్ర, అధిశత్రుత్వాధికము నిర్ణయించవలెను. ఎట్లనగా - చెప్పబడిన మిత్రస్థానము లయందు మిత్రగ్రహమున్న అధిమిత్రము, సముడున్న మిత్రము, శత్రువున్న సముడును అగును. ఇతరములగు శత్రుస్థానములందు మిత్రుడున్న సముడు, సముడున్న శత్రువు, శత్రువున్న అది శత్రువు నగును.

మేషాది ద్వాదశ లగ్నములకు శుభాశుభగ్రహ వివేకము

జన్మలగ్నము మొదలుకొని క్రమముగా ద్వాదశ భావములకు తను, ధన, భ్రాతృ, మాతృ, పుత్ర, శత్రు, కళత్ర, ఆయుర్భాగ్య, రాజ్య, లాభ, వ్యయములనెడి సంజ్ఞలగును.

మేషలగ్నమునకు : రవి గుర్తులు శుభులు, శని గురుల సంబంధము యోగించదు, కుజ, చంద్రులు సామాన్యులు. శని, బుధ, శుక్రులు పాపులు.

వృషభ లగ్నమునకు : రవి శనులు శుభప్రదులు, శని యొక్కడే రాజయోగప్రదుడు. కుజ బుధులు మధ్యములు, చంద్ర గురు శుక్రులు పాపులు.

మిథున లగ్నమునకు : శుక్రుడొక్కడే శుభుడు, శని గురుల కలయిక మంచిదికాదు, చంద్ర, బుధులు సామాన్యులు. కుజ గురు రవులు పాపులు. శుక్ర బుధుల కలయిక రాజయోగప్రదము.

కర్కాటక లగ్నమునకు : కుజ గురుల యోగము రాజయోగప్రదము. ఒక్క కుజుడే యోగకారకుడు, చంద్రదశ యోగప్రదము, గురుకుజుల కలయిక మేలు. రవిదశ మేలు కాదు. వీరికి బుధ శుక్ర శనులు పాపులు.

సింహ లగ్నమునకు : కుజుడొక్కడే శుభుడు. గురు శుక్రుల కలయిక మేలుగాదు. గురు, కుజుల కలయిక రాజయోగము. రవి చంద్రులు మధ్యములు. వీరికి బుధ శుక్ర శనులు పాపులు. స్వతంత్ర శని మారకుడు కాదు.

కన్యా లగ్నమునకు : శుక్రునితో గూడియున్న బుధుడు రాజయోగ కారకుడు. రవి మారకుడు కాదు. శని సామాన్యుడు. చంద్ర కుజ గురు శుక్రులు పాపులు. కేవలం శుక్రుడు శుభుడు. మిథున కుజుడు, మిథున కన్యలలోని బుధుడు స్వతంత్రముగా శుభత్వమునిచ్చును.

తులా లగ్నమునకు : శని, బుధులు శుభులు. శని ఒక్కడే రాజయోగ కారకుడు. చంద్ర బుధుల కలయిక రాజయోగప్రదము. స్వతంత్ర కుజుడు మారకుడు కాదు. శుక్రుడు సామాన్య బలప్రదుడు. రవి కుజ గురువులు పాపులు. కన్య మిథున బుధుడు శుభములనిచ్చును.

వృశ్చిక లగ్నమునకు : గురుడు శుభుడు, రవి చంద్రులు రాజయోగ కారకులు, కుజుడు సామాన్యుడు. బుధ శుక్ర శనులు పాపులు.

ధనుర్లగ్నమునకు : రవి, కుజులు శుభులు, శుభఫలప్రదులు, చంద్ర గురు శనులు సామాన్యులు, రవి కుజులతో గూడిన శని మారకుడు కాడు. మిథున కర్కాటకములలోని ఒక్క బుధుడు శుభము నిచ్చును. బుధ శుక్రులధికపాపులు.

మకర లగ్నమునకు: శుక్ర బుధుల కలయిక విశేష శుభదాయకము, శుక్రుడక్కడే రాజయోగప్రదుడు రవి సామాన్యుడు, శని స్వతంత్రముగా మారకుడు కాదు, చంద్రకుజ గురులు పాపులగుచున్నారు. వృషభము ందున్న కుజుడు. వర్గోత్తమాంశలో నుండి యెట్టి పాపులతో గూడినను శుభుడే.

కుంభ లగ్నమునకు : శుక్రుడు శుభుడు. కుజ శుక్రుల యోగము రాజయోగకరము, రవిశనులు సామాన్యులు. గురుడొక్కడు మారకుడు కాడు, కుజ గురు చంద్రులు పాపులు.

మీన లగ్నమునకు : చంద్ర కుజులు సుఖకరులు. కుజ గురు యోగము రాజయోగప్రదము, కుజుడు స్వతంత్రముగా రాజయోగము నీయడు, రవి, బుధ, శుక్ర, శనులు పాపులు.

ఛాయాగ్రహములైన రాహు కేతువులు ఏయే స్థానములందుందురో, ఏయే స్థానాధిపతులతో గూడియుందురో, ఏయే తారాధిపతుల నక్షత్రములలో నుందురో ఏయే స్థానాధిపతులచే చూడబడుచుందురో, బలవంతులైన ఆయాగ్రగ్రహముల యొక్క శుభాశుభఫలములను ఇచ్చెదరు.

బాలారిష్ట గ్రహములు - భంగములు

(1) లగ్న శని (2) తృతీయ గురుడు (3) చతుర్థ బుధుడు (4) పంచమ సూర్యుడు (5) షష్ఠ శుక్రుడు (6) సప్తమ కుజుడు (7) అష్టమ చంద్రుడు (8) నవమ రాహువు (9) ద్వాదశ కేతువు ఉన్న యెడల పండ్రెండు సంవత్సరముల లోపల అరిష్టము చేయుదురు. అట్లు అరిష్టము చేయని యెడల వారి వారి దశలలో నరిష్టము చేయగలరని శాస్త్రములు తెల్పుచున్నవి. శుభగ్రహములు బలవంతులై పాపగ్రహములు దుర్బలులై యుండి లగ్నము శుభక్షేత్రమై శుభదృష్టి కలిగియుండెనేని బాలారిష్టభంగమగును.

జాతాశౌచాది విషయములు

స్త్రీలు బహిష్టు అయినప్పుడు, పురుడు వచ్చినపుడు, మరణము కలిగినను, రాత్రి ప్రమాణమును 3చే భాగించగా మొదటి 1-2 భాగములలోగా నగుచో పూర్వదినమనియు 3వ భాగములోనయిన పరదినమనియు లెక్కించనగును. గర్భము 6 మాసములు దాటినది లగాయితు అనగా 7వ మాసము లగాయితు జ్ఞాతులకు అందరకును ప్రసవాశౌచము 10 రోజులు పట్టవలయును.

మరణశౌచము

శిశువు గర్భమునందే మరణించినచో స్నానంచేసి తల్లిదండ్రులకు జ్ఞాతులకు 10 రోజులు పురుడు. శిశువు జన్మించి నాభిచ్ఛేదము కాకుండగనే మరణించినచో తల్లికి 10 దినములు పురుడు. తండ్రికి జ్ఞాతులకు 3 రోజులు జాతాశౌచము, మృతాశౌచము - స్నానమాత్రముచే శుద్ధి. శిశువు నాభిచ్ఛేదానంతరము 10 దినములలోపుగా మరణించినచో జ్ఞాతులందరకు జాతాశౌచము కలదు. మృతాశౌచము స్నానమాత్రముచే శుద్ధి.

పురుడు శుద్ధి అయినప్పటి నుండియు దంతోత్పత్తి కాలమగు 6 మాసములలోపుగా శిశువు మరణించినచో తల్లిదండ్రులకు 3 రోజులాశౌచము, జ్ఞాతులకు స్నానము మాత్రము.

6 మాసములు దాటినది లగాయితు 3 సంవత్సరములు నిండులోగా మరణించిన తల్లిదండ్రులకు 3 దినములు, మగ శిశువగుచో జ్ఞాతులకు ఒకరోజు అశౌచము. ఆడపల్లి యగుచో జ్ఞాతులకు స్నానమాత్రమే చేయదగియున్నది.

3 సంవత్సరములు దాటినది మొదలు ఉపయనయన పర్యంతము మగవారు మరణించిన జ్ఞాతులకు జ్ఞాతులకు తల్లిదండ్రులకు 3 రోజులాశౌచము. వివాహోపనయనముల కాలము దాటిన స్త్రీ పురుషులు మరణించిన జ్ఞాతులు తల్లిదండ్రులు 10 రోజులు పూర్ణాశౌచము పట్టవలెను. రజస్వల అయిన స్త్రీ వివాహము కాకపోయినను మరణించినచో 10 రోజులు పూర్ణాశౌచము తల్లిదండ్రులు, జ్ఞాతులు పట్టవలెను.

మృతి విషయమై చెడు నక్షత్రములు మొదలగునవి

1, 2, 6, 7, 10, 12, 13, 14 ఈ తిథులు ఆది, మంగళ, శుక్ర, శనివారములు, కృత్తిక, రోహిణి, మృగశిర, పునర్వసు, మఖ, ఉత్తర, చిత్త, విశాఖ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతతార, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి ఈ నక్షత్రములు దోషములు. వీటి యందు మృతి సంభవించినచో గృహమునకు దోషము. నక్షత్రము చెడుదైనచో అధిక దోషము. నక్షత్రము మంచిదై మిగిలినవి చెడువైనచో స్వల్ప దోషము చూచుటకు నివే చూడవలెను.

ఈ చక్రము సూర్యుడు కృత్తిక నక్షత్రములో నుండగా చూపబడినది. సూర్యుడున్న నక్షత్రము మొదలు మృత నక్షత్రము వరకు నభిజిత్తుతో కూడ లెక్కించవలెను. సూర్యుడున్న నక్షత్రము ఈశాన్య దిక్కున అచట నుండి లోపల నాలుగు నక్షత్రములు విదిక్కుల యందు వ్రాసి లోపల నుండి వెలుపలకు మూడు నక్షత్రములు దిక్కులయందు వ్రాయవలెను. అంతరంగము నందయితే మూడు పక్షములు మధ్యయందయితే రెండు పక్షములు దాని తరువాతదయిన నొకపక్షమును గృహమును విడువవలయును. బాహ్యమందు శుభుడు.



పక్షిణీ విషయము

సన్నిహితమున నున్న త్రిరాత్రమనియు, అసన్నిహితమయిన 90 ఘటికలనియు కొందరి మతము. మరికొందరు సన్నిహితమున నున్నను మృతాహాము నుండి 3 దినములు అశౌచము పట్టి నాల్గవ దినమున ఉదయమున శుద్ధియగును. వివాహితులయిన కుమార్తెలకు దౌహిత్రదౌహిత్రులకు వివాహితయైన పౌత్రికకు దశాహములోగా ఎప్పుడు తెలిసినను త్రిరాత్రమృతాశౌచము పట్టవలెను. 9 లేక 10 రోజులలో మృత విషయమును విన్నను 11వ రోజుదయముననే శుద్ధియగును. మృతాహాము నుండి 3వ దినము దాటినది లగాయితు దశాహములోగా విన్నచో కొందరు 90 ఘటికలనియు, మూడు దినములు పక్షిణీయనియు, మరికొందరు స్నానమాత్రముతోనే శుద్ధియనియు, మరికొందరు ఒక పగలు ఒక రాత్రి పట్టదగినదనియు నభిప్రాయములు కలవు. ఇందు త్రిరాత్రానంతరము దశాహములోపుగా తెలిసిన ఒక పగలు ఒక రాత్రి అను అభిప్రాయమే యుక్తమని దోచుచున్నది. దీనికి వారి వారి సాంప్రదాయము ప్రధానము. దశాహానంతరము తెలిసిన స్నానమాత్రముచేతనే శుద్ధియగును.

ఏకజాతీయములగు అనేకాశౌచములు కలియుటలో నేది మొదట యుత్పన్నమయినదో దానితోనే అంతమగును. తరువాత ఉత్పన్నమయినది మొదట విన్నను మొదట ఉత్పన్నమయినది. తరువాత విన్నను మొదట ఉత్పన్నమయిన దానితోనే శుద్ధియగును. మొదట ఉత్పన్నమయిన దశరాత్ర మృతాశౌచములో పిమ్మట ఉత్పన్నమయిన త్రిరాత్ర మృతాశౌచము శుద్ధియగును గాని త్రిరాత్రమృతాశౌచములో దశరాత్రమృతాశౌచము శుద్ధికాదు. మొదట ఉత్పన్నమయిన దశరాత్ర మృతాశౌచము పట్టుచుండ ఉత్పన్నమయిన జాతాశౌచము విన్నను దశరాత్రమృతాశౌచముతోనే శుద్ధియగును. ప్రథమముగా నుత్పన్నమయిన జాతాశౌచమున పిమ్మట ఉత్పన్నమయిన త్రిరాత్రమృతాశౌచమును శుద్ధిచేసికొని శేష జాతాశౌచమును పట్టవలెను. ప్రథమమున నుత్పన్నమయిన త్రిరాత్రమృతాశౌచకాలమున తరువాత ఉత్పన్నమయిన జాతాశౌచము సంభవించిన మృతాశౌచమును శుద్ధిచేసికొని శేష జాతాశౌచమును పట్టవలెను.

పక్షిణి పట్టదగినవారు: పినతల్లులు, పెదతల్లులు, మేనమామ భార్యలు, వీరి స్త్రీ పురుష సంతానము, మాతాపితామహులు, పెద్దతండ్రి, పినతండ్రి వీరి పురుష సంతానము, అన్నదమ్ములు, వారి స్త్రీ పురుష సంతానము వివాహమయిన కుమార్తెలు, అల్లుండ్రు, కూతురు, స్త్రీ పురుష సంతానము, సవతి తల్లి సోదరులకు, సాపత్ని సోదర సోదరీలకును, పురుషులకు అక్కాచెల్లెండ్ర భర్తలు, భార్య సోదరులు, అత్తమామలు.

పక్షిణి పట్టదగనివారు: వివాహమయిన స్త్రీలకు పెదతండ్రి, పినతండ్రి భార్యలు, భర్త సోదరుని కుమార్తెలు, అక్కాచెల్లెండ్ర భర్తలు, మేనమామ కూతురు కాని సోదరుని భార్య.

బ్రాహ్మణులకు 10 దినములు, క్షత్రియులకు 12 దినములు, వైశ్యులకు 15 దినములు, శూద్రులకు 30 దినములని అన్ని ధర్మశాస్త్రముల యందు అశౌచము చెప్పబడియున్నది.

కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ - సూర్యదశ సం. 6 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
సూర్యుడు	03	18	సూ	00	05	24	చం	00	15	00	కు	00	07	21	రా	01	18	36	గు	01	08	24	శని	01	24	09	బు	01	13	21	కే	00	07	21	శు	02	00	00
చంద్రుడు	06	00	చం	00	09	00	కు	00	10	30	రా	00	18	54	గు	01	13	12	శ	0	1	15	36	బు	01	18	27	కే	00	17	51	శు	00	21	00	సూ	00	18	00
కుజుడు	04	06	కు	00	16	18	రా	00	27	00	గు	00	16	48	శ	01	21	18	బు	01	10	48	కే	01	19	57	శు	01	21	00	సూ	00	06	18	చం	01	00	00
రాహువు	10	24	రా	00	16	12	గు	00	24	00	శ	00	19	57	బు	01	15	54	కే	00	16	48	శు	01	27	00	సూ	00	15	18	చం	00	10	30	కు	00	21	00
గురుడు	09	18	గు	00	14	24	శ	00	28	30	బు	00	17	51	కే	00	18	54	శు	01	18	00	సూ	00	17	06	చం	00	25	30	కు	00	07	21	రా	01	24	00
శని	11	12	శ	00	17	06	బు	00	25	30	కే	00	07	21	శు	01	24	00	సూ	00	14	24	చం	00	28	30	కు	00	17	51	రా	00	18	54	గు	01	18	00
బుధుడు	10	06	బు	00	15	18	కే	00	10	30	శు	00	21	00	సూ	00	16	12	చం	00	24	00	కు	00	19	57	రా	01	15	54	గు	00	16	48	శ	01	27	00
కేతువు	04	06	కే	00	06	18	శు	01	00	00	సూ	01	06	18	చం	00	27	00	కు	00	16	48	రా	01	21	18	గు	01	10	48	శ	00	19	57	బు	01	21	00
శుక్రుడు	12	00	శు	00	18	00	సూ	00	09	00	చం	00	10	30	కు	00	18	54	రా	01	13	12	గు	00	15	36	శ	01	18	27	బు	00	17	51	కే	00	21	00
మొ.సం.	06	00		03	18	00		06	00	00		04	06	00		10	24	00		09	18	00		11	12	00		10	06	00		04	06	00		12	00	00

రోహిణి, హస్త, శ్రవణం - చంద్రదశ సం. 10 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
చంద్రుడు	10	00	చం	00	25	00	కు	00	12	05	రా	02	21	00	గు	02	04	00	శ	03	00	15	బు	02	12	15	కే	00	12	15	శు	03	10	00	సూ	00	09	00
కుజుడు	07	00	కు	00	17	30	రా	01	01	30	గు	02	12	00	శ	02	16	00	బు	02	20	45	కే	00	29	45	శు	01	05	00	సూ	01	00	00	చం	00	15	00
రాహువు	18	00	రా	01	15	00	గు	00	28	00	శ	02	25	30	బు	02	08	00	కే	01	03	15	శు	02	25	00	సూ	00	10	30	చం	01	20	00	కు	00	10	30
గురుడు	16	00	గు	01	10	00	శ	01	03	15	బు	02	16	30	కే	00	28	00	శు	03	05	00	సూ	00	25	30	చం	00	17	30	కు	01	05	00	రా	00	27	00
శని	19	00	శ	01	17	30	బు	00	29	45	కే	01	01	30	శు	02	20	00	సూ	0	0	28	30	చం	01	12	30	కు	00	12	15	రా	03	00	00	గు	00	24	00
బుధుడు	17	00	బు	10	12	30	కే	00	12	15	శు	03	00	00	సూ	00	24	00	చం	01	17	30	కు	00	29	45	రా	01	01	30	గు	02	20	00	శ	00	28	30
కేతువు	07	00	కే	00	17	30	శు	01	05	00	సూ	00	27	00	చం	01	10	00	కు	01	13	15	రా	02	16	30	గు	00	28	00	శ	03	05	00	బు	00	25	30
శుక్రుడు	20	00	శు	01	20	00	సూ	00	10	30	చం	01	15	00	కు	00	28	00	రా	02	25	30	గు	02	08	00	శ	01	03	15	బు	02	25	00	కే	00	10	30
సూర్యుడు	06	00	సూ	00	15	00	చం	00	17	30	కు	01	01	30	రా	02	12	00	గు	02	16	00	శ	02	20	45	బు	00	29	45	కే	01	05	00	శు	01	00	00
మొ.సం.	10	00		10	00	00		07	00	00		18	00	00		16	00	00		19	00	00		17	00	00		07	00	00		20	00	00		06	00	00

మృగశిర, చిత్త, ధనిష్ఠ - కుజదశ సం. 7 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
కుజుడు	04	27	కు	00	08	34½	రా	01	26	42	గు	01	14	48	శ	02	03	10½	బు	01	20	34½	కే	00	08	34½	శు	02	10	00	సూ	00	06	18	చం	00	17	30
రాహువు	12	18	రా	00	22	03	గు	01	20	24	శ	01	23	12	బు	01	26	31½	కే	00	20	49½	శు	00	24	30	సూ	00	21	00	చం	00	10	30	కు	00	12	15
గురుడు	11	06	గు	00	19	36	శ	01	29	51	బు	01	17	36	కే	00	23	16½	శు	01	29	30	సూ	00	07	21	చం	01	05	00	కు	00	07	21	రా	01	01	30
శని	13	09	శ	00	23	16½	బు	01	23	33	కే	00	19	36	శు	02	06	30	సూ	00	17	51	చం	00	12	15	కు	00	24	30	రా	00	18	54	గు	00	28	00
బుధుడు	11	27	బు	00	20	49½	కే	00	22	03	శు	01	26	00	సూ	00	19	57	చం	00	29	45	కు	00	08	34½	రా	02	03	00	గు	00	16	48	శ	01	03	15
కేతువు	04	27	కే	00	08	34½	శు	02	03	00	సూ	00	16	48	చం	01	03	15	కు	00	20	49½	రా	00	22	03	గు	01	26	00	శ	00	19	57	బు	00	29	45
శుక్రుడు	14	00	శు	00	24	30	సూ	00	18	54	చం	00	28	00	కు	00	23	16½	రా	01	23	33	గు	00	19	36	శ	02	06	30	బు	00	17	51	కే	00	12	15
సూర్యుడు	04	06	సూ	00	07	21	చం	01	01	30	కు	00	19	36	రా	01	29	51	గు	01	17	36	శ	00	23	16½	బు	01	29	30	కే	00	07	21	శు	01	05	00
చంద్రుడు	07	00	చం	00	12	15	కు	00	22	03	రా	01	20	24	గు	01	23	12	శ	01	26	31½	బు	00	20	49½	కే	01	24	30	శు	00	21	00	సూ	00	10	30
మొ.సం.	07	00		04	27	00		12	18	00		11	06	00		13	09	00		11	27	00		04	27	00		14	00	00		04	06	00		07	00	00

ఆర్ద్ర, స్వాతి, శతభిషం - రాహుదశ సం. 18 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
రాహువు	32-12	రా	04-25-48	గు	03-25-12	శ	05-12-27	బు	04-10-03	కే	00-22-03	శు	06-00-00	సూ	00-16-12	చం	01-15-00	కు	00-22-03
గురుడు	28-24	గు	04-09-36	శ	04-16-48	బు	04-25-21	కే	01-23-33	శు	02-03-00	సూ	01-24-00	చం	00-27-00	కు	01-01-30	రా	01-26-42
శని	34-06	శ	05-03-54	బు	04-02-24	కే	01-29-51	శు	05-03-00	సూ	00-18-54	చం	03-00-00	కు	00-18-54	రా	02-21-00	గు	01-20-24
బుధుడు	30-18	బు	04-17-42	కే	01-20-00	శు	05-21-00	సూ	01-15-54	చం	01-01-30	కు	02-03-00	రా	01-18-36	గు	02-12-00	శ	01-29-51
కేతువు	12-18	కే	01-26-42	శు	04-24-00	సూ	01-21-18	చం	02-16-30	కు	00-22-03	రా	05-12-00	గు	01-13-12	శ	02-25-30	బు	01-23-33
శుక్రుడు	36-00	శు	05-12-00	సూ	01-13-12	చం	02-25-30	కు	01-23-33	రా	01-26-42	గు	04-24-00	శ	01-21-18	బు	02-06-30	కే	00-22-03
సూర్యుడు	10-24	సూ	01-18-36	చం	02-12-00	కు	01-29-51	రా	04-17-42	గు	01-20-24	శ	05-21-00	బు	01-15-54	కే	01-01-30	శు	02-03-00
చంద్రుడు	18-00	చం	02-21-00	కు	01-20-24	రా	05-03-54	గు	04-02-24	శ	01-29-51	బు	05-03-00	కే	00-18-51	శు	03-00-00	సూ	00-18-54
కుజుడు	12-28	కు	01-26-42	రా	04-09-36	గు	04-16-48	శ	04-25-21	బు	01-23-33	కే	02-03-00	శు	01-24-00	సూ	00-27-00	చం	01-01-20
మొ.సం.	18-00		32-12-00		28-24-00		34-06-00		30-18-00		12-18-00		36-00-00		10-24-00		18-00-00		12-18-00

పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర - గురుదశ సం. 16 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		గురుడు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
గురుడు	25-18	గు	03-12-24	శ	04-24-24	బు	03-25-36	కే	00-19-36	శు	05-10-00	సూ	00-14-24	చం	00-10-00	కు	00-19-36	రా	04-09-36
శని	30-12	శ	04-01-36	బు	04-09-12	కే	01-17-36	శు	01-26-00	సూ	01-18-00	చం	00-24-00	కు	00-28-00	రా	01-20-24	గు	03-25-12
బుధుడు	27-06	బు	03-18-48	కే	01-23-12	శు	04-16-00	సూ	00-16-48	చం	02-20-00	కు	00-16-48	రా	02-12-00	గు	01-14-48	శ	04-16-48
కేతువు	11-06	కే	01-14-48	శు	05-02-00	సూ	01-10-48	చం	00-28-00	కు	01-26-00	రా	01-13-12	గు	02-04-00	శ	01-23-12	బు	04-02-24
శుక్రుడు	32-00	శు	04-08-00	సూ	01-15-36	చం	02-08-00	కు	00-19-36	రా	04-24-00	గు	01-08-24	శ	02-16-00	బు	01-17-36	కే	01-20-24
సూర్యుడు	09-18	సూ	01-08-24	చం	02-16-00	కు	01-17-36	రా	01-20-24	గు	04-08-00	శ	01-15-36	బు	02-08-00	కే	00-19-36	శు	04-24-00
చంద్రుడు	16-00	చం	02-04-00	కు	01-23-12	రా	04-02-24	గు	01-14-48	శ	05-02-00	బు	01-10-48	కే	00-28-00	శు	01-26-00	సూ	01-13-12
కుజుడు	11-06	కు	01-14-48	రా	04-16-48	గు	03-18-48	శ	01-23-12	బు	04-16-00	కే	00-16-48	శు	02-20-00	సూ	00-16-48	చం	02-12-00
రాహువు	28-24	రా	03-25-12	గు	04-01-36	శ	04-09-12	బు	01-17-36	కే	01-26-00	శు	01-18-00	సూ	00-24-00	చం	00-28-00	కు	01-20-24
మొ.సం.	16-00		25-18-00		30-12-00		27-06-00		11-06-00		32-00-00		09-18-00		16-00-00		11-06-00		28-24-00

పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర - శనిదశ సం. 19 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు	
	నెల	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ	ది	ఘ
శని	36-03	శ	05-21-28½	బు	04-17-16½	కే	00-28-16½	శు	06-10-00	సూ	00-17-06	చం	01-17-30	కు	00-23-16½	రా	05-03-54	గు	04-01-36
బుధుడు	32-09	బు	05-03-25½	కే	01-26-31½	శు	02-06-30	సూ	01-27-00	చం	00-28-30	కు	01-03-15	రా	01-29-51	గు	04-16-48	శ	04-24-24
కేతువు	13-09	కే	02-03-10½	శు	05-11-30	సూ	00-19-57	చం	03-05-00	కు	00-19-57	రా	02-25-30	గు	01-23-12	శ	05-12-27	బు	04-09-12
శుక్రుడు	38-00	శు	06-00-30	సూ	01-18-27	చం	01-03-15	కు	02-06-30	రా	01-21-18	గు	02-16-00	శ	02-03-10½	బు	04-25-21	కే	01-23-12
సూర్యుడు	11-12	సూ	01-24-09	చం	02-20-45	కు	00-28-16½	రా	05-21-00	గు	01-15-36	శ	03-00-15	బు	01-26-31½	కే	01-29-51	శు	05-02-00
చంద్రుడు	19-00	చం	03-00-15	కు	01-26-31½	రా	01-29-51	గు	05-02-00	శ	01-24-09	బు	02-20-45	కే	00-23-16½	శు	05-21-00	సూ	01-15-36
కుజుడు	13-09	కు	02-03-10½	రా	04-25-21	గు	01-23-12	శ	06-00-30	బు	01-18-27	కే	01-03-15	శు	02-06-30	సూ	01-21-18	చం	02-16-00
రాహువు	34-06	రా	05-12-27	గు	04-09-12	శ	02-03-10½	బు	05-11-30	కే	00-19-57	శు	03-05-00	సూ	00-19-57	చం	02-25-30	కు	01-23-12
గురుడు	30-12	గు	04-24-24	శ	05-03-25½	బు	01-26-31½	కే	02-06-30	శు	01-27-00	సూ	00-28-30	చం	01-03-15	కు	01-29-51	రా	04-16-48
మొ.సం.	19-00		36-03-00		32-09-00		13-09-00		38-00-00		11-12-00		19-00-00		13-09-00		34-06-00		30-12-00

ఆశ్రేష, జ్యేష్ఠ, రేవతి - బుధదశ సం. 17 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని	
	నెల	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ
బుధుడు	28-27	బు	04-02-49½	కే	00-20-49½	శు	05-20-00	సూ	00-15-18	చం	01-12-30	కు	00-20-49½	రా	04-17-42	గు	03-18-48	శ	05-03-25½
కేతువు	11-27	కే	01-20-34½	శు	01-29-30	సూ	01-21-00	చం	00-25-30	కు	00-29-45	రా	01-23-33	గు	04-02-24	శ	04-00-12	బు	04-17-16½
శుక్రుడు	34-00	శు	04-24-30	సూ	00-17-51	చం	02-25-00	కు	01-17-51	రా	02-16-30	గు	01-17-36	శ	04-25-21	బు	03-25-36	కే	01-26-31½
సూర్యుడు	10-06	సూ	01-13-21	చం	00-29-45	కు	01-29-30	రా	01-15-54	గు	02-08-00	శ	01-26-31½	బు	04-10-03	కే	01-17-36	శు	05-11-30
చంద్రుడు	17-00	చం	02-12-15	కు	00-20-49½	రా	05-03-00	గు	01-10-48	శ	02-20-45	బు	01-20-34½	కే	01-23-33	శు	04-16-00	సూ	01-18-27
కుజుడు	11-27	కు	01-20-34½	రా	01-23-33	గు	04-16-00	శ	01-18-27	బు	02-12-15	కే	00-20-49½	శు	05-03-00	సూ	01-10-48	చం	02-20-45
రాహువు	30-18	రా	04-10-03	గు	01-17-36	శ	05-11-30	బు	01-13-21	కే	00-29-45	శు	01-29-30	సూ	01-15-54	చం	02-08-00	కు	01-26-31½
గురుడు	27-06	గు	03-25-36	శ	01-26-31½	బు	04-24-30	కే	00-17-51	శు	02-25-00	సూ	00-17-51	చం	02-16-30	కు	01-17-36	రా	04-25-21
శని	32-09	శ	04-17-16½	బు	01-20-34½	కే	01-29-30	శు	01-21-00	సూ	00-25-30	చం	00-29-45	కు	01-23-33	రా	04-02-24	గు	04-09-12
మొ.సం.	17-00		28-27-00		11-27-00		34-00-00		10-06-00		17-00-00		11-27-00		30-18-00		27-06-00		32-09-00

అశ్విని, మఘ, మూల - కేతుదశ సం. 7 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు	
	నెల	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ
కేతువు	04-27	కే	00-08-34½	శు	02-10-00	సూ	05-06-18	చం	00-17-30	కు	00-08-34½	రా	01-26-42	గు	01-14-48	శ	02-03-10½	బు	01-20-34½
శుక్రుడు	14-00	శు	00-24-30	సూ	00-21-00	చం	00-10-30	కు	00-12-15	రా	00-22-03	గు	01-20-24	శ	01-23-12	బు	01-26-31½	కే	00-20-49½
సూర్యుడు	04-06	సూ	00-07-21	చం	01-05-00	కు	00-07-21	రా	01-01-30	గు	00-19-36	శ	01-29-51	బు	01-17-36	కే	00-23-16½	శు	01-29-30
చంద్రుడు	07-00	చం	00-12-15	కు	00-24-30	రా	00-18-54	గు	00-28-00	శ	00-23-16½	బు	01-23-33	కే	00-19-36	శు	02-06-30	సూ	00-17-51
కుజుడు	04-27	కు	00-08-34½	రా	02-03-00	గు	00-16-48	శ	01-03-15	బు	00-20-48½	కే	00-22-03	శు	01-26-00	సూ	00-19-57	చం	00-20-45
రాహువు	12-18	రా	00-22-03	గు	01-26-00	శ	00-19-57	బు	00-29-45	కే	00-08-34½	శు	02-03-00	సూ	01-16-48	చం	01-03-15	కు	00-29-49½
గురుడు	11-06	గు	00-19-36	శ	02-06-30	బు	00-17-51	కే	00-12-15	శు	00-24-30	సూ	00-18-54	చం	00-28-00	కు	00-23-16½	రా	01-23-33
శని	13-09	శ	00-23-16½	బు	01-29-30	కే	00-07-21	శు	01-05-00	సూ	00-07-21	చం	01-01-30	కు	00-19-36	రా	01-29-51	గు	01-17-36
బుధుడు	11-27	బు	00-20-49½	కే	00-24-30	శు	00-21-00	సూ	00-10-30	చం	00-12-15	కు	00-22-03	రా	01-20-24	గు	02-06-00	శ	01-26-31½
మొ.సం.	07-00		04-27-00		14-00-00		04-06-00		07-00-00		04-27-00		12-18-00		11-06-00		13-09-00		11-27-00

భరణి, పుబ్బ, పూర్వాషాఢ - శుక్రదశ సం. 20 - భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు	
	నెల	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ	ది	నెల ది ఘ
శుక్రుడు	40-00	శు	06-20-00	సూ	00-18-00	చం	01-20-00	కు	00-24-30	రా	05-12-00	గు	04-08-00	శ	06-00-30	బు	04-24-30	కే	00-24-30
సూర్యుడు	12-00	సూ	02-00-00	చం	01-00-00	కు	01-05-00	రా	02-03-00	గు	04-24-00	శ	05-02-00	బు	05-11-30	కే	01-29-30	శు	02-10-00
చంద్రుడు	20-00	చం	03-10-00	కు	00-21-00	రా	03-00-00	గు	01-26-00	శ	05-21-00	బు	04-16-00	కే	02-06-30	శు	05-20-00	సూ	00-21-00
కుజుడు	14-00	కు	02-10-00	రా	01-24-00	గు	02-20-00	శ	02-06-30	బు	05-03-00	కే	01-26-00	శు	06-10-00	సూ	01-21-00	చం	01-05-00
రాహువు	36-00	రా	06-00-00	గు	01-18-00	శ	03-05-00	బు	01-29-30	కే	02-03-00	శు	05-10-00	సూ	01-27-00	చం	02-25-00	కు	00-24-30
గురుడు	32-00	గు	05-10-00	శ	01-27-00	బు	02-25-00	కే	01-24-30	శు	06-00-00	సూ	01-18-00	చం	03-05-00	కు	01-29-30	రా	02-03-00
శని	38-00	శ	06-10-00	బు	01-21-00	కే	01-05-00	శు	02-10-00	సూ	01-24-00	చం	02-20-00	కు	02-06-30	రా	05-03-00	గు	01-26-00
బుధుడు	34-00	బు	05-20-00	కే	00-21-00	శు	03-10-00	సూ	00-21-00	చం	03-00-00	కు	01-26-00	రా	05-21-00	గు	04-16-00	శ	02-06-30
కేతువు	14-00	కే	02-10-00	శు	02-00-00	సూ	01-00-00	చం	01-05-00	కు	02-03-00	రా	04-24-00	గు	05-02-00	శ	05-11-30	బు	01-29-30
మొ.సం.	20-00		40-00-00		12-00-00		20-00-00		14-00-00		36-0000		32-00-00		38-00-00		34-00-00		14-00-00

నవగ్రహములు ద్వాదశ స్థానములందు నుండునపుడిచ్చెడి గోచార ఫలములు

	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని	రాహువు	కేతువు
1.	స్థానచలనము	పౌజన్యము	ఖేదము	బంధము	గమనము	ఆరోగ్యము	అసత్	భయము	భయము
2.	భయము	వ్యయము	వ్యయము	లాభము	ధనలాభము	భాగ్యము	హాని	కలహము	విరోధము
3.	సంపద	లాభము	లాభము	వ్యయము	ఆపద	సౌఖ్యము	సంపద	సుఖము	సుఖము
4.	మానభంగము	రోగము	శత్రుపీడ	శత్రుభయము	నాశనము	సుఖము	కుక్షిరోగము	మానహాని	మానహాని
5.	భయము	కార్యనాశనం	రిపుభయము	దారిద్ర్యము	సంపద	పుత్రలాభము	పీడ	ధనవ్యయం	ధనవ్యయం
6.	శత్రుక్షయము	ధనము	ధనలాభము	భూషణము	క్లేశము	మానహాని	ఐశ్వర్యము	సుఖము	సుఖము
7.	దేహపీడ	లాభము	కలహము	వ్యసనము	ఆరోగ్యము	క్లేశము	రాజదండము	భయము	భయము
8.	వ్యాధి	వ్యయము	భయము	సంతోషము	హాని	భయము	దుఃఖము	మృత్యువు	హాని
9.	భయము	వ్యాకులత	వ్యయము	దుఃఖము	ధనప్రాప్తి	ధనలాభము	వ్యాధి	సంతాపం	కలహము
10.	లాభము	లాభము	చలనము	శుభము	హాని	హాని	జాడ్యము	కలహము	కలహము
11.	ఆరోగ్యము	సుఖము	లాభము	శుభము	సంతోషము	సౌఖ్యము	లాభము	లాభము	ధనలాభము
12.	వ్యయము	దుఃఖము	వ్యాధి	వ్యయము	పీడ	లాభము	క్లేశము	హాని	హాని

శుభ కర్మలయందు విడువదగిన మహాదోషములు: దుష్ట తిథి వార నక్షత్రయోగ కరణములు (విష్కం, అతిగం, శూల, గండ, వ్యా, వజ్ర, వ్యతి, పరి, వైధృ, దుష్టయోగములు, విష్టి, శకుని, చతు, నాగ, కింస్తు దుష్టకరణములు, సంక్రాంతి, అయన దినములు, పాపాక్రాంత దుష్టలగ్నములు, అష్టమ కుజుడు, షష్ఠ శుక్రుడు, పాపగ్రహ కర్తరి, జన్మలగ్న చంద్ర లగ్నములకు అష్టమ లగ్నము, షష్ఠాష్ఠ ద్వాదశముల చంద్రుడు, సగ్రహ చంద్రుడు, వేదక్రాంతలు, గ్రహణ తిథి నక్షత్రము, వర్జ్య దుర్ముహూర్తములు, తిథి - నక్షత్ర లగ్న సంధులు మహాపాతలు - ఇవి విడువదగినవి.

అమృతాది యోగములు

	అశ్వి	భ	కృ	రో	మృ	ఆర్ద్ర	పున	పు	ఆశ్లే	మ	పుబ్బ	ఉప	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
ఆది	సి	ప్రఖ	అసి	సి	సి	సి	సి	సి	సి	మ	సి	అ	అసి	సి	సి	ఉ	మ	మ	అ	సి	అ	అ	సి	సి	సి	అ	అ
సోమ	సి	సి	మ	అసి	సి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	ప్రఖ	సి	మ	సి	సి	సి	ఉ	మ	అ	సి	సి	మ	సి	సి
మంగళ	అసి	సి	సి	మ	సి	మ	సి	సి	సి	సి	సి	అ	సి	మ	సి	మ	అసి	ఉ	అ	సి	ప్రఖ	అ	సి	మ	మ	అ	సి
బుధ	మ	సి	అ	సి	సి	సి	సి	సి	సి	అ	అ	మ	సి	సి	సి	అసి	సి	మ	అ	అ	సి	ప్రఖ	అసి	అ	సి	ఉ	ఉ
గురు	అ	సి	మ	ఉ	మ	మ	అ	అసి	సి	అ	సి	మ	సి	సి	అ	సి	సి	ప్రఖ	సి	సి	సి	సి	సి	మ	సి	సి	సి
శుక్ర	అ	సి	సి	సి	సి	మ	సి	సి	మ	మ	సి	సి	అ	సి	సి	సి	సి	మ	అ	ప్రఖ	సి	మ	సి	సి	సి	సి	ఉ
శని	సి	సి	అ	అ	సి	సి	సి	సి	మ	అ	సి	ఉ	మ	మ	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	అ	మ	మ	ప్రఖ

అ - అమృతయోగము, సి - సిద్ధయోగము, అసి - అమృత సిద్ధయోగము, ఉ - ఉత్పాతయోగము, మ - మరణ యోగము, ప్రఖ - ప్రబలారిష్టయోగము.

బల్లిపాటుకు ఫలములు

శిరస్సు-కలహము, ముఖము-బంధు దర్శనము, కనుబొమ్మల నడుమ-రాజానుగ్రహము, పై పెదవి-ధనవ్యయము, క్రింది పెదవి-ధనలాభము, ముక్కు-చివర-రోగము, కుడిచెవి-దీర్ఘాయువు, ఎడమ చెవి-వర్తక లాభము, నేత్రము-ఖైదు, గడ్డము-రాజదండనము, నోరు-భయము, కంఠము-శత్రు హాని, కుడిభుజము -ఆరోగ్యము, ఎడమ భుజము-స్త్రీ సంగమము, కుడి ముంజేయి-కీర్తి ఎడమ ముంజేయి-రోగము, స్తనయుగ్మము-దోషము, ఉదరము-ధాన్య లాభము, రొమ్ము, నాభి-ధనలాభము, ప్రక్కలు-సుఖము, పాదము-ప్రయాణము, వీపు -శుభము, గోళ్ళు-ధనవ్యయము, లింగము-దారిద్ర్యము, జుట్టుకొన- మృత్యువు. ఈ ప్రదేశముల యందు తొండ ప్రాకినను ఫలమిట్లేయని తెలియునది. పురుషునకు కుడిభాగము ఫలము. స్త్రీకి ఎడమ భాగమునందగును.

కాకి శకునము

ఒక కాకి తీర్చిన యెడల మంచిది. రెండు కాకకులు తీర్చిన శుభఫలము. మూడు కాకులు తీర్చిన రాజ్యలాభము, తీర్చి కట్టిన యెడల కట్టము, తీర్చక కట్టిన యెడల దైన్యమును కలుగును. పలుమారులు కట్టిన, తీర్చిన కార్యసిద్ధియగును. దూరము నుండి తీర్చెనేని ఆలస్యముగ కార్యసిద్ధి యగును. సమీపము నుండి తీర్చెనేని మేలుగలుగును. ఊరి నుండిగాని, యింటి నుండిగాని బయలు వెడలునప్పుడు కాకి తీర్చెనేని మేలు గలుగును. ఊరి ముందరగాని యింటి ముందర గాని ప్రవేశించునపుడు కట్టెనేని మేలు కలుగును. కాకి శకునమును గూర్చి మార్గమధ్యమందు విచారింపనక్కరలేదు. ఊరి ముందరను ఇంటి ముందరను మాత్రమే కాకి శకునమును గూర్చి పరీక్షించవలయును. కాకులు మైథునమును చేయునప్పుడు రక్తమువలె ఎర్రగ కనబడినయెడల 10 మాసములలో మరణము గలుగును. తద్దోష పరిహారార్థము శాంతి చేసికొనవలయును. కాకి ఎడమ నుండి కుడివైపునకు వెడలిన తీర్చినట్లు కుడి నుండి ఎడమవైపుకు వెళ్లిన కట్టినట్లు భావించాలి.

స్త్రీకి నుడి వలన కలుగు శుభాశుభము

నుదురు మీద నుడి యుండిన పరగృహమున చాకిరి చేయును. కంఠము నందు నుడియుండిన నిస్సంతురాలు, ముఖమునందు నుడియుండిన వితంతువగును. గడ్డమునందు, మీసమునందును, భుజముల యందును, చెవులయందును వెంట్రుకలు లేకుండిన స్త్రీ సర్వసౌఖ్యములనుభవించును.

అధోముఖ నక్షత్రములు

భరణి-కృత్తిక-మఘ-విశాఖ-పూర్వాత్రయము-ఆశ్లేష-మూల-వాపీ కూపతటాకాదులకు శుభము.

తిర్యఙ్ముఖ నక్షత్రములు

అశ్విని-పునర్వసు - హస్త - చిత్త - స్వాతి - అనూరాధ - జ్యేష్ఠ - రేవతులు - స్తంభ ప్రతిష్టాదులకు శుభము.

గ్రహ దినాధిపతులు, అంకెలు - తారలు

జన్మ (లేక) నామ నక్షత్రములు	పంచాంగం లోని నక్షత్రము	అశ్విని మఘ మూల	భరణి పూఫ పూషా	కృత్తిక ఉఫ ఉషా	రోహిణి హస్త శ్రవ	మృగశిర చిత్త ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతతా	పునర్వసు విశాఖ పూభా	పుష్యమి అనూ ఉభా	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
అశ్విని - మఘ	మూ	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 4	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
భరణి - పూఫ	పూషా	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8
కృత్తిక - ఉఫ	ఉషా	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7
రోహిణి - హస్త	శ్రవణ	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
మృగశిర - చిత్త	ధనిష్ఠ	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
ఆర్ద్ర - స్వాతి	శతత	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పునర్వ - విశాఖ	పూభా	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్యమి - అనూరా	ఉభా	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్లేష - జ్యేష్ఠ	రేవ	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

గౌరీ పంచాంగము కాలము - 1 కి

ఘడియలు 3-45 గంటల 1 నిమిషములు 30

పగటి ముహూర్తములు

	ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
2	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
5	సుఖం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
6	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
7	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
8	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు

	ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	విషం
4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
6	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

ఆర్ద్ర	ఆశ్రే	ఉత్త	స్వా	జ్యే	ఉషా	శత	రే	కృ
పున	మ	హ	విశా	మూ	శ్ర	పూభా	ఆ	రో
వు	వు	చి	అనూ	పూషా	ధ	ఉభా	భ	మృ

ఇది జ్వర విషయమైన చక్రము. జ్వరమున రవి, చంద్ర జన్మ నక్షత్రములు ఏక రేఖ యందుండిన రోగి జీవింపడు.

ఆనందాది యోగములు

ఆ	సో	మం	బు	గు	శు	శ	ఫలితములు
ఆ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శత	ఆనందయోగము 15 దినములలో కార్యసిద్ధి
భ	ఆ	మ	చి	జ్యే	ఆ	పూ	కాలదండయోగము 27 దినములలో కార్యసిద్ధి. అపశకునం
కృ	పున	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయోగము 15 ది వరకు పనికాదు. సొమ్ము నష్టం
రో	పు	ఉ	వి	పూషా	ధ	రే	ధాత్రీయో 15 ది. లో కార్యమగును. నీళ్లకుండలు కనబడును.
మృ	ఆ	హ	అనూ	ఉషా	శత	ఆ	సౌమ్యయోగము 16 ది. లో కార్యమగును. సర్వసౌఖ్యము.
ఆ	మ	చి	జ్యే	ఆ	పూ	భ	ద్వాంక్షయోగం కార్యహాని దుఃఖప్రాప్తి.
పు	పూ.ఫ	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము 27 ది. లో కార్యసిద్ధి. వేశ్యాగమనము
పుష్య	ఉ.ఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము లాభము.
ఆ	హ	అనూ	ఉషా	శ	ఆ	మృ	వజ్రయోగము, కార్యనాశనం చచ్చిన జంతువులు కన్పించును.
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆర్ద్ర	ముద్గరయోగము కలహము దుష్ట శకునము.
పు	స్వా	మూ	శ్ర	ఉ.భా	కృ	పున	ఛత్రయోగము 27 ది. లో స్త్రీ లాభము. కమల దర్శనము
ఉ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రయోగము 27 ది. లో తీర్థదర్శనము సన్మిత్రలాభము
హ	అ	ఉ	శ	ఆ	మృ	ఆశ్రే	మానసయోగము, కార్యలాభము
చి	జ్యే	ఆ	పూ	భ	ఆ	మ	పద్మయోగము, 15 దినములలో ఐశ్వర్య ప్రదము.
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	పూ.ఫ	లంబయోగము కార్య విలంబము అపశకునము
వి	పూ	ధ	రే	రో	పు	ఉ.ఫ	ఉత్పాతయోగము ద్రవ్యనాశనం అవమానం
అనూ	ఉషా	శ	ఆ	మృ	ఆ	హ	మృత్యుయోగము హాని, నర్పదర్శనము
జ్యే	ఆ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	కాలయోగము అవమానము వృద్ధ బ్రాహ్మణ దర్శనము
మూ	శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	సిద్ధయోగము 14 ది. లో పనియగును. సువాసినీ దర్శనము
పూ.షా	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము 14 దినములలో పనియగును.
ఉ.షా	శ	అ	మృ	ఆశ్రే	హ	అనూ	అమృతయోగము కార్యసిద్ధి వస్త్రలాభము
ఆ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	ముసలయోగము దుఃఖము
శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	మూ	గదాయోగము చెరుపు కలుగును.
ధ	రే	రో	పు	ఉ	వి	పూ	మాతంగయోగము ఆశ్వలాభము బ్రాహ్మణ దర్శనము
శత	ఆ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉ.షా	రాక్షసయోగము చెడ్డది మిత్ర కలహము
పూ.భా	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	ఆ	చరయోగము దుర్వాక్య శ్రవణము
ఉ.భా	కృ	పున	పు	స్వా	మూ	శ్ర	స్థిరయోగము శుభాశుభ మిశ్రమము కత్తి కనిపించును
రే	రో	పుష్య	ఉ	వి	పూ	ధ	వర్ధమానయోగము శివాదర్శనము ఉత్తమము

రాహు, గుళిక కాలము, యమగండములు

సూర్యోదయము 6 గంటలకు అయ్యే దినములకు

వారము	రాహుకాలము మొదలు	రాహుకాలము వరకు	గుళిక కాలము మొదలు	గుళిక కాలము వరకు	యమగండము మొదలు	యమగండము వరకు
ఆది	4-30	6-00	3-00	4-30	12-00	1-30
సోమ	7-30	9-00	1-30	3-00	10-30	12-00
జయ	3-00	4-30	12-00	1-30	9-00	10-30
బుధ	12-00	1-30	10-30	12-00	7-30	9-00
గురు	1-30	3-00	9-00	10-30	6-00	7-30
శుక్ర	10-30	12-00	7-30	9-00	3-00	4-30
శని	9-00	10-30	6-00	7-30	1-30	3-00

తారాబలము చూచుకొనే క్రమము

జన్మ నక్షత్రము లగాయితు నిత్యనక్షత్రము లెక్కపెట్టి 9 చే భాగించగా మిగిలిన శేషం 1- జన్మతార, 2- సంపత్తార, 3- విపత్తార, 4- క్షేమతార, 5- ప్రత్యక్తార, 6- సాధనతార, 7- నైధవతార,8-మిత్రతార, 9- పరమ మిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2-4-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు మంచివి కావు. కృష్ణ పక్షంలోను , స్త్రీలకును తారాబలము ముఖ్యము. 7వ తార మిక్కిలి దుష్టము.

దినాధిపతులను - అంకెలలోని తారాబలమును తెలిసికొను చక్రము - దిన నక్షత్రము మారగానే దినాధిపతి మారును.

జన్మనక్షత్రము లేక నామనక్షత్రము			అశ్విని మఖ మూల	భరణి పుబ్బ పూ.షాఢ	కృత్తిక ఉత్తర ఉ.షాఢ	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్త ధనిష్ఠ	ఆరుద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనూ ఉ.భాద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
అశ్విని	మఖ	మూల	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
భరణి	పుబ్బ	పూ.షాఢ	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8
కృత్తిక	ఉత్తర	ఉ.షాఢ	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7
రోహిణి	హస్త	శ్రవణం	బుధ 7	చంద్ర8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
మృగశిర	చిత్త	ధనిష్ఠ	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
ఆరుద్ర	స్వాతి	శతభి	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పునర్వసు	విశాఖ	పూ.భా.	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్యమి	అనూ	ఉ.భా.	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

చంద్రబలము చూచుకొనే క్రమము

తన జన్మరాశి లగాయితు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1-3-6-7-10-11 రాసులయందు చంద్రుడుండగా శుభము చేయును. మిగతా రాసుల యందు మంచిదికాదు. విశేషమేమనగా శుక్ల పక్షమున 2-5-9 రాసులయందు, కృష్ణ పక్షమున 4-8-12 రాసులయందు చంద్రుడుండగ తల్లి కుమారుని రక్షించినట్లు చంద్రుడు మనలను రక్షించును. శుక్ల పక్షములోను పురుషులకు చంద్రబలము ముఖ్యము.

దినాధిపతుల ఫలములు

రవి ఫలము : సాహసము - మనోచాంచల్యము - ధనవ్యయము- ఉష్ణము - సంచారము - కార్య విలంబనము - రాజకీయ వ్యవహారములు - నూతన వార్తా శ్రవణము అకాల భోజనము.

చంద్ర ఫలము : నూతల వస్త్రలాభము - ధనలాభము - స్త్రీ సౌఖ్యము - బంధుమిత్ర దర్శనము - గౌరవము - మృష్టాన్న భోజన ప్రాప్తి - గొప్పవారితో పరిచయము - ఉత్సాహము - శుభ వర్తమానము మొదలగునవి.

బుధ ఫలము : క్రయవిక్రయ మూలమున ధనలాభము - శాస్త్ర ప్రసంగము యత్నీకృత కార్యసిద్ధి- సౌఖ్యము - శుభవర్తమానము - విద్వాంసులతో పరిచయము - నూతన విషయములయందు పాల్గొనుట మొదలగునవి.

గురు ఫలము :దైవభక్తి - విద్యాగోష్ఠి - ధనలాభము - బంధుమిత్ర దర్శనం - పరోపకార బుద్ధి -సత్ప్రవర్తన - గౌరవము - అధికారము - యత్నకార్యజయము మొదలగునవి.

శుక్ర ఫలము : స్త్రీ సౌఖ్యము - వాహన ప్రాప్తి - నూతన వస్త్ర ప్రాప్తి -సంగీత సాహిత్య ప్రసంగములలో పాల్గొనుట - బంధుమిత్ర సందర్శనము - వినోదములు - సద్గంధ పఠనము మొదలగునవి.

శని ఫలము : నీచజన సహవాసము - ధనవ్యయము - మలిన వస్త్రధారణ - యత్నకార్య విలంబనము - అనాచారము - త్రిప్పట- మనస్తాపము కలుగును.

రాహు ఫలము : ధనవ్యయము నీచ జనసహవాసము,యత్న కార్య విఘ్నము, వ్యవసాయంచే ధనలాభము - సంచారము- దూరాలోచన ఆకాల భోజనము మొదలగు ఫలితములు జరుగును.

కేతు ఫలము : విచిత్ర వస్తు ప్రాప్తి - పురాణ శ్రవణము - పుణ్యనదీజల స్నానము - చోరభయము - విషజంతు దర్శనము - కార్యవిలంబనము - సజ్జన సహవాసము - నష్ట ధన లాభము మొదలగు ఫలితములు జరుగును.

శుభముహూర్తము (పంచక రహితము) గణన విధానము(

శుభముహూర్తములకు మహోదోషములను విడువవలయును. అయా శుభ కర్మలకై ఇందు చెప్పబడినవియు, తత్కాలమునకున్నవియునగు తిథి (పక్షాదిగ లెక్కింపవలెను) నక్షత్ర, వార, లగ్న, సంఖ్యలను గలిపి 9చే భాగింపనగు శేషము. 1-మృత్యు, 2.-అగ్ని, 4- రాజ, 6-చోర, 8-రోగములను చేయును. 1,2 శేషమగట మిక్కిలి దోషము 3,5,7,9 శేషముగుట శుభము. గత తిథి సంఖ్యను లగ్న సంఖ్యను గలిపి 9చే భాగించుట, మతాంతరము, ధ్రువకమును చేర్చరాదు. తిథి మాసాదిగ లెక్కింటుట శాస్త్రీయముగాదు. కొన్నిట మాసాదిగను వ్యవస్థ లేకపోవుట మిక్కిలి శాస్త్ర విషిద్ధము.

గృహారంభాధిశుభముహూర్తములకు చెప్పబడిన తిథి, వార, నక్షత్ర లగ్న శుద్ధి మున్నగు వానిని తెల్పు చక్రము

విషయము	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
గృహారంభం	౧-౩-౫-౭-౧౧-౧౩-౧౫	సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-రో-మృగ-పున-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్రవ-ధని-శత-రేవ	వృష-మిథు-కన్య-ధను-కుంభ-మీన సింహ-వృశ్చి	అష్టమశుద్ధి-కర్తరి-మీన మిథున-ధనుర్మాసములు నింద్యములు
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సోమ-బుధ గురు-శుక్ర	రోహి-మృద-ఉత్తర-ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర-చిత్త-అనూ-ధని-శత-రేవ (పుష్య)	వృష-మిథు-సింహ కన్య-వృశ్చి-ధను కుంభ-మీన	అష్టమశుద్ధి-కలశచక్ర శుద్ధి-చతుర్థశుద్ధి-వృషభ చక్రశుద్ధి
నిషేకము	౨-౩-౫-౭	సోమ-బుధ గురు-శుక్ర-శని	అశ్వి-రోహి-మృగ-పుష్య-పున ఉత్తరాత్రయం-హస్త-చిత్త-స్వాతి అనూ-మూల-శ్ర-ధ-శత-రే	శుభగ్రహయుత దృష్టములు	సంధ్య-పర్వ-వ్రత-శ్రాద్ధ దినములు నింద్యములు
గర్భాదానం	౨-౩-౫-౭-౧౦-౧౩	ఆది- సోమ-బుధ గురు- శుక్ర	రో-మృ-పున-పు-ఉత్తరాత్రయం హ-చి-స్వా-అనూ-శ్రవ-ధని- శత-ఆర్ద్ర- పూర్వాత్రయం -విశా	శుభగ్రహయుత దృష్టములు	సంధ్య- పర్వ- వ్రత - శ్రాద్ధ దినములు నింద్యములు
పుంసవనం సీమంతము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	ఆది-సోమ-బుధ గురు-శుక్ర	మృగ-పున-పు-హ-అనూ-శ్రవ-ధ-శత-రే(అశ్వి-రో-చి-స్వాతి-ఉత్తరాత్రయం)	మే-వృష-మి-తు-ధ-కుం-మీన	పుంసవనమునకు,3వ మాసం,సీమంతం 4-6-8 మాసములు
జాతకర్మ నామకరణం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆది-సోమ బుధ-గురు-శని	అశ్వి-రో-మృ-పున-పు-హ-చి స్వాతి-అనూ-ఉత్తరాత్రయం-శ్రధ-శత-రే	శుభలగ్నములు	అష్టమశుద్ధి
అన్నప్రాశన	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	ఆది-సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-రో-మృ-పున-పు-ఉత్తరాత్రయం హ-చి-శ్రఅనూ-శ్ర-వ-ధ-శత-రే	శుభలగ్నములు	దశమశుద్ధి, పూర్వాహ్నం, పురుషులకుష్టరినెలలు, స్త్రీలకు బేసినెలలు
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆది-సోమ బుధ-గురు శుక్ర	అశ్వి-రో-మృ-పున-పు-ఉత్తరాత్రయం-హ-చి-శ్ర ధ-అనూ-రే (ఆర్ద్ర)	వృష-మి-కర్మ-క తు-ధను-మీనం (మే-మ)	6-7-8 మాసములు అష్టమ శుద్ధి
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-మృ-పున-పుష్య-హ చి-స్వా-శ్రవ-ధని-శత-రే (జ్యే)	శుభలగ్నములు	ఉత్తరాయణం పూర్వాహ్న బేసి సం॥లు - అష్టమశుద్ధి
అక్షరాభ్యాసం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౭	సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-పున-హ-చి-స్వా-అనూ శ్రవ-రేవ-ఆర్ద్ర-మృగ-ధన-శత	మిథు-కన్య-ధను-మీన	అష్టమ శుద్ధి ఉత్తరాయణ 5వ సంవత్సరం శుభం
విద్యారంభం	౨-౩-౫-౧౦-౧౧-౧౭	బుధ-గురు శుక్ర	అశ్వి-మృ-ఆర్ద్ర-పున పు-ఆశ్రే-పూర్వాత్రయం హ-చి-స్వా-మూల-శ్రవ (ధ-శత-అనూ)	మే-మి-కన్య-తు-ద-మ-మీ	దివా భాగము
ఉపనయం	౨-౩-౫-౧౦-౧౧ (౬-౧౭)	సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-రో-మృగ-పున-పు-ఉత్తరాత్రయం-హ-చి-స్వా అనూ-శ్రవ-ధని-శ-రే	శుభలగ్నం	అష్టమశుద్ధి-మీన చైత్ర శుభం
వివాహము	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౭	సోమ-బుధ గురు-శుక్ర	రో-మృగ-మ-ఉత్తరాత్రయం హ-స్వా-అనూ-మూ రే (అశ్వి-శ్ర-చి-ధని)	శుభలగ్నములు	జామిత్ర శుద్ధి-మీన చైత్రము నింద్యం
వాపీ కూపాదికం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సోమ-బుధ గురు-శుక్ర	అశ్వి-రో-మృ-పుష్య ఉత్తరాత్రయం-హ-అనూ మూ-శ్రవ-ధ-శ-రే (జ్యే)	కర్క-మక-కుంభ మీన	ఆ-ద-నై-వా దిక్కులు గృహమధ్య కూడదు
బీజావాపనం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సోమ-బుధ గురు-శుక్ర	రో-పుష్య-ఉత్తరాత్రయం-హస్త స్వా-అనూ-మూ-శ్ర-శ-రే (అశ్వి-మృ-పున-ధని)	వృష-కర్క-సింహ మక-(తు-మీ-కుం)	అష్టమశుద్ధి 3-6లలో శుభులు కూడదు
దేవతా ప్రతిష్ఠా	౨-౩-౫-౭-౯-౧౦-౧౧-౧౨-౧౩	ఆది-సోమ బుధ-గురు శుక్ర	అశ్వి-రో-మృ-పున-పు ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ శ్రవ-ధ-శ-రే (దేవ నక్షత్ర)	వృష-వృశ్చి-సింహ మిథు-కన్యా-ధను కుంభ-మీన	సౌమ్యదేవతకు ఉత్తరాయణం,ఉగ్రదేవతలకు దక్షిణాయణం
యాత్ర	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆది-మంగ బుధ-గురు-శుక్ర	అశ్వి-రో-మృ-పున-పు-అనూ-ధని శత-రేవతు-ధ-మ-మీ (రో-ఉత్తరాశ్రయం-మూ-శ్ర)	మేష-వృ-కర్క-	పంచమ శుద్ధి సుశకునం
హలకర్మ	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩	ఆది-మంగ బుధ-గురు శుక్ర	అశ్వి-రో-మృ-పున-పు ఉత్తరాత్రయం-హ-చి-స్వా-వి అనూ-మూ-శ్ర-ధ-శ-రే	వృ-మి-కన్య వృశ్చి-ధను-మీన	కర్తరీ కూడదు

మేష రాశి ఫలితములు

అశ్వని 1, 2, 3, 4, పాదములు (చూ, చే, చో, లా) భరణి 1, 2, 3, 4 పాదములు (లీ, లూ, లే, లో) కృత్తిక 1వ పాదము (అ)

ఆదాయం-11 | వ్యయం-5 | పూజ్యత-2 | అవమానం-4

గురుడు వత్సరాది నుండి 1-జూన్ వరకు తృతీయమున రజతమూర్తి-శుభఫలమిచును। 2జూన్ నుండి 31అక్టో వరకు చతుర్థమున రజతమూర్తిగానే శుభమిచ్చును । 31-అక్టో నుండి 24- జనవరి వరకు పంచమమున తామ్ర మూర్తిగాను, నాటి నుండి వత్సరాంతము వరకు తిరిగి చతుర్థంన రజతమూర్తిగా సంచరించును।

శని వత్సరమంతా వ్యయమందు లోహమూర్తిగా శ్రమ నివ్వగలడు రాహు కేతువుల వత్సరాది నుండి 11-5రాశు లందు రాహు-కేతువులు తామ్రమూర్తులుగా డిసెంబర్5 వరకు మిశ్రమ ఫలితం ఇవ్వగలరు నాటినుండి వత్సరమంతా వరకు 10-4 రాసులందు తామ్రమూర్తులుగా శ్రమఎక్కువ ఇచ్చును

వేద గోచరంచే ఉగాది నుండి 18 జూన్ వరకు గురుడు శుభుడు। శని,రాహు, కేతువులు వత్సరమంతా శుభులు।

ఈ రాశి వారికి గురని అతిచార ప్రభావము, ఏలినాటి శని శ్రమలను చూపించగలవు ద్వితీయా ర్ధమందు అర్ధాష్టమ- పంచమ రాశులందు కుజ సంచారము వెరసి వీరు మధ్యమధ్య నిరాశ వాదమునకు గురి కాబడుతు వైద్య సేవలు తీసుకుంటూ ఇతరులను ఆమోదింప చేయలేక ఒంటరి పోరు చూపవలసి ఉండవచ్చును. ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవుట. దూర ప్రాంతములకు బదిలీలు, కోర్టు కేసులందు చిక్కుకొనుట వంటివి ఉండగలవు వ్యాపారస్తులు ఒత్తిడికి గురికావడం సమయసందర్భములకు వ్యతిరేకంగా పనులు ఏర్పడం కొన్ని అవకాశాలను చేజార్చుకొనుట వంటివి ఉంటాయి .

విద్యార్థులకు శ్రమచే ప్రయోజనములు సిద్ధిస్తాయి ఉన్నత విద్యా ప్రయత్నములు ఉపకరించగలవు.

రైతుకు రెండు పంటలందు సమలాభములు ఏర్పడతాయి. పెట్టుబడులకు ముందు జాగ్రత్తలవసరము ।

రాజకీయ వర్గము వారు ఇంటా-బయటా నెగ్గుకురావలసి ఉంటుంది। ప్రధమార్ధమున పదవీ నష్ట సూచితములు కలవు ।

అవివాహితులకు గురుబలము బాగుంది. మనోభీష్టములు నెరవేరుతాయి.।

ఏప్రియల్ :- శుక్రుడు ఒక్కడే బలవంతుడు ఖర్చులు అలసట వంటివి ఎక్కువ ఉంటాయి వృత్తి - ఉద్యోగ-వ్యాపారములందు స్వయంకృత అపరాధములు ఏర్పడ కుండా జాగ్రత్తలు పాటించుకోవాలి. విద్యార్థులు అన్యవిషయకాశక్తులచే కాల వ్యయము లను చేసుకుంటారు, శనీ- కుజుడు ఏకరాశి గతులగుటచే మీ నిర్ణయములు విమర్శలను ఏర్పరచగలవు తలపెట్టుకున్న పనులు మధ్యలో విరమించు కొను సూచనలు కలవు

మే:-15 వరకు జన్మరవి 11నుండి జన్మ కుజుడు ఏలినాటి శనిప్రభావములచే అన్నిటా ఆలోచనలతోసాగాలి. ఉద్యోగులకు పై అధికారులచే వత్తిడిలు, వాహన యంత్రా దులు సమాయానికి ఉపకరించకపోవుడం, మాతాపితురుల ఆరోగ్యమునందు మార్పులు -పరీక్షలందు ఏకాగ్రతలు చూపలేకపోపుట వంటివి ఉండకలవు। విద్యార్థులు, పోటి పరీక్షలకై యత్నించుకొనువారు పట్టుదలలతో సాగాలి.

జూన్ :- 2నుండి గురుని అర్ధాష్టమరాశి సంచారముచే ప్రతికూలములు పెరుగు తాయి। అసహమునకు గురికావుట-క్రమశిక్షణలు చూపలేక పోవుటకు ఆవకాశము కలదు। ఆర్థికవ్యవహారములందు ముందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి। ఆదాయ ము అనుకూలమైన ఖర్చులు ఎక్కువఉంటాయి। గౌరవభంగములు ఏర్పడకుండా జాగ్రత్తలవసరము.

జూలై:-16వరకు రవి, లాభరాహువు నెలంతా శుక్రుడు శుభులు, మానసిక ఇబ్బందులు ధనలేమి వృత్తి-ఉ ద్యోగములందు ఏకాగ్రతలు చూపలేకపోవుట వంటివి ఉంటాయి. తరచు తొందరపాటు తనముచే నోరుజారుట, ఉపకరించని వ్యక్తులను
స్నేహవర్గమున చేర్చుకొనుట వంటివి ఉంటాయి. కుంటుంబ వ్యక్తుల సహకారములు ఉంటాయి। ద్వితీయార్ధమున అధికార్లతో జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి।

ఆగష్టు:- 2న కుజుని రాశిమార్పు ఒకింత ధైర్యము నివ్వగలదు। అన్నిటా అవగా హనలు పెంచుకోగల్గుతారు। ఆర్థిక-అనారోగ్యములకు పరిష్కారములు ఏర్పడతాయి. స్వీయ నిర్ణయముల ఉండేడట్లు జాగ్రత్తలు వహించుకోండి. కుటుంబమున కలహాలు పెరగకలవు। కోర్టువివాదము లందు జాగ్రత్తలు అవసరము। అవసరములను ఊహించు కొని జాగ్రత్తపడాలి। ఋణములను పెంచు సూచనలు కలవు.

సెప్టెంబరు:- 17 నుండి రవి, శుక్రులు నెలంతా రాహువులు శుభులు। కుటుంబ వ్యక్తులచే ప్రోత్సాహము లుంటాయి। ఋణభారములు పెరుగుతున్న ప్రయత్నిం చుకొన్నవి అనుకూలిస్తాయి। వృత్తి-ఉద్యోగ-వ్యాపారములందు క్రమముగా అనుకూలతలు పెరుగు తాయి। విద్యార్థులకు కళాశాలప్రవేశములు కష్టముపై ఏర్పడును। భాతృవర్గముచే ప్రయోజ నములు పొందుతారు.

అక్టోబరు:- గ్రహబలము అంతంత మాత్రము కుంటుబమున మరియు వృత్తి- ఉద్యోగములందు అధికార్లతోను సంయమనములు అవసరము। ఊహించుకొన్నవాటికి వ్యతిరేక ఫలితములుంటాయి। తరచు కార్యటంకములు, అనారోగ్య భావనలు విమర్శ-ప్రతిమిమర్శలు వంటికి ఎదుర్కోవలసి ఉంటుంది। శుభకార్య నిర్వాహణలకు. అత్యాత్మిక వ్యవహారములకు ఖర్చులు ఎక్కువ చేయకలరు। విద్యార్థులకు మంచి సమయము।

నవంబర్:-చిన్నతరహ ఆర్థిక ప్రయోజనములు చూస్తారు. వృత్తి వ్యాపారములపట్ల అంకితభావము చూపలేక పోతారు. అదనపు పనిభారములు ఏర్పడకలవు. కొన్ని చెల్లింపులకు పెనాల్టీలు కట్టవలసి రావచ్చును। మానసిక చికాకులు-అనారోగ్యభావనలు వంటివి కొనసాగకలవు। ఆధ్యాత్మికతలకు ఎక్కువ ప్రాధాన్యత నీయగలరు। వాహన-యంత్రా దులవాడకంలో। జాగ్రత్తలు తప్పని సరిచేయండి।

డిసెంబరు:-5నరాహు-కేతువుల మార్పుచే గ్రహబలము మరింతగా తగ్గుచున్నది। ఆలోచనలు ఇబ్బందికి గురిచేసేవిగా ఉండకలవు. పరిమితులను అనుసరించి వ్యవహరించుకోవాలి। కుటుంబ వ్యక్తులచే సహకరము లుంటాయి। ప్రయాణములు ఉపకరిస్తాయి। సంతానపు నిర్ణమములు చికాకునివ్వగలవు. అభిప్రాయబేధములు కలగకుండా జాగ్రత్తలు పాటించుకోవాలి.

జనవరి:-14న దశమరవి, 24న చతుర్థ గురుడులచే మిశ్రమఫలితములు ఏర్పడ తాయి। ఆదామములందు కొంత పెరుగుదల. అనారోగ్యములందు యధాతథ స్థితి కుంటుంబ వ్యక్తులు కలిసి రాకపోవుడం శారీరిక మానసిక అలసటలకు గురికావుట వంటికి ఉంటాయి. వ్యాపారములందు రోటేషన్లకు ప్రాధాన్యత నిచ్చిసాగుట మంచిది। ఊహించని విధముగా ప్రయాణములు చేయవలసి రావచ్చును।

ఫిబ్రవరి :-రవి-బుధ-శుక్రసంచార అనుకూలములచే యాభైశాతం బలము పెరుగుచున్నది. బాధ్యతా యుతముగా వ్యవహరించుకొని పనులను పట్టుదలతో పూర్తిచేసు కోగల్గుతారు। అభద్రతాభావములను దూరము చేసుకోగల్గుతారు। విద్యార్థులు వ్యాపంగ ములందు అంకితమవగల్గుతారు। ఋణములకు చేతిమార్పులు చేయగల్గుతారు। వృత్తి- ఉద్యోగ వ్యాపారములపట్ల అంకిత భావము చూపగల్గుతారు।

మార్చి:- గ్రహసంచారములు 3డింట ఒక వంతు అనుకులము। ప్రతికూలాంశము లను తగ్గించుకోగలరు। శ్రమ-పట్టుదలల పట్ల మక్కువ చూపగలరు। సంకల్పములను నేరవేర్చుకొనుదిశలో ఉత్సాహముగా వ్యవహరించు కోగలరు। విలాసములకై ఎక్కువ ఖర్చులు పెట్టగలరు। ఆరోగ్యపరంగా మంచి ఫలితములు చూస్తారు। విద్యార్థులు అంకిత భావములతో సాగాలి।

అశ్వినివారలకు:- వత్సరమంతా గురు-శనులు పాపులు రాహు-కేతువులు వత్సరమంతా శుభులు అన్నింటా అప్రమత్తలతో వ్యవహరించుకోవాలి

భరణి వారలకు:- 31 అక్టో నుండి 24 జనవరి గురుడు శుభుడు। శని, రాహువులు వత్సరమంతా శుభులు। కేతువు 5డిసెంబరు నుండి శుభుడు ఆరోగ్యసమస్యలను ఎదుర్కోవలసి రావచ్చును।

శాంతి :- ఈ రాశివారలు నిత్యము నవగ్రహ ఆరాధనకు ప్రాధాన్యత నిచ్చి నవగ్రహ పాశుపతము మధ్యమధ్యచేసుకొంటు దారిద్ర్య దుఃఖ దహన స్తోత్రము నిత్యము పారాయణ చేసుకొనుట మంచిది।

వృషభ రాశి ఫలితములు

కృత్తిక 2,3,4 పాదములు (ఈ,ఊ,ఏ) రోహిణి 1,2,3,4 పాదములు
(ఓ,వా,వీ,వూ) మృగశిర 1,2 పాదములు (వే,వో)

ఆదాయం-5	వ్యయం-14	పూజ్యత-5	అవమానం-4

ఈ సంవత్సరమున మీకు గురుడు 2-06-2026 వరకు ద్వితీయమందు సువర్ణమూర్తిగా జయమిచ్చును. 2 జూన్ నుండి 31 అక్టో వరకు తృతీయమున లోహమూర్తిగా శ్రమయిచ్చును। 31 అక్టో నుండి 24 జనవరి వరకు చతుర్థమునందు రజతమూర్తి మిశ్రమఫలమిచ్చును। నాటి నుండి వత్సరంతము వరకు తిరిగి తృతీయమున లోహమూర్తిగా సంచరించుచు. శ్రమలనిచ్చును।

శని వత్సరమంతా లాభమందు సువర్ణమూర్తిగా శుభములనిచ్చును। రాహు-కేతువులు డిసెం 5 వరకు 10 - 4 రాసులందు రజతమూర్తులగుటచే శ్రమలిచ్చినా శుభము లిచ్చును। నాటి నుండి 9-3 రాశులందు సువర్ణమూర్తులు- వృద్ధినిచ్చును.

వేధగోచారంచే 18జూన్ వరకు గురుడు శుభుడు। శని-రాహు-కేతువు వత్సరమంతా శుభులు.

సాముదాయకంగా అన్నిటా మిశ్రమోన్నత ఫలితములు చూడగలరు। గురుని అతిచార సంచారము కొనసాగుచుండుటచే ఆర్థిక ప్రయోజనములు-గౌరములు పొందుట వంటివి అంతంత మాత్రముగా ఉంటున్న చేపట్టుకొన్నవి పూర్తిచేసుకోంటారు, నిలకడ స్వభావము మీకుఅన్నిట ప్రయోజనమిచ్చును। వృత్తి-ఉద్యోగ-వ్యాపారములందు తోటివారిలో మేటివారిగా గుర్తింపు పొందుతారు. చరాస్తులను స్థిరము చేసుకోగలరు। కుటుంబమును, మీరు పని చేసే సంస్థలను శాసించకల్గుతారు। నవంబరు నుండి అర్థాష్టమ కుజుడగుటచే చిన్న చిన్న ప్రమాద సూచనలుండగలవు. స్వెకులేషన్ల నిర్వాహణలందు అధిక మొత్తములకు దూరముగా ఉండండి।

వ్యవసాయమున 2పంటలు యించు మించు సంతృప్తి నిచ్చును। విద్యార్థులకు గురుబలము అంతంత మాత్రముగా ఉన్నది కాన పట్టుదలలు చూసి ప్రయోజనములు ఏర్పరచుకోవాలి.

విదేశీ ప్రయాణములు అనుకూలము। శుభకార్యయత్నములు ఆటంకములతో పూర్తిచేసు కోగల్గుతారు। రాజకీయ నాయకులకు ఉన్నత పదవీ లాభములు సిద్ధించకలవు.

ఏప్రియల్:- మాసపూర్వార్ధమున అన్నింటా బాగుండకలదు। తలపెట్టుకొన్నవి పూర్తిచేసుకోగల్లు తారు। కుటుంబ ఆర్థిక స్థితిగతులు పెరగకలవు. విద్యార్థులకు మంచిసమయము। వాహన యంత్రాదులను కొనుగోలు చేసుకొంటారు। మీనిర్ణయములకు అనుకూల స్థితి ఏర్పడగలదు। సోదరమైత్రి-కుటుంబమున విందుల నిర్వహించుట వంటివి ఉండకలవు। ద్వితీయార్ధ మున ఒకింత జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోండి।

మే:- వ్యయజన్మములందు రవి సంచారము। 11న కుజుడు వ్యయగతడు అగుటచే మాసారంభమున ఉత్సాహముగా నుండును 11 నుండి శ్రమ బడలికలు గోచరించుట ఆరోగ్య-ఆర్థిక విషయములందు జాగ్రత్తలు చూపుట అవసరము విద్యార్థులకు ఉన్నత విద్యాలాభము ఉద్యోగములు ఏర్పడుట వంటివి ఉంటాయి. గృహమున శోభాయమానంగా ఉండగలదు విదేశీయాన యత్నములు ఉపకరించగలవు.

జూన్:- ఈ నెలలో గ్రహసంచారములు ప్రయోజనమివ్వగలవు. సమయ సందర్భోచిత ఆలోచనలు చేసుకోగలరు. చిన్నతరహా వత్తిడి ఉంటున్న ఉత్సాహంగా వ్యవహరించుకోగల్లుతారు। కుంటుంబమున ఏక వాక్యతలు కొనసాగుతాయి. విద్యార్థులకు అవకాశములు కలసి రాగలవు, వృత్తి-వ్యాపారులకు మంచి అవకాశములు ఏర్పడతాయి। వాహన యంత్రాదులతో జాగ్రత్తలవసరము।

జూలై:- ఈ నెలలో మూడింట 2పంతులు అనుకూల గ్రహచారముచే ధనలాభ సూచితము లున్నవి। జన్మ కుజునిచే ప్రయాణములందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోండి, దూకుడు తనమును తగ్గించుకోవాలి, స్నేహ భావముగా వ్యవహరించుకోలేకపోతారు। కుటుంబమున ఏకవాక్యతలు ఉమ్మడిగా వ్యవహారించుకొనుట వంటివి ఉంటాయి. పూర్వార్ధమున ఆరోగ్యమందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి। విద్యార్థులకు అనుకూల సమయము।

అగష్టు:- కుజసంచార ప్రతికూలతలు కొనసాగుచుండటచే సంయమనములు పాటించుచు వ్యవహరించుకోవాలి। మధ్యవర్తిత్వములకు దూరంగా ఉండండి పృత్తి ఉద్యోగములందు సమర్థతను చూపగల్లుతారు। విదేశీ ప్రయత్న అనుకూలతలుంటాయి। గృహమున నూతన వస్తు సేకరణలు చేసుకోగలరు. తోడబుట్టిన వారితో కొన్ని జాగ్రత్తలు తప్పని సరి చేసుకోవాలి. విద్యార్థులకు అనుకూల సమయము।

సెప్టెంబరు:- రవి-కుజ సంచారములు సామాన్యమైనవిగా ఉన్నవి। అధికారులతో వ్యవహారములందు సంమయనములు అవసరము. శత్రుబాధలు -బంధువైరములు వంటివి ఉంటాయి। 18 నుండి మానసిక ఉత్సాహములు క్రమంగా సిద్ధించకలవు. ఊహించు కోన్నవనులు పూర్తిచేసుకోగలరు। ప్రయత్నములలో మార్పు- చేర్పులు చేసుకొంటారు। విద్యార్థులకు నిరుద్యోగులకు ఉత్సాహములు సిద్ధించకలవు। ప్రయాణములందు జాగ్రత్తల వసరము।

అక్టోబర్:-శని కుజులు పూర్ణబలవంతులు। శుభాశుభమిశ్రమముగా ఉంటుంది। కార్యసక్తి కొనసాగకలదు। అవసరములను పద్దుదలలతో సమర్థించుకొంటారు ఆర్థిక సద్దుబాటు తనములుంటాయి. ఇతరుల నుండి గౌరవములు ఆశించకండి। పెద్దమనిషి పాత్రలచే యిబ్బందులు చూడవలసి రావచ్చును। 16 నుండి ఉద్యోగము లందు మంచి మార్పులు చూస్తారు. తోటివారిచే సహకారములు పొందగలరు। విద్యార్థులు స్నేహవర్గ ముతో జాగ్రత్తలు పాటించుకోవాలి।

నవంబర్:- 12నుండి కుజుడు, 16నుండి రవి నెలంతా గురు-శుక్రులు దోషప్ర దులు మధ్యను ఉపకారము ఏర్పరచుకోగలరు। ప్రయోజనములు పొందుతారు। కుటుంబ వ్యక్తులచే ఉత్సుకతలు పొందుతారు। వాహన-స్థిరాస్తుల క్రయ- విక్రయములకు దూరముగా ఉండుట మంచిది। వృత్తి-ఉద్యోగ వ్యాపారములందు మంచి ఫలితములు చూస్తారు। శుభకార్యయత్నములు శ్రమపై సిద్ధించకలవు.

డిసెంబర్:-గ్రహసంచారములు బలహీనపడుతున్నవి। ఆరోగ్య-ఆర్థికములందు అధిక జాగ్రత్తలు అవసరము-ఆసక్తి లేకుండా పనులను చేపట్టుకొంటారు। ఏపని చేసినా అప్రయత్నంగా వ్యవహరించుకోవాలి, అనవసర ప్రయాణములు ఖర్చులు పెరగకలవు బుద్ధిమాంధ్యప్రభావములు ఎక్కువుగా ఉంటాయి। బంధు- మిత్ర విరోధ భావములు పెరగకలవు వాద-ప్రతివాదములకు దూరముగా ఉండుట మంచిది। రిపేర్లకు సమయకేటాయింపులు అవరమవ్వగలవు.

జనవరి:- 14నరి రాశిమార్పు29న శుక్రుని మార్పు ప్రయోజనములు ఇచ్చేవి అయినా కుజునికై జాగ్రత్తలు తప్పని సరి అవసరము। ఇంటా బయాటా తగ్గి ఉండటమే ఉపకరించకలదు। ఖర్చులు ఎక్కువ-అప్పులు చేయవలసి రావచ్చును. మిత్ర-బంధు వర్గమైన సందేహబుద్ధితోనే వ్యవహరించుకోవాలి। మాసంతము నుండి మంచి మార్పులు చూస్తారు.

ఫిబ్రవరి:-రవి, శుక్ర,బుధ గురులు ప్రయోజనములు ఇచ్చేవికాన ప్రయత్నములు అటు యిటుగా సాగిన అనుకూలిస్తాయి. ఆదాయములు ఆవసరములకు సరిపడునట్లు నుండును. కుటుంబమున మీరంటే గౌరవాభీమానములు పెరగకలవు. చిన్నతరహా పనైనా మనుస్సు స్థిమితంగా ఉన్నప్పుడు చేపట్టుకోండి. దాంపత్య సౌఖ్యము ఉన్నది. గృహ-భూ-బంగారం వంటివి కోనుగోలు చేస్తారు।

మార్చి:- కుజ-గురు-రాహువుల ప్రతికూల సంచారములున్న ఇంటా-బయటా సామాన్య అనుకూలతలుంటాయి। ఆదాయములు అవసరములకు సరిపడకలవు। సహోద్యోగులతోను, భాతృవర్గము వారితోను లౌక్యముగా సాగండి విద్యార్థులు పట్టుదలకు క్రమశిక్షణలకు ప్రాధాన్యత నిచ్చుకోవాలి। క్రయ విక్రయములందు అనుభవజ్ఞుల సలహాలుండేటట్లు చూసుకోండి।

కృత్తిక:వత్సరమంతా గురుడుపాపి। శని రాహు-కేతువులు వత్సరమంతా శుభులు। స్వయం నిర్ణయములు ప్రతిభ రాణించకలవు.

రోహిణి: జూన్ 2వరకు గురుడు శుభుడు। శని రాహు-కేతువులు వత్సమంతా శుభులు। గురువుల - పెద్దల ఆశీర్వాదంచే అన్నింటా జయం చూడగలరు।

మృగశిర: జూన్ 2నుండి 31 అక్టో వరకు తిరిగి 24 జనవరి నుండి గురుడు శుభుడు శని 17 మే నుండి అక్టో 9వరకు తిరిగి 8నుండి పాపి। వత్సరమంతా రాహువు శుభుడు-కేతువు పాపి। సామాన్యతలకు శ్రమించిలి.

శాంతి:గురు-కేతువులకు జపదానములు మంచిది। గణపతి, నిత్యదైవారాధనలు ఉపకరించును।

మిథునరాశి ఫలితములు

మృగశిర 3,4 పాదములు (కా,కి) ఆరుద్ర 1,2,3,4పాదములు
(కూ,ఖం,జఙ్ఞ, చ్ఛ) పునర్వసు 1,2,3 పాదములు (కే,కో, హ)

ఆదాయం-8	వ్యయం-11	పూజ్యత-1	అవమానం- 7

మీకు గురుడు జన్మమందు లోహమూర్తిగా 2జూన్ వరకు శ్రమనిచ్చును। 2జూన్ నుండి 31 అక్టో వరకు ద్వితీయమందు తామ్రమూర్తి ప్రయత్నపూర్వక ఫలితమిచ్చును। నాటి నుండి 24-జన వరకు తృతీయమందు సువర్ణమూర్తి ప్రయత్నపూర్వక ఫలితమిచ్చును। నాటి నుండి ద్వితీయమందు తామ్రమూర్తిగా ప్రయత్న పూర్వక ఫలమిచ్చును।

శని వత్సరమంతా లోహమూర్తిగా దశమ మందు ఆందోళనలిచ్చును రాహు- కేతువులు 5డిసెం వరకు లోహమూర్తులుగా 9-3 రాసులందు కార్యసిద్ధికి శ్రమచూపు కోవాలి. తదాది 8-2 రాశులందు వత్సరమంతా రజతమూర్తులుగా సంచరించు శ్రమకూడిన సామన్యత లిచ్చును.

వేదగోచారంచే గురు-శనులు వత్సరమంతా పాపులు। కేతువు వత్సరమంతా శుభుడు। రాహు 2ఆగష్టు నుండి శుభుడు।

స్థితి వేధగోచారములచే ఈ సం॥మంతా శుభాశుభమిశ్రముగానుండును। జూన్ వరకు ఉద్యోగులకు చికాకులు, అధికారులవలన ఇబ్బందులు ప్రతివిషయమున ఆందోళ నలు ఉండకలవు, జూన్ నుండి అక్టోబరు వరకు అభివృద్ధి నిచ్చేదిగా ఉండకలదు। రావలసినవి వసూలగుట, ప్రయత్న అనుకూలతలు వంటివి ఉంటాయి। మిగిలిన మాస ములందు ఆర్థిక ఆరోగ్యములు ఇబ్బందికరముగా ఉండకలవు। స్థిరాస్తుల విషయ ములందు పేచీలు ఏర్పడుట, విదేశీప్రయత్నీకులకు విఘ్నములు ఎక్కువగా ఉండుట వంటివి ఉంటాయి। సంతాన వ్యవహారములందు తరచు చికాకులు ఎదుర్కో వలసి రావచ్చును।

అక్టో-నవం-డిశెంబర్‌లందు కార్మికవైద్య,కంప్యూటర్స్,సైనాన్స్,కాంట్రాక్టు రంగ ముల వారికి మంచి అభివృద్ధి ఉండకలదు।

వ్యాపార- వ్యవహారములు నిర్వహించు వారికి ఎదురుదెబ్బలు ఎక్కువ ఉండు సూచనలున్నాయి. నిలకడగా వ్యవహరించుకోలేక పోతారు.

విద్యార్థులకు మిశ్రమ ఫలితములుంటాయి. ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది। నిరుద్యోగులు అవివాహితులు నిరాశ నేర్పరచుకోకుండా సాగాలి।

రైతులకు మిశ్రమ ఫలితములు ఉంటాయి. ఆక్వా-పశు పౌడ్రీ పరిశ్రమలందు పెట్టుబడులు నష్టము కల్గినా యిబ్బంది కలగకుండా జాగ్రత్తపడాలి। రాజకీయ నాయకులు పదవీరక్షణ చర్యలు తప్పని సరిచేసుకోవాలి।

ఏప్రియల్:- జన్మగురునిచే తిప్పట-ఖర్చులు ఎక్కువైన వృత్తి-ఉద్యోగములు ఉత్సాహముగా సాగును। మనోభీష్టసిద్ధిగా ప్రయత్నములను కొనసాగించకలరు। ఆరోగ్య ఆర్థికములు బాగుండును। కుటుంబమున ఏకవాక్యతలుంటాయి। విందులు ఆర్భాటముగా నిర్వహించకలరు। మధ్యవర్తిత్వములు నిర్వహించు వారితో జాగ్రత్తలు అవసరము। బంధుమిత్రుల రాకపోకలుంటాయి। విద్యార్థులు పట్టుదలలచే ప్రయోజనములు పొందకలరు।

మే:-15 నుండి రవి-శని - రాహు-గురులు ప్రతికూల సంచారములచే అన్నింటా క్రమముగా జాప్యములు పెరగకలవు। కుటుంబనసమిష్టి యత్నములుంటాయి. ఆరోగ్య ఆర్థికములు సామన్యతలతో సాగకలవు. అగ్రిమెంట్లు ఒప్పందములు పత్రముల రెన్యువల్స్ పూర్తి చేసుకొందుకు అనువైనసమయము. అధికారుల పట్ల నమ్రత-పనిపట్ల అంకిత భావములు తప్పని సరిచేసుకోండి।

జూన్:- 2న గురుబలము సిద్ధించున్నది। నెలంతా రవి-శని రాహు సంచారములు 20 నుండి కుజ సంచారము ప్రతికూలమైనవి వృత్తి- ఉద్యోగ-వ్యాపారము లందు చిన్నతరహా అనుకూలతలు పెరుగును। ఆరోగ్య ఆర్థికములపై శ్రద్ధ అవసరము. శక్తిని గురైరిగి పనులను చేపట్టుకోవాలి. పోటి తత్వమునకు దూరముగా ఉండండి. గతమందు నిలచిన చెల్లింపులను పూర్తిచేసుకోగల్గుతారు।

జూలై:- ఈ నెలలో మిశ్రమ ఫలితముల గోచరిస్తాయి. వృత్తి-ఉద్యోగ- వ్యాపారము లందు ఉత్సాహముల పొందుతారు. చెల్లింపులు పూర్తిచేసుకోగల్గుతారు। కుటుంబము నకు అదనపు ఖర్చుచెయవలసి రావచ్చును. అనారోగ్యభావనలకు జాగ్రత్తలు పాటించు కోవాలి। వ్యసనములను ప్రోత్సహించు మిత్రులుండగలరు. జాగ్రత్తల వసరము। వివాహ- ఉద్యోగ సిద్ధిలుండకలవు । వాహన యంత్రాదులతో జాగ్రత్తలవరసము

ఆగష్టు:- 2 నుండి జన్మకుజ స్థితిచే నెలంతా శ్రమలను తలపించకలదు। ప్రయత్న కార్యములు ఆలస్యంగా నెరవేరతాయి। ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోండి। సమస్యలు ఏర్పడుతున్న పరిష్కారములు కూడ వేగవంతముగానే ఉంటాయి। స్థిరాస్తి వ్యవహారములకు -నూతన కాంట్రాక్టులు పొందుటకు చేయు ప్రయత్నములకు దూరంగా ఉండండి। 17నరవి మార్పుచే చిన్నతరహా అనుకూలతలు పెరగకలవు.

సెప్టెంబరు:- 18న జన్మకుజుడు వీడుతున్నా ఇంటా-బయటా సామాన్య ప్రతికూలత లుంటాయి. వివాహాది శుభయత్నములు మాసాంతమునకు ఫలించకలవు. అన్నిటా ఆచి తూచి వ్యవహరించుకొనుట మంచిది। ప్రభుత్వ అనుకులతలకు జాప్యము లేర్పడ కలవు ఇతరుల నుండి ఏమీ ఆశించక కర్తవ్యములకు అంకితమవ్వాలి। విద్యార్థులు కాంపిటేటివ్స్ నందు రాణించ కల్గుతారు। ఆర్యోగ రక్షణా చర్యలు అవసరమవ్వగలవు.

అక్టోబరు:- 3 వంతులు గ్రహసంచారములు అనుకూలము ప్రయత్న కార్యమును పూర్తిచేసుకోగల్గుతారు। సంతాన వ్యవహారములు అనుకూనిస్తాయి. మంచి ఆలోచనలు చేసుకోగలరు। కుటుంబమున ఉత్సాములు సిద్ధించకలవు సహోద్యోగులచేత సహకార ములు మద్దతు లభించకలదు। వృత్తి-ఉద్యోగములందు బాధ్యతాయుతములకు గుర్తింపు లేర్పడతాయి। ఆదాయములు అవసరములకు సరిపడునట్లుండును। జీవినోపాదులకు యత్నించుకోతగ్గ సమయము।

నవంబరు:-గురు-రవి-కుజ-రాహువులు ప్రతికూలరు అగుటచే తలపెట్టుకొన్న పనులకు ఆటంకములు వృద్ధాఖర్చులు పెరుగుట వంటివి ఉంటాయి। కొన్ని వ్యవహా రములందు సరిపెట్టకొను స్థితులేర్పడు సూచనలు కలవు। ప్రయాణములను పెట్టుబడు లను అర్ధాంతరముగా విరమించకోవలసి రావచ్చును। పరోక్ష శత్రు వృద్ధి ఏర్పడకలదు। విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి। వాగ్విషయములందు తొందర తనములు ఏర్పడకుండా జాగ్రత్తలు ఆవసరము

డిసెంబర్ :- 5నుండి అష్టమ రాహుస్థితి। కుటుంబమున ఏకవాక్యతలు, సంతాన ముచే ఉత్సాహములు ఉంటున్న అపోహలకుగురికావుట, బంధువర్గమునవైరభావములు పెరుగుటవంటివి ఉంటాయి। ఆవసరములకు సరిపడునట్లు సర్దుబాట్లు ఉంటాయి। వ్యాపారములందు రానిబకాయిలు పెరుగునూచనలు కలవు,వృతి ఉద్యోగ ములందు మిశ్రమ స్థితులు ఉంటాయి। గౌరవమర్యాదలను కాపాడుకోవలసి ఉంటుంది.

జనవరి:-గ్రహసంచారము లందు శుభఫలములు సామాన్యముగానే ఉంటాయి. వృతి-ఉద్యోగములందు కర్తవ్యములకు అంకితమవ్వడమే ఉపకరించకలదు। కుంటుంబ మున ఉత్సాహములు కొనసాగకలవు. మానసికంగా ఉత్సాహముగా వ్యవహరించుకోలేక పోతారు। ప్రయోజనములు లేని ప్రయత్నములతో బిజీతనములుం టాయి। ప్రయాణము లు సుఖవంతముగా సాగకలవు. వ్యాపారములందు చెల్లింపులకు జాగ్రత్తలు ఆవసరము।

ఫిబ్రవరి:- పూర్వార్ధమునగతంవలే ఉంటు 14నుండి క్రమంగా చిన్నతరహా అనుకూలతలు చూడగలరు। ఋణభారములు పెరుగుతున్న ప్రయత్నించుకోనుచున్న వాటిలో అనుకూలతలు చూస్తారు। తొందర కూడిన నిర్ణయములుండకుండా జాగ్రత్తల వసరము విద్యార్థులకు వ్యాసంగములు చురుకుగా సాగుతాయి మనోభీతికి దూరముగా నుంటు వ్యవహరించుకోవాలి। విదేశీప్రయాణ ప్రయత్నాలు అనుకూలించును

మార్చి:- శని కుజ-గురులు ఉపకరించు వారగుటచే చేపట్టుకొన్న పనులను పూర్తిచేసుకోగలరు। నూతన విషయాసకత్తులు ఏర్పడతాయి। పూర్వార్ధమున సామాన్యముగా ఉంటు 21న శుక్రుని భాగ్యస్థితిచే ఉత్సాహమును పొందగల్గుతారు। ఋణవిముక్తియత్న ముల ఉపకరించుట, జీవనభృతులు ఏర్పడుట, వివాహాది శుభములు సిద్ధించుట వంటివి ఉంటాయి। ప్రయత్నములను ముమ్మరం చేసుకోగలరు।

ఆర్ద్ర వారలకు: వత్సరమంతా గురుడు పాపి। శని వత్సరాది నుండి మే 17వరకు, తిరిగి అక్టో9 నుండి ఫిబ్ర 8వరకు పాపి। రాహు-కేతువులు వత్సరమంతా శుభులు। పని వత్తిడి లెక్కువ ఆర్థిక సర్దుబాటు తనము ఆవసరము

పునర్వసు: వారులకు వత్సరమంతా గురుడు పాపి। శని-రాహు-కేతువులు వత్సరమంతా శుభులు। మనోభితిలున్న విజయములను సుమారుగా పొందుతారు।

శాంతి: మధ్యమధ్య నవగ్రహశాంతి శారీరిక వ్యాయమములు తప్పనిసరి చేసు కొంటు సేవాకార్యక్రమాలలో పాల్గొనుట శతరుద్రీయము-కనకధార నిత్యము పారాయణ చేసుకొనుట మంచిది।



కర్కాటకరాశి ఫలితములు

పునర్వసు4వ పాదము (హి)పుష్యమి 4, ఆశ్లేష 4పాదములు

(హు,హే,హో,డా) ఆశ్లేష 1,2,3,4పాదములు (డీ,డు,డే,డో)

ఆదాయం-2 వ్యయం-11 పూజ్యత-4 అవమానం-7

మీరాశి వారికి గురుడు 2 జూన్ వరకు వ్యయమందు సువర్ణమూర్తిగా శారీరిక శ్రమలనిచ్చును। 2 జూన్ నుండి 31 అక్టో వరకు జన్మమందు సువర్ణమూర్తిగా శుభ భ్రాంతినిచ్చును। తదాది 24 జనవరి వరకు లోహమూర్తిగా ద్వితీయమందు మిశ్రమఫలమిచ్చును।నాటి నుండి వత్సరాంతము వరకు రజతమూర్తిగా జన్మమందు శ్రమ సౌఖ్యముల నిచ్చును.

శని వత్సరమంతా భాగ్యమందు రతమూర్తి మిశ్రమఫలమిచ్చును। రాహు-కేతువులు2-8 రాశులందు తామ్రమూర్తులుగా డిసెం 5వరకు శ్రమనిచ్చును. తదాది వత్సరాం తమువరకు 7-1 రాశులందు లోహమూర్తులుగా శ్రమలిచ్చును.

వేదగోచారంచే గురుడు 18 ఆగష్టు నుండి శుభుడు। శని వత్సరమంతా శుభుడు, రాహువు వత్సరమంతా పాపి। కేతువు 5 డిసెం నుండి పాపి।

స్థితి వేధగోచారము మిశ్రమముగా ఉన్నవి. ఆగష్టు 2 నుండి కుజ సంచారము కూడ ప్రతికూలము నిచ్చేది। ఏ పని తలపెట్టిన పట్టుదల చూపుకొని సాధించుకోవాలి। ఆర్థిక వస్తు- నష్టాలు అనారోగ్యములు వంటివి ఉండకలవు। శనిచే కార్య ఆటంకములు కుటుంబ చికాకులు ఉండకలవు శుభకార్యయత్నములు అక్టో-జనవరి మధ్య ఫలించ కలవు స్థిరాస్తుల వ్యవహారములచే చికాకులు ఒక్కొక్కప్పుడు కోర్టుకు వెళ్ళవలసి వచ్చుట వంటివి ఉంటాయి. క్రయ-విక్రయములు ఊహించని విధముగా వాయిదా పడడం, నిత్యకృత్యములకు ఋణములు చేయవలసి రావడం, ఇంటా-బయటా గౌరవ భావము లను దూరము చేసు కొనుట వంటివి ఉండకలవు.

విద్యార్థులకు రైతులకు శ్రమలెక్కువ ఫలితము తక్కువగా ఉండకలదు। ఉద్యోగులు ఇష్టత లేక పోయిన సర్దుకుపోయే గుణమును అలవర్చుకొనుటచే మంచిని చూడగలరు। ప్రమోషన్లు పొందుతారు।

వృత్తి- వ్యాపారులు ప్రతీవిషయము బాగుగా ఆలోచించుకొని సాగాలి.

రాజకీయ వ్యక్తులకు మానసిక శాంతి అంతంత మాత్రముగా ఉండకలదు। వ్యర్థమైన ఖర్చులు అధికారులచేతను, ప్రజలచేత బాహాటంగా విమర్శలు వంటివి ఉండకలవు।

నిరుద్యోగులకు ఉద్యోగముల ఊరించి ఊరించి ఏర్పడకలవు.

ఏప్రియల్:-వ్యయ గురుడు అష్టమ రాహువు దోషప్రదులు। మిగిలిన వారు మధ్యమ ఫలమివ్వగలరు। కేరీరు పరంగాను, ఆరోగ్యమందు ఉత్తమస్థితులుంటాయి। ఆలోచనలు పరిపరివిధములుగా సాగును, వృత్తి-ఉద్యోగములందు వృద్ధిని పొందుతారు। ఆదాయములందు చేప్పకోతగ్గ చేర్పుమార్పులుండవు। వివాహ-ఉద్యోగప్రయత్నముల అనుకూలిం చును। శక్తిని భవిష్యత్‌ను ఊహించుకోని నూతన పనులను చేపట్టుకోవాలి।

మే:-గ్రహసంచారము బలముగాఉన్నది। సంకల్పబలము ఉండేటట్లు జాగ్రత్త తీసు కోండి। ఇంటా-బయట సహకరించు వ్యక్తులు, గౌరవము వంటివి పెరుగుతాయి. అవస రములను సమర్థించు కొనునట్లు ఆదాయము లుంటాయి। ప్రభుత్వతరహ పనులు చేపట్టి పూర్తిచేసుకొనుటకు వీలైన సమయము। విదేశీయానయత్నములు-స్థానచలన ప్రయత్నముల వంటివి ఉపకరించకలవు।

జూన్:-మాస పూర్వార్ధమున గతము వలే నుంటు ఉత్సాహముగా వ్యవహరించుకోగలరు సమర్థతను చూసి గౌరవము పొందుతారు। 2 నుండి జన్మగురుడు-15నుండి వ్యయరవులచే చిన్నతరహా నిరుత్సాహములు ఏర్పడకలవు। ఇచ్చిపుచ్చుకొను విషయాలు కొనసాగుతాయి। వాగ్వివాదములందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి। స్త్రీలకు కుటుంబమున చిన్నతరహా చికాకులుండకలవు। వాహన-యంత్రాదుల అమరికలుంటాయి।

జూలై:-ఈ నెలలో కూడ సామాన్యతలకు భంగము కాని స్థితులు కొనసాగుతాయి। లాభశాతము తగ్గుదల-అవసరములను సమర్థించుకొనుటకు ఇబ్బందులు ఉంటాయి। ఉద్యోగులకు బదిలీలు వేటుతనముగా నుండ కలవు। ఆరోగ్యమందు సాధారణతలు కొనసాగును। స్నేహవర్గముచే విద్యార్థులకు ప్రతికూలములుండ సూచనలు కలవు. హామీ లుండుటకు అనువైన సమయము కాదు। దైవారాధనకు ప్రాధాన్యతనిచ్చుకొంటారు।

ఆగష్టు:- 2న కుజుని రాశిమార్పుచే గ్రహబలములు ఆధికశాతము తగ్గుతున్నవి। కుటుంబ వ్యక్తులచే సహకారములుంటాయి। వృత్తి-ఉద్యోగములందు అధికార్లచే వత్తిడిలు పెరుగుట, ఇష్టత లేని పనులను చేయవలసి వచ్చుట, అనారోగ్యం వత్తిడిలు పెరుగుట, నమ్మిన వారిచే మోసపోవుట వంటివి ఉండగలవు. ప్రయాణములు పెట్టు బడులు తగ్గించుకొనుట మంచిది।

సెప్టెంబరు:-గ్రహసంచారములందు మార్పులు సామాన్యంగా ఉపకరించకలవు ఇంటా,బయట వ్యతిరేకములు పెరుగుట, ఆర్థికంగా అంతంత మాత్రపు స్థితులు అకారణకలహములు, భార్యతల పట్ల అంకిత భావములు చూపలేకపోవుట వంటివి ఉంటాయి. ఎవరితో మాట్లాడిన వివాదానికి దాని తీసేదిలా ఉంటుంది। మౌనమునాశ్రయించుట మంచిది। 17న రవిరాశి మార్పుచే మిత్రసహకారము పెరుగుట వైరము తగ్గుట వంటివి ఉంటాయి.

అక్టోబరు:- మాస పూర్వార్ధమున చిన్నతరహా ప్రయోజనములు-ఉత్సాహములు కొనసాగుతాయి. ద్వితీయార్ధ మున ఆరోగ్యపరంగా జాగ్రత్తలవసరము। ఆధికారుల వంటివారికి బాధ్యతలు మార్పు- కొందరికి బదిలీలు వంటివి ఉంటాయి। చేపట్టుకొన్న పనులను పట్టుదలతో పూర్తిచేసుకోవాలి. ప్రయాణములకు వాహనములకు పెట్టుబడు లకు దూరముగా ఉండుట మంచిది। విద్యార్థులు అంకితభావములతో సాగాలి।

నవంబర్:-గ్రహసంచారములు అన్ని ప్రతికూలముగా సాగుచున్నవి। అన్నింటా తగు జాగ్రత్తలకు ప్రాధాన్యత నిచ్చుకొంటు వ్యవహరించుకోవాలి। కుటుంబమున వాగ్వాదములచే వివాదములు ఏర్పడు సూచనలు కలవు। ఆర్థికంగా ఖర్చులను సమర్థించుకోలేని స్థితులుండకలవు. వృత్తి-ఉద్యోగ- వ్యాపార ముల పట్ల అంకితభావములు చూపుకోవాలి. ఇతరులను తగుమాత్రంగా నమ్మి వ్యవహరించుకోవాలి. ఆహార విహారాదులకు జాగ్రత్త లవసరము।

డిసెంబరు:- ఈనెల 2న అష్టమ రాహువు వీడు చుండుటచే ఇతరుల నుండి సానుభూతి లేదా సహాయములు వంటివి పొందకలరు। నియంత్రణ లేని ఖర్చులు- వాగ్వివాదములచే ఇబ్బందులు చూడవలసి యుండును. దూరదృష్టితో సానుకూలంగా వ్యవహరించుకోవలసి ఉంటుంది. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించుకోవాలి. ఆశించుకొన్న పనులకు జాప్యములచే చికాకు తనము లుంటాయి. శత్రువృద్ధిని అడ్డుకోగల్గుతారు।

జనవరి:-గ్రహసంచారములు మిశ్రమముగా ఉపకరించును। ఆలోచనలు ఒకటి ప్రయ్యత్నములు ఒకటిగా సాగును. కుటుంబమున ఆకస్మికప్రయాణాదులు ఉంటాయి. మానసిక ఆధైర్యములకు గురికావుట, నిత్యకృత్యములను కూడా వాయిదా వేయుట వంటివి ఉంకడకలవు. మాతాపితురుల ఆరోగ్యములకై జాగ్రత్తలు ఆవసరము।

ఫిబ్రవరి:-గ్రహసంచారములందు మార్పులు అంతంత మాత్రము। ఇంటా-బయటా వ్యతిరేకములు పెరుగకలవు. ఆరోగ్యములందు శ్రద్ధ ఆవసరము। నూతన ఋణ ప్రయత్నములు చేసుకొంటారు. అకారణ కలహములు, వృత్తి-ఉద్యోగములందు మార్పులు తొందరపాటు తనముచే ఇబ్బందుల ఏర్పరచుకొనుట వంటివి ఉంటాయి। విద్యార్థులు వ్యాసంగములకు అంకితమయ్యి సాగాల్సి ఉంటుంది.

మార్చి:- గ్రహసంచారములు ప్రతికూలంగానే ఉన్నవి। ఆత్మస్థానాన్యతలకు గురి కావుట ఏ పనిని సక్రమంగా చేయలేకపోవడం కుటుంబమున సైహ్యములు కలుగుట, అకాలనిద్రాహారములు పొందుటవంటివి ఉంటాయి. నష్ట-కష్టములు ఏర్పడకుండా అన్నిటాతెలివిగా వ్యవహరించుకోవాలి। ఇతరులను స్వవిషయములకుదూరముగా ఉంచుట ఉపకరించకలదు।

పుష్యమి వారలకు:-2జూన్ వరకు గురుడు శుభుడు శని వత్సరమంతా పాపి। రాహువు ఫిబ్ర 8 వరకు పాపి। కేతువు వత్సరమంతా శుభుడు। స్వయంకృతాపరాధములను స్వీకరించ వలసి రావచ్చును।

ఆశ్లేష వారలకు:- 2జూన్ నుండి గురుడు శుభుడు। శని వత్సరమంత శుభుడు । రాహువు వత్సరమంతా పాపి। కేతువు డిసెం 5 నుండి పాపి। ప్రయత్నకార్యవిజయములను ఇచ్చును। మలిన వస్తువులతో జాగ్రత్తలు అవసరము।

శాంతి: నిత్యము నవగ్రహ ఆరాధన దక్షిణామూర్తి- దత్తాత్రేయ స్తోత్ర పారాయణలు మధ్య మధ్య కుజ- రాహువులకు జపదానములు ఉపకరించును।

సింహ రాశి ఫలితములు

మఘ 1, 2, 3, 4 పాదములు (మా, మీ, మూ, మే) పుబ్బ1, 2, 3, 4 పాదములు (మో, టా, టీ, టు) ఉత్తర 1వ పాదము (టే)

ఆదాయం-5 | వ్యయం-5 | పూజ్యత-7 | అవమానం-2

మీకు గురుడు వత్సరాది నుండి జూన్6 వరకు లాభమందు తామ్రమూర్తి- శ్రమ చూపి ప్రయోజనములు పొందుతారు। నాటి నుండి వ్యయమందు 31 అక్టోబరు వరకు రజతమూర్తి కొన్నిట మంచి కొన్నిట ఖర్చులు చూపును। నాటినుండి 24 జనవరి 2027 వరకు జన్మమందు సువర్ణమూర్తి ప్రయోజనమిచ్చును। నాటి నుండి వత్సరాంతము వరకు వ్యయమందు సువర్ణమూర్తి మిశ్రమ ఫలిమిచ్చును।

శని వత్సరమంతా లోహమూర్తిగా అష్టమమూన శ్రమ ఖర్చులనిచ్చును। రాహు- కేతువులు 7-1 రాశులందు 5-12-2026 వరకు సువర్ణమూర్తులు తదాది 6-12 రాశులందు తామ్ర మూర్తులు-స్వల్పప్రయోజనకారకం.

వేధగోచరముచే 2జూన్ నుండి గురుడు శుభుడు। శని వత్సరమంతా శుభుడు। రాహువు-కేతువులు 2ఆగష్టు నుండి పాపులు।

గోచార గ్రహసంచార ఫలితములు బహుసామాన్యంగా ఉన్నవి। వ్యక్తిగత జాతక పరిశీలనలు తప్పనిసరి చేయండి। ఆలోచించకుండా ఏ నిర్ణయము తీసుకోకండి ప్రయత్నములతో పనులను చేసుకోవాలి. ఇష్టత లేకపోయిన పనులకు అంకిత మవ్వాలి డబ్బు వస్తువుల విషయకంగా ఇతరుల చేతిలో మోసపోవు సూచనలు కలవు.

గృహమందు శుభకార్యములను నిర్వహించుట తద్వార వ్యయముల పెరుగుట వంటివి ఉంటాయి। ఆరోగ్యంపై ఆశ్రద్ధ చేయడం వలనపాతసమస్యలు తిరగబడు సూచనలున్నాయి। వైద్యము- వ్యాయమంపై నిత్యము శ్రద్ధ వహించుకోవాలి। ఋణము లను కొంత మేర తీర్చగల్గుతారు।

విద్యార్థుల నిరుత్సాహమునకు చెడు అలవాట్లకు, చెడు స్నేహములకు దూరముగా ఉంటు టార్గెట్ విధానములను పాటించుకోవాలి।

స్థిరాస్తులు క్రయ విక్రయములకు దూరముగానే ఉండండి। వ్యాపార విస్తరణలకు -అదనపు వృత్తులు చేపట్టుటకు ఆలోచనలు తప్పనిసరి. బదిలీలు ఇబ్బందికరమైనవిగా ఉంటాయి। రైతులకు సామాన్య ఫలితములుంటాయి।

వ్యాపారస్థులకు అ సం।।ము శుభాశుభ మిశ్రమముగా ఉండును।

ఏప్రియల్:- గ్రహసంచారములు మిశ్రమంగా నున్నవి। ఉద్యోగ-వ్యాపార-అంశాలు అన్ని బాగుండును। ఆర్థిక సర్దుబాటు తనములుంటాయి। ఆరోగ్యపరంగా కుటుంబములో అందరికీ ఎదో సమస్య వెంటాడుతూ ఉండగలదు। శని-కుజులు అష్టమ స్థితిచే మోసము నాశ్రయించు కోవాలి। మంచికి వెళ్ళితే చెడు ఎదురవ్వగలదు। స్వజన విరోధములు పెరగకలవు। లిటిగేషన్లకు మధ్యవర్తిత్వములకు దూరముగా ఉండండి వ్యాపారములందు క్రమంగా నిరాశాభావములు ఏర్పడకలవు.

మే:- గ్రహసంచారములు చికాకు కరముగా ఉన్నాయి। నిత్యకృత్యములందు ఆలస్యములచే అన్నిటా జాప్యములతో సాగవలసి ఉంటుంది। అప్పులు అపవాదముల వంటివి చికాకు పరచకలవు. కుటుంబమున మనస్పర్థలు కొనసాగుతాయి। ఉద్యోగ ములందు అదనపు బాధ్యతలు అధికారులచే వత్తిడికి గురిఅవుట, ఆధ్యాత్మికతలకు ప్రాధాన్యత నీయలేక పోవుట వంటివి ఉంటాయి। చిన్నతరహాప్రయాణములు ఎక్కువ చేయవలసి రావచ్చును.

జూన్:- 2న గురుని రాశి మార్పుచే అదనపు ఆర్థిక యిబ్బందు లేర్పడకలవు. చేబట్టిన పనులకు ఆటంకములు ఏర్పడు సూచనలు కలవు। ఉద్యోగ వ్యాపారములందు సామాన్యతలు ఉంటాయి। షార్ట్ జర్నీస్ ఎక్కువ చేయవలసి రావచ్చును। చెల్లింపులకు సర్దుబాట్లు చేయకల్గుతారు। ఇతరులను ఏమి ఆశించకుండా కర్తవ్యములకు అంకిత మగుట మంచిది। కళాశాలప్రవేశములకు అనుభవజ్ఞుల సలహాలుండేటట్లు జాగ్రత్తపడాలి।

జూలై:-గ్రహసంచారములందు మార్పులు అంతంత మాత్రమైన కుటుంబమున సమిష్టియత్నములు లుండును। ఆరోగ్యం ఆర్థికం వంటి వ్యవహారములందు జాగ్రత్తలు ఎక్కువ చేయాలి। ద్వితీయార్ధమందు 16న రవి రాశిమార్పుచే మరిన్ని జాగ్రత్తలు అవసర మవ్వగలవు। అధికారులతోను సహోద్యోగులతోను లౌక్యముగాసాగాలి। విద్యార్థులు క్రమశిక్షణలకు ప్రాధాన్యత నిచ్చుకోవాలి। క్రయ-విక్రయములందు తొందరతన ములు చూపకండి।

ఆగష్టు:- 2న లాభస్థానమునకు కుజుడు చేరుటచే కొన్నిట అనుకూలతలు గోచరించినా అన్నింటా జాగ్రత్తలు అధికం చేసుకోవాలి। అవసరములను సమర్థించు కోగల్గుతారు। కుటుంబమున ఆవేశ-కావేశముల ఎక్కువ ఉండకలవు ప్రభుత్వతరహా పనులను చేపట్టుకొని పూర్తి చేసుకోగలరు। దానధర్మాది కార్యక్రమాలతో ప్రధానంగా వ్యవహరించుకోగలరు। కోర్టువంటి పనులను ముగించుకొందుకు యత్నించుకోవాలి।

సెప్టెంబరు:-18 నుండి కుజుడు వ్యయరాశి సంచారముచే గ్రహసంచారములందు ప్రతి కూలతలు పెరుగుచున్నవి। ఖర్చులు అంచనాలనుమించుట, ఒత్తిడి పనిభారములుపెరిగి ఉత్సాహంగా వ్యవహరించుకోలేకపోవుట ఉంటాయి। స్లిప్స్ మెంట్లకు సూచనలున్నాయి. కుటుంబ నుండి అంతంత మాత్రపు సహాయ-సహకారములు పొందుతారు।

అక్టోబరు:- మాసారంభము నుండి తెలియని వత్తిడిలు-అనారోగ్యభావనలు ఖర్చులు పెరుగుట వంటివి ఉండకలవు, 17న రవి రాశిమార్పుచే పరిస్థితులందు కొన్ని మార్పులు గోచరించును। ఆర్థిక సర్దుబాటు జరుగుట ఆరోగ్యమందు చిన్నతరహా మంచి మార్పులు, వ్యాపార వ్యవహారములందు ఆటు పోట్లను సమర్థించుకొనుట వంటివి ఉంటాయి। కొందరికి స్థానచలనములు తప్పకపోవచ్చును।

నవంబరు:- మాసపూర్వార్ధమున గత మాసము వలే సామాన్య అనుకూలతలు కొనసాగకలవు. 12న జన్మమునకు కుజుడు 16న చతుర్థమునకు రవి చేరుచుండుటచే అన్నిపనులలోను ఆటంకములు ఎక్కువ గోచరించును। ప్రారంభించిన పనులను నిలుపదలచేయుట-కొత్తవి మొదలు పెట్టుట వంటివాటిచే కాలహరణములు ఏర్పరచు కొంటారు। కుటుంబమున కలహములు వివాదములు వంటివి పెరగకలవు- ఆర్థికంగా అధికమైన వత్తిడికి గురికాబడు సూచనలు కలవు।

డిసెంబరు:- బుధ-శుక్రసంచార అనుకూలతలచే చిన్నతరహా ప్రయోజనములు చూస్తారు। ఆహార-విహారాదులను సరిచేసుకోగల్గుతారు। కుటుంబమున వివాదములు సన్నగిల్లబడగలవు। అధికారులతో సఖ్యతలు ఏర్పడి ఉద్యోగములందు అంకితభావముచూపగలరు. గతమున నిలబడిన కొన్ని పనులను చేపట్టుకొని పూర్తిచేసుకోగల్గుతారు। ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తప్పనిసరి చేసుకొంటు ఖర్చులందు ఏకాగ్రతలు చూపుకోవాలి।

జనవరి:- గ్రహసంచారములు పరవాలేని విధముగా ఉంటు చిన్నతరహా ప్రయోజనములు ఇవ్వగలవు। ఆరోగ్యము-ధన-మిత్రలాభములు వంటివి ఏర్పడకలవు మనోనిశ్చియము లు ఏర్పడకలవు। సంకల్పబలంతో యత్నములు కొనసాగించండి। క్రయ-విక్రయము లందు, వాహనాదులతోను జాగ్రత్తలు తప్పని సరిచేసుకోండి। బంధుమిత్రుల రాకపోకలుం టాయి। విద్యార్థులకు వ్యాసంగములు చురుకుగా సాగకలవు। వాగ్దానములందు పున: సమీక్షలు తప్పనిసరి చేయండి।

ఫిబ్రవరి:- మాసపూర్వార్ధమున సామాన్య అనుకూలతలుండి 13న కుంభరవిచే అన్నిటా జాగ్రత్తలు తప్పని సరి చేయాలి। వృత్తి- ఉద్యోగ-వ్యాపారములందు ఆసక్తి కరముగా సాగాలి। కుటుంబ మున ఔషద సేవలచే అదనపు ఖర్చులు సూచితమగుచున్నవి। చెల్లింపులు పూర్తిచేసుకోనుట, రెన్యువల్స్ పూర్తిచేసుకొనుట వంటివి ఉంటాయి। విద్యార్థులకు వ్యాసంగములు చురుకుగా సాగుతాయి।

మార్చి:- గ్రహసంచారములు ప్రతికూలముగానే ఉన్నవి। మంచికి చెడు ఎదురైన ట్లుండును। కొన్ని వ్యవహారములు నష్ట-శ్రమలను మిగల్చకలవు। సంతాన వ్యవహారములు ఆందోళనకు గురిచేయుట, ప్రయత్నకార్య ఆలస్యములు, శ్రమకుతగిన గుర్తింపు ప్రయోజనములు లేకపోవుట వంటివిఉంటాయి। గౌరవమర్యాదలకు హానికల్గించు సంఘటనలు ఉంటాయి। స్థానచలన యోచనలు చేసుకొంటారు।

మఘువారికి:-18ఆగ నుండి 31అక్టో వరకు తిరిగి 24జన నుండి గురుడు శుభుడు। శని వత్సరమంతా శుభుడు రాహువు డిసెం5 నుండి పాపి। కేతువు 18మే వరకు పాపి। పూర్వార్ధమున ఈతి బాధలు ఉత్తరార్ధమున సామాన్యతలు ఉండును

పూర్వఫల్గుని వారలకు:-18జూన్ నుండి 18 ఆగష్టు వరకు గురుడు శుభుడు శని రాహు కేతువులు వత్సరమంతా శుభులు। ఖర్చులెక్కువ గౌరవములు తక్కువ శ్రమ చూపి ప్రయోజనములు పొందుతారు।

శాంతి: నిత్యము దుర్గాసప్తశతి పారాయణ చేసుకొంటు మధ్య మధ్య నవగ్రహ శాతిని చేయించుకొనుచూ ఆపదుద్ధారక స్తోత్ర పారయణ చేయుట మంచిది।

కన్యా రాశి ఫలితములు

ఉత్తర 2, 3, 4 పాదములు (టో పా, పి) హస్త 1,2,3,4 పాదములు
(పూ, ష, ణ, ఠ) చిత్త 1, 2, పాదములు (పే, పో)

ఆదాయం-8	వ్యయం-11	పూజ్యత-3	అవమానం-3

మీకు గురుడు వత్సరాది నుండి 2జూన్ వరకు రాజ్యమందు రజతమూర్తిగాను నాటినుండి 31 అక్టోబరు వరకు లాభమందు లోహమూర్తిగాను మిశ్రమఫలప్రదాత నాటి నుండి 24 జనవరికు వ్యయమందు తామ్రమూర్తిగాను, నాటి నుండి లాభమందు లోహమూర్తిగా యత్నీకృతములు సుమారుగా నిచ్చును.

శని వత్సరమంతా సప్తమమున తామ్రమూర్తిగా శ్రమ-వ్యయముల నిచ్చును. రాహు-కేతువులు 5డిశెంబరు వరకు 6-12 రాశులందు రజతమూర్తులుగాను నాటి నుండి 5-11 లందు రజతమూర్తులుగా శుభములిచ్చును.

వేధగోచారంచే 2జూన్ వరకు గురుడు శుభుడు. శనిరాహు కేతువులు వత్సరమంతాశుభులు.

సాముదాయకంగా సంవత్సర ప్రారంభమున ఒకటి రెండు నెలలు సామన్యంగా సాగి తదుపరి ఆటంకములు కల్గుచున్న ఉపయుక్తముగా రోజులు సాగకలవు సమస్యలు గోచరించుచున్న సమర్థించు కొనుచు వృద్ధి చెందుతారు. ఆర్థిక స్థితిని సమతుల్యత చేసుకోగలరు. జూన్ అక్టోబరు మాసముల మధ్య వివాహాది శుభములు సిద్ధించుట ఉద్యోగములు ఏర్పడుట, వ్యాపారములందు- జీవన విధానములందు ఆశక్తి కల్గుట వంటివి ఉంటాయి. నవంబరు డిశెంబరు లందు అధికభాగము చికాకులతో సాగుతు శని రాహువులచే ధనమునకై యిబ్బందులు ఇతరులచే మోసపోవుట అనారోగ్యలోపాలు వంటివి ఉంటాయి. వ్యాపారులు చెల్లింపులు- పెట్టుబడులందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకో వాలి. జనవరి నుండి తిరిగి అభివృద్ధి సంఘము లందు గౌరవమును ఏర్పరచుకోగలరు.

ఉద్యోగులకు సహోద్యోగులచేత - సహాయకులచేత చికాకులుంటున్న స్వయం ప్రతిభను చూపగల్గుతారు. ప్రయోషన్లు బదలీలు వంటివి సాధారణంగాఏర్పడకలవు.

వ్యాపారులందు పోటితత్వమునకు దూరంగా ఉండాలి. పనివారుచే యిబ్బం దులు ఎక్కువుగా ఉండకలవు.

విద్యార్థులు ప్రణాళికాయుతముగా సాగాలి. వ్యాసంగములకు గురువులచేత స్నేహవర్గముచే అంతరాయము లుండకలవు. మెలకువలు పాటించుకోవాలి.

కర్షక కార్మికులకు నయనా నందములు మిగలకలవు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులకు గురికాబడుతు ఉంటారు.

ఏప్రియల్:- మాసాదిగా సప్తమ అష్టమములందు పాపగ్రహ సంచారములచే అన్నింటా జాగ్రత్తలకు ప్రాధాన్యత నిచ్చుకోవాలి. ఖర్చులందు ఆహార స్వీకరణలందు నియంత్రణలు అవసరము. ప్రయాణముల వలన- వాహనములచేత బుద్ధి మాంద్యము చేత ఇబ్బందులుండకలవు వృత్తి-ఉద్యోగములందు ఇబ్బందులు రచ్చకెక్కగల సూచనలుగలవు, వస్తు జాగ్రత్తలకు ప్రాధాన్యత నీయండి. విద్యార్థులు ప్రణాళికా బద్ధముగా సాగాలి.

మే:- బుధ-శుక్ర సంచారములు అనుకూలించుటచే కొంత అనుకూలములుండి ఎక్కువ శాతము ప్రతికూలములుండకలవు. మానసిక ఉత్సాహములు ఉద్దేశ్యములు ఉన్న సహకరించని ఆరోగ్యస్థితిచే గతమువలే సాగకలదు. కుటుంబ వ్యక్తులచే సహకార లోపత్వములు-వాహన- యంత్రాదుల రిపేర్లు, అవసరములను సమర్థించుకోలేని స్థితులు ఉంటాయి. ముఖ్యమనుకొన్న పనులను కొంతకాలము వాయిదా వేసుకోండి.

జూన్:- 2న కర్కా గురుడు, 15న మిథు రవి ప్రయోజనము ఇచ్చేవారు అగుటచే మాసారంభమున ఉన్న స్థితులు 2వ వారమునుండి క్రమముగా అనుకూలించును. అనారోగ్యబాధలు తగ్గకలవు ఉపకరించని వ్యక్తులను అంశాలను పక్కనపెట్టిస్వీయ ఆలోచనలు అమలు చేసుకోగలరు. కుటుంబమున అవగాహనలు పెరుగుతాయి. విద్యార్థులకు ఊహించని విధముగా కళాశాలప్రవేశములు ఏర్పడకలవు. అవసరములను సమర్థించుకొనునట్లు ఆదాయవృద్ధి ఉండగలదు.

జూలై:-గ్రహసంచారములు ప్రోత్సాహకరముగా ఉన్నవి. కుటుంబమున సమిష్టి నిర్ణయములు తీసుకోగలరు, కొద్ది ఋణశాతములు పెరిగినా ప్రయత్నించుకొనుచున్న వాటిలో అనుకూలతలు పొందకలరు. వృత్తి-ఉద్యోగ-వ్యాపారము లందు మిశ్రమోన్నత ఫలితములు ఏర్పరచుకొనుట గతమందు నిలచినవి పూర్తిచేసుకొనుట వంటివి ఉంటాయి. విద్యార్థులకు నిరుద్యోగులకు అవకాశములు కలసి రాగలవు

ఆగష్టు:- గ్రహసంచారములందు మార్పులు ప్రయోజనమివ్వకలవు, జన్మ శుక్రుడు 2న దశమ కుజస్థితి అనుకూల ఫలితమునిచ్చును. కుటుంబమున వాత్సల్యములు వృద్ధిచెందుట, క్రయ-విక్రయములందు లాభములు పొందుట, షార్ట్ జర్నీస్ ఎక్కువ చేయవలసి రావుట వంటివి ఉంటాయి. సద్గంధ పఠనములు నూతన మిత్రత్వములు ఏర్పడుట వంటివి ఉంటాయి. వృత్తి- వ్యాపారములందు నెలవారి చెల్లింపులను పూర్తిచేసుకోగల్గుతారు.

సెప్టెంబరు:- నెలంతా రవి-శని సంచారముల ప్రతికూలతలచే పని వత్తడిలు పెరిగి తొందరతనములకు గురికావుట, శారీరికంగా అలసటలకు గురికావుట వంటివి ఉంటున్న క్రమ విధానములు చూపుకొని ప్రయత్న అనుకూలతలను చూపగల్గుతారు. ఆదాయములు ఒప్పందములు, అదనపు పెట్టుబడులుంచుట, విద్యార్థులు ఉన్నత విద్యలకై అర్హత సాధించుట వంటివి ఉంటాయి.

అక్టోబరు:-చిన్నతరహా పట్టుదలలు-క్రమశిక్షణ చూపగల్గితే నెలంతా అనుకూలతలు చూస్తారు. కేరీర్ పరంగా గుర్తింపులు పొందగలరు. ప్రభుత్వ తరహా అనుమతులు బంధుమిత్రుల వత్తిడిలు తగ్గుట వృత్తి-వ్యాపారముల పట్ల ఉత్సాహములు కల్గుట వంటివి ఉంటాయి. విద్యార్థుల పోటి పరీక్షలందు రాణించకలరు. భూ గృహ- లావాదేవీలను సరిచేసుకోగల్గుతారు. వ్యాపారులకు నూతన కాంట్రాక్టులు ఏర్పడకలవు.

నవంబరు:-మాసారంభమున సామాన్యతులండి 12న కుజుడు వ్యయరాశి గతుడు అగుటచే పూర్వార్ధమున అనుకూలతలు క్రమముగా తగ్గుసూచనలుకలవు వృత్తి- ఉద్యోగములందు మంచి చెడులు సరిసమానంగా ఉంటాయి. ప్రయాణములందు పెట్టబడులందు జాగ్రత్తలవసరము. మాసాంతమున అనారోగ్యభావనలు- ఔషధ సేవలు వంటివి ఉండకలవు స్నేహవర్గము నుండి శత్రువర్గమును చేరువారుండగలరు. విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించుకోవాలి.

డిసెంబరు:- 5న రాహు కేతువుల రాశిమార్పులచే వ్యాపార-వ్యవహారములు చేసుకోనువారు ఎక్కువ జాగ్రత్తలు పాటించుకోవాలి. ఆరోగ్య-ఆర్థికములందు సామాన్యతలు కొనసాగేటట్లు అన్నిటా పునరాలోచనలకు ప్రాధాన్యత నిచ్చుకోవాలి. కుటుంబమున ఆప్యాయత-అనురాగములు కొనసాగుతాయి. విద్యార్థులు ప్రణాళికాయుతముగా సాగవలసి ఉంటుంది. ఇచ్చి పుచ్చుకొను విషయములకు సరైన ఆధారములు ఉండేటట్లు జాగ్రత్తలు పాటించుకోవాలి ఇతరుల ఆంతరంగి కలములకు దూరంగా ఉండుట మంచిది.

జనవరి:- గ్రహసంచారములు 3డింట 2వంతులు ప్రతికూలముగా ఉంటు 24న గురుని రాశిమార్పు ఉపకరించకలదు. ఈనెలలో అదనపు వ్యవహారములను చేపట్టు కోక ఉన్నవి నిలబెట్టుకొనురీతిలో సాగుటమంచిది. హామీలకు అనువైనసమయముకాదు. చిన్నపనైనా వ్యక్తిగత పర్యవేక్షణలు ఉండేటట్లు జాగ్రత్తపడాలి. కుటుంబమున సామరస్య తలు చూపుకోండి. కుజసంచార ప్రతికూలతలకు కుజశాంతి తప్పని సరిచేయండి.

ఫిబ్రవరి:- మాస పూర్వార్ధమున మిశ్రమగోచార స్థితిఉన్నది. సంతాన వ్యవహారము లందు చికాకులు పెరుగుతాయి. ఆర్థిక ఆరోగ్యములు గౌరవములు అనుకూలము. నూతన పనులకు ప్రతికూల సమయము. గతహామీలు వంటివి మీదపడకలవు. విద్యార్థు లు, నిరుద్యోగులు వ్యాసంగములకు అంకితమైతే శుభఫలితములు ఏర్పరచు కోగలరు. ఉద్యోగవ్యాపారములందు మార్పులు కోరుకోకుండుట ఉపకరించకలదు.

మార్చి:- గ్రహసంచారములు ప్రతికూలమిచ్చేవిగా ఉన్నవి. ఉహించుకొన్నదానికి వ్యతిరేక ఫలితములంటాయి. తరచు కార్యటంకములు, అనారోగ్యభావనలు విమర్శ- ప్రతివిమర్శలు వంటివి ఎదుర్కోవలసి ఉంటుంది. శుభకార్య నిర్వాహణలకు అదనపు ఋణములు చేయవలసి రావచ్చును. యంత్ర-వాహనములతో జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి విద్యార్థులు ప్రణాళికాయుతముగా సాగాల్సిఉంటుంది.

ఉత్తరఫల్గుని వారలకు:- మీకు 18 జూన్ వరకు గురుడు శుభుడు. 17 మే నుండి 9 అక్టో వరకు శని పాపి. రాహు-కేతువులు వత్సరమంతా శుభులు. మనోధైర్యములుండి తలపెట్టుకొన్నవి నెమ్మదిగాసాగుతాయి.

హస్తవారలకు:- గురుడు వత్సరమంతా పాపి. వత్సరాది నుండి 17మే వరకు తిరిగి 9అక్టో నుండి ఫిబ్రవరి8 వరకు శని పాపి. రాహు కేతువులు వత్సరమంతా శుభులు. గౌరవభంగములుండి, పనులకు అంతరాయ ములుండకలవు

తుల రాశి ఫలితములు

చిత్త 3,4 పాదములు (రా,రి) స్వాతి 1,2,3,4 పాదములు
(రూ,రే,రో,తా) విశాఖ 1,2,3 పాదములు (తీ,తూ,తే)

ఆదాయం-5 వ్యయం-14 పూజ్యత-6 అవమానం-3

మీకు గురుడు వత్సరాది నుండి 2జూన్ వరకు భాగ్యమందు లోహమూర్తిగా శుభుడు నాటి నుండి 31 అక్టోబరు వరకు రాజ్యమందు తామ్రమూర్తిగా శ్రమమిగుల్చును। నాటి నుండి 24 జనవరి వరకు లాభమందు రజతమూర్తిగా ప్రయోజనమిచ్చును। నాటి నుండి వత్సరాంతము వరకు తిరిగి రాజ్యమందు సువర్ణమూర్తిగా శ్రమలిచ్చిన సుఖమిచ్చును।

శని వత్సరమంతా షష్ఠమందు సువర్ణమూర్తిగా మంచి ఫలితములిచ్చును। రాహు కేతువులు5-11 రాశులందు లోహమూర్తులుగా మేలిచ్చును। 5-12-2026 వరకు, తదాది 4-10రాశులందు సువర్ణమూర్తులుగా శ్రమ-సుఖము సమానముగా నిచ్చును।

వేధగోచారంచే వత్సరమంతా గురుడు పాపి। శని-రాహు కేతువుల వత్సరమంతా శుభులు।

సాముదాయకంగా అధికశాతం అనుకూలఫలితములు చూస్తారు। గతసంవత్సరం కంటే అనుకూలతలు చూడగలరు। ఆరోగ్యపరంగా మంచి మార్పులు చూడగలరు। ప్రయత్నించుకొని ముందుకుసాగు ఆలోచనలు చేసుకొంటారు। నూతనఉద్యోగ వ్యాపార యత్నములు ఫలిస్తాయి। ఆర్థికంగా ఉత్సాహకరమైన స్థితులు చూస్తారు। అవసరములకు తగిన సర్దుబాట్లు ఉంటాయి। బంధువర్గ వివాదములను దూరం చేసుకొంటారు। శత్రు బాధలు వంటివి తగ్గకలవు। ద్వితీయార్ధములో గురు-కుజులు ఉపకరించు వారగుట చే స్థిరాస్తి కొనుగోలు యత్నములు సిద్ధిస్తాయి। జనవరి నుండి పంచమ రాహువుచే మనోధైర్యములు అంతంతమాత్రమైన ఉత్సాహముగా వ్యవహరించుకోగల్గుతారు।

విద్యావిషయకంగా అనుకూలతలున్నాయి। ఉన్నత విద్యలకై విదేశీయాన అనుకూల తలు ఏర్పడకలవు। నూతన ఉద్యోగయత్నములు- వివాహప్రయత్నములు అను కూలించును।

వ్యాపారస్తులు అదనపు అనుమతులకై చేయుయత్నములందు జాగ్రత్తలు పాటించు కోవాలి। లాభములు అనుకూలంగా ఉంటాయి।

రైతులకు రెండు పంటలందు మంచి రాబడులుండును। ఋణములను కొంత మొత్తము తీర్చగల్గుతారు।

రాజకీయనాయకులకు పదవీలాభములు ఏర్పడకలవు। ఉన్నత పదవులను చేజిక్కించుకోగల్గుతారు।

ఏప్రియల్:-గ్రహసంచారములు 3వంతులు అనుకూలము। పంచమరాహుస్థితిచే మానసికంగా అధైర్యములకు లోనగుట లేదా చికాకుతనములు ప్రదర్శించుట వంటివి ఉంటాయి। వృత్తి-ఉద్యోగములు ఇతోధిక వృద్ధితో సాగకలవు। కుటుంబవ్యక్తుల మధ్య అంతరాయములుంటాయి। అదనపు వ్యాపార వ్యవహారములకు దూరంగా నుంటు వ్యవహరించుకోవాలి। నిరుద్యోగులకు అనుకూల సమయమయినా ఇంటర్వ్యూలందు చెప్పలేని స్థితులుంటాయి। ఆదాయములు అవసరములకు సరిపడునట్లుండును।

మే:- 11న మేష కుజస్థితి నెలంతా రవి రాహువుల ప్రతికూల సంచారం 14 నుండి శుక్రుని శుభసంచారములు ఉన్నవి కుటుంబమున అంతంతమాత్రపు సఖ్యత లుంటాయి। ఆదాయములు అనుకూలమైన ఖర్చులు అధికము। ఆరోగ్యపరంగా ప్రతి కూలస్థితులు ఔషధసేవలు ఉండుట వంటివి ఉంటాయి। గత పొరపాట్లకు మనోచింత నలు పెరగకలవు। విద్యార్థులకు మధ్యమ సంతృప్తి ఉంటుంది। ఇతరుల శ్రమ కష్టార్జి తములను హేలనచేయు సూచనకలవు

జూన్:- మాసాదిగా 2న గురిని రాశిమార్పు ఉన్న కుజుని సప్తమ అష్టమ రాశి సంచారముచే మోనము నాశ్రయించుట మంచిది. విరోధభావములు పెంచుకొంటారు। పలుకుబడి ప్రత్యర్థులపై ఉపయోగించ చూస్తారు। ప్రయాణములందు వాహన రిపేర్లు వంటివి ఏర్పడకలవు। స్వజన విరోధములు పెరగకలవు. లిటిగేషన్లకు పెద్దమనిషి తరహా ప్రాతలకు దూరముగా ఉండాలి।

జూలై:- మాసమంతా అష్టమ కుజసంచారము అనారోగ్యకరస్థితులుంటాయి। ఆలోచనలు సరిగా చేయలేక పోతారు। వృత్తి-ఉద్యోగములందు వత్తిడిలు పెరుగుట అధికారులను సమాధాన పరచుకోలేకపోవుట, కుటుంబమున ఎవరితీరు వారిదిగా నుండుట వంటివి ఉంటాయి। భావ వ్యక్తికరణలందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి సంతానపు ప్రతికూల ఆలోచనలు విమర్శ ఇరకాటమునకు గురిచేయకలవు.

ఆగష్టు:- పూర్వార్ధమున సామాన్యతలకై యత్నించుకోవాలి। ద్వితీయార్ధమున మంచి మార్పులు చూడగలరు। తలపెట్టుకొన్నవి కొంచెమటుయిటుగా పూర్తిచేసుకోగల్గుతారు। ఉద్యోగులకు బదీలిలచే ఉపకారములుంటాయి। వాగ్దానములను అమలుచేయకల్గుతారు। వ్యాపార-వ్యవహారములందు ఆటుపోట్లను సమర్థించుకోగల్గుతారు। తలపెట్టుకొన్న ప్రయాణములను-పనులను సకాలంలో పూర్తిచేసుకోగల్గుతారు।

సెప్టెంబరు:- రాహుకేతర గ్రహములన్ని అనుకూలంగా ఉన్నవి। ప్రయత్నములను వేగవంతము చేసుకొంటారు। ఆటంకములను అధికమించుటయే కాక అన్నిటా మీదైన ముద్ర వేయగల్గుతారు। స్థలము ఇల్లు వంటి క్రయ-విక్రయములు అనుకూలిస్తాయి। శత్రువర్గము వారిపై అధికారము సాధించకల్గుతారు। ముఖ్యవ్యవహారములందు క్రియా శీలకంగా వ్యవహరించుకోంటారు। ఋణసమస్యలను అధిగమించే ప్రయత్నములు చేసుకోగలరు.

అక్టోబరు:- నెలంతా జన్మ-వ్యయములదు రవి,పంచమ రాహువు ప్రతికూలురు ఇతరులను గుడ్డిగా నమ్మక ఆలోచనలతో సాగాలి। ఉద్యోగములందు అధికార్లతో జాగ్రత్తలు పాటించుకోండి। శారీరిక -మానసిక ఇబ్బందులను అధికమించవలసి ఉంటుంది। సంకల్ప సాధన దిశగా సాగగల్గితే ప్రయోజనములుంటాయి। బంధు-స్నేహవర్గ మున విందులందు పాల్గొనకలరు। ఇంటా-బయటా సాధారణ అనుకూలతలు కొనసాగుతాయి।

నవంబరు:- ఈ నెలయందు గ్రహసంచారములచే అన్నిట అనుకూలతలు పెంచుకోగలరు। చేపట్టుకొన్న పనులు పూర్తవతాయి। కుటుంబమున సామరస్యతలు నెలకొంటాయి। వృత్తి- ఉద్యోగ-వ్యాపారములందు మీదైన తరహాలో గుర్తింపు లేర్పరచు కోగలరు। ఆర్థిక ప్రయోజనములు సిద్ధిస్తాయి। నూతన వ్యాపార-వ్యవహారములను ప్రారంభించు కోగలరు। విద్యారులు పోటీ పరీక్షలలో సంతృప్తిపొందుతారు.

డిసెంబరు:- 5న రాహు-కేతువుల రాశిమార్పులున్న ప్రయోజనములు పొందగలరు। ఆదాయ-వ్యయలు సరిసమానంగా ఉంటాయి। ఊహించని విధముగా గౌరవములు పొందకలరు। బంధుమిత్రుల రాకపోకలుంటాయి। వ్యక్తిగతమైన ప్రయోజనములు ఏర్పరచుకోగలరు। మానసిక గందరగోళ స్థితులున్న మనోధైర్యములతో వ్యవహరించు కోగల్గుతారు భూక్రయ-విక్రయములు వంటివి ఏర్పడతాయి। విద్యార్థులకు మంచి మార్గదర్శకులు ఏర్పడకలరు కుటుంబమున చిన్న తరహావిందులు నిర్వహించకలరు।

జనవరి:-గ్రహసంచారములు అనుకూలముగా కొనసాగుచున్నవి। అన్నిరంగముల వారికి కలసివచ్చుకాలము వృత్తి-ఉద్యోగ-వ్యాపారములందు నూతన అవకాశము లేర్పడ తాయి। ఖర్చులకు తగినట్లు ఆదాయములుంటాయి। వివాహ-ఉద్యోగ విషయము లందు మనసోద్దిష్టతలు నెరవేరుతాయి। నూతన పనులను ప్రారంభించకల్గుతారు। వాహన ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసుకొంటారు।

ఫిబ్రవరి:- చతుర్థ-పంచమములందు రవి సంచారము చేకొన్నిట ప్రతికూలములు చూడవలసి రావచ్చును। వృత్తి-వ్యాపార-ఉద్యోగములందు మిశ్రమఫలితములుంటాయి। బంధుమిత్రుల ఉత్సాహము నందు పాలు పంచుకోగలరు। విద్యార్థులకు వ్యాసంగములు చురుకుగా సాగుతాయి। కుటుంబమున ఏకవాక్యతలున్నప్పటికి ఎవరితీరువారిదిగా నుండగలదు। ఇంటా-బయటా చేర్పు మార్పులను ఆహ్వానించకలరు।

మార్చి:- గతమాసమువలే మిశ్రమఫలితములు చూడగలరు। వృత్తి-ఉద్యోగ- వ్యాపార ములపట్ల ఆసక్తి కొనసాగకలదు। నూతన పనులను చేపట్టక ఉన్నవి నిలబెట్టు కొనురీతిలో వ్యవహరించుకొనుట మంచిదికాగలదు। అన్నిటా వ్యక్తిగత పర్యవేక్షణలు ఉండేటట్లు జాగ్రత్తపడాలి। క్రయ-విక్రయములు అనుకూలించును। విద్యార్థులకు అనుకూల సమయమే। సంతానపు మొండి వైఖరి చికాకు పరచకలదు।

చిత్త వారలకు:- మీకు 2జూన్ నుండి గురుడు శుభుడు, శని రాహువులు వత్సర మంతా శుభులు। కేతువు డిశెం 5నుండి శుభుడు, మధ్య-మధ్య చిన్న-చిన్న చికాకులున్న ఉత్సాహముగా వ్యవహరించుకోగలరు।

స్వాతి వారలకు:- మీకు గురుడు వత్సరమంతా పాపి। శని-కేతువులు వత్సరమంతా శుభులు। 2ఆగష్టు వరకు రాహువు పాపి। సాధారణ వ్యవహారములు అనుకూలించి విందులు -వ్యసనములకు ఖర్చులెక్కువ చేయగలరు।

విశాఖ వారలకు:- మీకు గురుడు వత్సరమంతా పాపి। శని-కేతువులు వత్సమంతా శుభులు 2 ఆగష్టు నుండి రాహువు పాపి। అన్నిటా తగుజాగ్రత్తలు పాటించుకొంటు తెగేదాక లాగకుండా సాగాలి।

శాంతి: నిత్యము నవగ్రహారాధన ।దైవదర్శనములకు ప్రాధాన్యతనిచ్చి దుర్గా సప్తశతి- శ్రీరామ పట్టాభిషేక స్వర్గ పారాయణ చేసుకొనుట మంచిది।

వృశ్చిక రాశి ఫలితములు

విశాఖ 4వ పాదము (తో)అనూరాధ 1,2,3,4 పాదములు(నా,నీ,నూ,నె)
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు (నో,యా,యీ,యు)

ఆదాయం-11 | వ్యయం-5 | పూజ్యత-2 | అవమానం-6

మీకు గురుడు అష్టమమందు 2జూన్ వరకు తామ్రమూర్తిగా శ్రమకారి. నాటినుండి శుభకారిగా భాగ్యమందు రజతమూర్తి 31అక్టో వరకు నాటి నుండి 24 జనవరి వరకు రాజ్యమందు లోహమూర్తిగా ఆశచూపి నీరుగార్చును నాటి నుండి వత్సరాంతము వరకు భాగ్యమందు తామ్రమూర్తిగా శ్రమలను మిగుల్చును।

శని వత్సరమంతా పంచమమున రజతమూర్తిగాను సుమారు శుభకారి. రాహు- కేతువులు 5-12-2026 వరకు 4-10 రాశులందు తామ్రమూర్తులుగాను నాటి నుండి 3-9రాశులందు లోహమూర్తులుగా సంచరించుచు శ్రమ అపోహలనిచ్చును।

వేదగోచారంచే వత్సరమంతా గురుడుపాపి శని-రాహు-కేతువులు వత్సరమంతా శుభులు।

సాముదాయకంగ జూన్ మొదలు అక్టోబరు వరకు గురుబలము అనుకూలంగా ఉంది। మిగిలిన కాలము గురుబలము అంతంత మాత్రముగా ఉండుటచే ప్రతీప్రయత్న మునకు పట్టుదలలు జోడించుకోవాలి। ఆరోగ్యమందు మధ్యమధ్య చికాకులుండకలవు। అన్నిటా తగుమాత్రముగా వ్యవహరించుకొంటూ వాయిదా విధానములకు దూరముగా నుండి కర్తవ్యములకు అంకిత మవ్వాలి। బంధుమిత్రులతో విరోధములు పెరిగి మనోధైర్య ములకు దూరమగు సూచనలు కలవు. జాగ్రత్తలు తీసుకోవాలి స్వయం కృతాపరాధములు ఏర్పరచుకోకుండా విద్యా యత్నములు- విదేశీ ప్రయత్నములు కృషిచే అనుకూలిస్తాయి।

వృత్తి-ఉద్యోగలకు కొంతకాలము నిరుత్సాహంగాను కొంతకాలము ఉత్సాహంగాను వార్షికాంతమునకు వృద్ధి ఏర్పడకలదు।

వ్యాపారులకు ఈ సం॥ కూడా సామాన్య ఫలితములుంటాయి ఆశించి భంగపడక రోటేషన్లకు ప్రాధాన్యత నిచ్చుకొనుట మంచిది।

రైతులకు మొదటి పంట సామాన్యంగా ఉండి 2వ పంట లాభసాటిగా ఉండకలదు। కొన్ని ఋణములను తీర్చుకోగల్గుతారు।

రాజకీయ నాయకులకు ప్రయత్న అనుకూలతలుండి చిన్న తరహా ప్రయోజనములు ఏర్పరచుకోగలరు।

ఏప్రియల్:-గ్రహసంచారములు సామాన్యఫలితములిస్తాయి। పూర్వార్ధమున ప్రయత్న భంగములుండి, ఆలోచనలందు స్పష్టత లేకపోవుట, ఆనారోగ్యభావనలు ఎదుర్కోనుట వంటివి ఉండకలవు ద్వితీయార్ధమున ప్రముఖులతో పరిచయములు వ్యాపకములు వృద్ధి చెందుట, స్వగృహారిపేర్లు, అద్దెయిల్లు మారుట, ప్రయాణములు ఎక్కువ చేయవలసి రావడం వంటివి ఉంటాయి। విద్యార్థులు అంకితభావముతో సాగాలి।

మే:- గ్రహసంచారములు మిశ్రమప్రయోజనములు యిస్తాయి। సంకల్పములు ఏర్పరచుకొని యత్నించుకోవాలి। ఆదాయవ్యయాలు సమానంగా ఉంటాయి। ద్వితీయార్ధమున కుటుంబమున ఏకాకృములుంటాయి। అధికారులతో సయమనమలకు ప్రాధాన్యత నీయండి. ప్రయత్న అనుకూలతలకు శ్రమలు చూపుకోవాలి। అగ్రిమెంట్లు రెన్యువల్స్ వంటివి పూర్తిచేసుకోగల్గుతారు। భాగస్వామిక వ్యాపారులు జాగ్రత్తలు పాటించుకోవాలి।

జూన్:- ఈ నెలలో శుభాశుభ మిశ్రమ ఫలితములుంటాయి। భాగ్య గురునిచే క్రమంగా ఆదాయములు పెరుగుట, ఊహించని విధముగా గౌరవములు పొందుట వంటివి ఉంటాయి। బంధుమిత్రుల రాకపోకలుంటాయి। వృత్తి-ఉద్యోగము లందు గత యిబ్బందులను అధిగమించ కల్గుతారు। ప్రయత్నకార్యములు ఆగి-ఆగి సాగిన ప్రయోజనములు పొందుతారు। 20న కుజుని రాశి మార్పుచే కుటుంబమున సఖ్యతలందు మార్పు లేర్పడగలవు।

జూలై:- సప్తమ కుజుడు పంచమ శని అష్టమ భాగ్యములందు రవి సంచారము వెరశి అన్నిటా జాగ్రత్తలను పాటించుకోవాలి। కుటుంబమున ఎవరితీరు వారిదిగా ఉండటమేకాక అనారోగ్యములను ఎదుర్కోవలసి ఉండును। ఉద్యోగములకు గురికాకుండా జాగ్రత్తల వసరము। అర్థికంగా క్రమంగా వృద్ధిదేర్పరచుకొనుట, నిరుద్యోగులకు ప్లేసుమెంట్లు ఏర్పడుట వంటివి ఉంటాయి। అధికార్లతోను తోటి ఉద్యోగులతోను జాగ్రత్తలు తప్పనిసరి చేయండి।

ఆగష్టు:- 2న అష్టమ కుజ స్థితిచే ప్రతికూలతలు పెరుగుతాయి। కుజునకై శాంతి నిర్వహించుకొనుట మంచిది। ఆరోగ్యమునకై ఖర్చులు పెరుగకలవు। వృత్తి-ఉద్యోగ- వ్యాపారములందు సాధారణతలు కొనసాగకలవు కుటుంబపెద్దలు వంటి వారిచే సహకార ములు ఏర్పరచుకోగలరు। విద్యార్థులకు విదేశీ యానములు వంటివి ఏర్పడకలవు, సోదర-బంధువైరములు కలుగును। మధ్యవర్తిత్వములకు హామీలుండుటకు దూరముగా ఉండండి।

సెప్టెంబరు:- గ్రహసంచారము లందు మార్పులచే మూడింట ఒక వంతు అనుకూలము ప్రయత్నములకు నిరాశభావములకు దూరముగా ఉండండి। విద్యార్థులకు వ్యాసంగములు చురుకుగా సాగుతాయి। అవివాహితులకు- నిరుద్యోగులకు శుభవార్తలుంటాయి। తోటి వారితోను అధికార్లతోను జాగ్రత్తలు పాటించుకోవాలి మాసంతమున ప్రమాణములు ఎక్కువ చేయవలసి రావచ్చును।

అక్టోబరు:-గ్రహసంచారములు మూడింట 2వంతులు ఉపకరించును। ప్రయత్న ములు ఆటుయిటుగా సాగిన అనుకూలిస్తాయి। ఆదాయములు అవసరములకు సరిపడు నట్లుండును। కుటుంబమున మీరంటే గౌరవభావములు పెరగకలవు। చిన్నతరహ పనైనా మనస్సు స్థిమితంగా ఉన్నప్పుడే చేపట్టుకోండి। చెల్లింపులను పూర్తిచేసుకోగలరు। తరచు షార్టుజర్నీస్ చేయవలసి యుటుంది। శ్రమను నమ్ముకుంటే విద్యార్థులకు ప్రయోజన ములు ఉండును।

నవంబరు:- వ్యయ -జన్మములందు రవిసంచారముచే శుభా శుభములుండకలవు। వృత్తి-ఉద్యోగములందు ఉత్సాహములుంటాయి। అంకితభావములు అవసరము। ఖర్చు లను సమర్థించుకొనునట్లు అవకాశములేర్పడగలవు అవకాశములను అందిపుచ్చు కోగ ల్గుతారు। పుణ్యకార్య ఆసక్తి ఏర్పడకలదు। రావలసినవి వసూలవ్వకలవు। నిర్మాణపు పనులను చేపట్టుకోగల్గుతారు। విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు ఏర్పడకలవు।

డిసెంబరు:-5న రాహు కేతువుల రాశిమార్పులచే ఆదనపు ప్రయోజనములు మనోధైర్యములు ఏర్పడుట వంటివి ఉంటాయి। ఆక్మికధనలాభం, మనోల్లాసము, స్థిరచరాస్తుల అభివృద్ధి, వాహన, గృహ సౌకర్యములు ఏర్పరచుకొనుట వంటివి ఉంటాయి। ఇంటా-బయటా మీ మాటకు విలువ పెరగకలదు। వృత్తి-ఉద్యోగ వ్యాపారములందు మనోభీష్టతలు నెరవేరకలవు। కుటుంబ వ్యక్తులచే చిన్నతరహ ఇబ్బందులుంటాయి।

జనవరి:- గ్రహసంచారములు మిశ్రమప్రయోజనములను ఇస్తాయి। కొన్నిట ఆసక్తికరంగాను కొన్నిట నిరుత్సాహకరంగాను వ్యవహరించుకోగలరు। ఆదాయ- వ్యయాలు సరిసమనాంగా ఉంటాయి। పనివత్తిడి ఉండకలదు। వృత్తి-ఉద్యోగ- వ్యాపార ములందు సాధారణతలుంటాయి। భూ-గృహ వసతిలను ఏర్పరచుకోగల్గుతారు। ఇతరుల విషయములకు దూరముగా ఉండండి। పుకార్లు మానసిక ఇబ్బందుల నేర్పరచకలవు।

ఫిబ్రవరి:- గ్రహసంచారములు మధ్య మొన్నతంగా ఉన్నవి సంకల్పములను నెరవేర్చు కోగల్గుతారు। వృత్తి-ఉద్యోగములందు వృద్ధిని పొందగలరు। నూతన అవకాశములు పొందుట స్థిరాస్తుల ఏర్పాట్లు వంటివి ఉంటాయి। బంధుమిత్రుల ఉత్సాహములందు పాల్గొనకలరు। విద్యార్థుల ఆవివాహితుల-నిరుద్యోగుల కోరికలు తీరకలవు నూతన వ్యాపార వ్యవహారములను చేపట్టుకోగలరు। విదేశీయాన ప్రయత్నములు ఉపరించును।

మార్చి:- ఈ మాసము కూడ శుభదాయకముగా నుండకలదు। అన్నిట విజయము స్థిర చరాస్తులాభివృద్ధి ధన లాభము, మనోనిశ్చలత, కుటుంబమున ఆప్యాయతలు, ఉద్యోగులకు ప్రమోషన్లు ఏర్పడుట, అధికారులు మన్నత పొందుట వంటివి ఉంటాయి విద్యార్థులకు అనుకూల సమయము పోటి పరిక్షలలో సంతృప్తి ఏర్పడకలదు।

అనురాధ వారలకు:- 18ఆగ నుండి 31అక్టో వరకు తిరిగి 24జన నుండి ఆవత్సరం గురుడు శుభుడు। శని రాహువులు వత్సరమంతా శుభులు। డిసెం5 నుండి కేతువు పాపి। ప్రాణాళికా బద్ధముగా పాగుత-ఖర్చులను నియంత్రించుకోవాలి

జ్యేష్ఠ వారలకు:-వత్సరమంతా శని గురు-రాహు-కేతువులు పాపులు। అన్నిటా ప్రతికూలతలు ఉంటు ఔషధసేవలు మనోధైర్యములు సామన్యముగా ఉంటుట వంటివి ఉండగలవు

శాంతి: నిత్యము నవగ్రహారాధన ఆపదానుప్రహర్తారం శ్లోకంతో విష్ణుసహస్రం పారయణ చేసుకొనుట మంచిది



ధనూ రాశి ఫలితములు

మూల 1,2,34 పాదములు (యే,యో,భా,భీ,) పూర్వాషాఢ 1,2,3,4 పాదములు (భూ,ధ,ఫ,ఢా) ఉత్తరాషాఢ 1వ పాదము (భే)

ఆదాయం-14 వ్యయం-11 పూజ్యత-5 అవమానం-6

వత్సరాది నుండి 2జూన్ వరకు సప్తమున సువర్ణమూర్తిగాన యత్నకార్యసిద్ధినిచ్చును నాటి నుండి మిశ్రమ ఫలప్రదాతగా అష్టమమున సువర్ణమూర్తిగానే 31 అక్టోబరు వరకు తదాది మిశ్రమ ప్రమోజకుడుగా భాగ్యమందు తామ్రమూర్తిగా 24-1-2027 వరకు, తదాది వత్సరాంతము వరకు అష్టమమున రజతమూర్తిగా శ్రమతో కూడిన సామాన్య ఫలమిచ్చును।

శనివత్సరమంతా అర్ష్టమమున లోహమూర్తిగా శ్రమలను తలపించును రాహు- కేతువులు 5-12-2026 వరకు 3-9 రాశులందు రజతమూర్తులుగాను నాటి నుండి వత్సరాంతము వరకు 2-8 రాశులందు సువర్ణమూర్తులుగా మంచి చెడులు సమానముగా నిచ్చును।

వేధగోచారంచే వత్సరమంతా గురు-శనులు పాపులు। రాహుకేతువులు శుభులు।

మీకు గ్రహసంచారములు ఈ సం॥న ప్రతికూలముగా ఉన్నవి ప్రయత్నకార్యము లకు ఆటంకములు ఎదురగుట, ఖర్చులకు తగిన ప్రయోజనములు పొందలేకపోవుట బంధువర్గమున తేలికభావములు, స్వాప్తులురులుగా గుర్తింపులు పొందుట వంటివి ఉంటాయి। అనారోగ్యసమస్యలు వంటివి సెప్టె 18 నుండి నవం12 వరకు ఎక్కువ ఉండు సూచనలు కలవు। అన్నిటా స్థిరచిత్తముతో సాగాల్సి ఉంటుంది। అన్నిటా పట్టుదలలు తప్పనిసరిచేసుకోండి।

ఋణభారములు పెంచు సూచనలున్నాయి జాగ్రత్తలు తప్పనిసరి చేయండి। దుష్ట సహవాసములు-చెడు అలవాట్లు వంటివి ఆకర్షించకలవు.

వృత్తి-వ్యాపారములు నిర్వహించు వారు రోటేషన్లకు ప్రాధాన్యత నిచ్చుకోవాలి। చెల్లింపులు సకాలంలో జరిగేటట్లు జాగ్రత్తలు పాటించుకోవాలి।

విద్యార్థుల మిశ్రమ ఫలితములు పొందుతారు। గురుబలమునకై దత్తాత్రేయ ప్రార్థనలు నిత్యము చేసుకోవాలి। టార్గెట్ విధానములను పాటించుకోవాలి।

రైతులకు సామాన్యఫలితములుంటాయి। కాలప్రతికూలతలచే కొన్నిట నష్టములు పొందుసూచనలు కలవు.

రాజకీయ నాయకులు పదవీరక్షణ చర్యలు తీసుకొంటు ప్రజలకు అందుబాటులో నుండు ప్రయత్నములు చేసుకోవాలి।

ఏప్రియల్:- మాసాదిగా రవి-శనికుజల ప్రతికూలస్థితులున్నవి। గురుబలము కొనసాగుచుండుటచే బాధ్యతాయుతముగా వ్యవహరించుకొంటారు। విమర్శలకు ధీటుగా స్పందించకలరు। ఆదాయ వ్యయాలను సమీక్షించుకొంటు సాగకలరు। అనారోగ్యభావనలు ఎదుర్కోవలసి రావచ్చును। శుభములందు పాల్గొనుట, ఊహించు కొన్న పనులను పూర్తి చేయుట వంటివి ఉంటాయి। విద్యార్థుల ప్రణాళికా బద్ధముగా సాగుట మంచిది।

మే:- పూర్వార్ధమున అధికారులచేవత్తిడి ఖర్చులను నియంత్రించుకోలేక పోవుట వంటి ఉంటున్న కార్యసాధన లుంటాయి। అవసరములను ఎదోరూపంలో సమర్థించు కోగల్గుతారు। కుటుంబసౌఖ్యము, మిత్రుల కలయికలుంటాయి వాహన యంత్రాదుల వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోండి। సంతానమందు ఒకరికి ఉద్యోగ వివాహ ములు ఏర్పడుట వంటివి ఉంటాయి।

జూన్:- 2నుండి గురుని అష్టమరాశి సంచారముచే చికాకులు పెరగకలవు ఊహిం చని బదీలీలు, ఇంటా-బయటా సహకారలోపములు, విమర్శలు పెరుగుట వంటివి ఉండకలవు, ఇతరులచే ఇబ్బందులుంటున్న మనోధైర్యములు చూపి సవరించు కోగల్గు తారు। 20న కుజుడు షష్ఠమందు సంచారముచే కొన్ని ఇబ్బందులు వాటికవే సర్దుమణుగు సూచనలు కలవు। ఇతరులను గుడ్డిగా నమ్మకండి।

జూలై:- గ్రహసంచారములు 3డింట 2వంతులు ప్రతికూలము। అభియోగము విమర్శలు అనారోగ్యములు వంటివి ఉంటాయి। ఉద్యోగులు ఫనిష్ మెంట్లకు గురికాబడు సూచనలు కలవు। 2వ వారము నుండి కుటుంబమున సహాయములు పెరగగలవు ప్రయత్న కార్యములు ఆగి-ఆగిసాగకలవు విద్యార్థులు ప్రయత్నములకు పట్టుదలలు అవసరము। వాహన-యంత్రాదులచే ప్రయోజనములు పొందకలరు।

ఆగష్టు:- 2నకుజుని రాశి సంచారముచే అన్నిటా జాగ్రత్తలు ఎక్కువ చేసుకోవాలి। మోనంగా కర్తవ్యములకు అంకితమవ్వాలి। మానసిక వత్తిడిలు శారీరిక శ్రమలు ఎక్కువుగా ఉంటాయి। బంధుమిత్రుల సహాయ-సహకారములు ఉంటాయి। ఆదాయ వ్యయము లందు సమీక్షణలు అవసరము। మధ్యవర్తిత్వములకు పెద్దమనిషి తరహా పాత్రలకు దూరముగా ఉండాలి। కుటుంబమున సంయమనములు తప్పనిసరి చేయండి

సెప్టెంబరు:- రవి-బుధ-శుక్ర-రాహువులు ప్రయోజన మిచ్చేవారయిన శని-కుజ -గురులు ప్రతికూలములచే మిశ్రమ స్థితులుంటాయి ఖర్చులెక్కువ అగుట, పనిలో చికాకులు పెరుగుట వంటివి ఉంటాయి। రానిబకాయిలచే వ్యాపారుల స్థితిగతులు తలక్రిందులగు సూచనలుకలవు। గృహ-వాహనములు రిపేర్లను ఏర్పరచు సూచనలు కలవు. విద్యార్థులు కాలహరణములు ఏర్పరచుకోకుండా వ్యవహరించు కోవాలి।

అక్టోబరు:-రవి-బుధ-శుక్ర-రాహువులచే శుభములు ఏర్పడకలవు। కుటుంబమున దారా పుత్రులచే సౌఖ్యము లేర్పడతాయి। బంధుమిత్రులు చిన్నతరహా సహకారములంది వ్యగలరు। భాగస్వామిక వ్యాపార వ్యవహారములు నిర్వహించు వారు ఎక్కువ జాగ్రర్తలు చూపుకో వాలి। అవకాశములు చేజారిన నిరాశలు దరిచేరనీయకండి। ఖర్చులను అదనపు ప్రయాణములను దూరము చేసుకోండి। అధికార్ల ఉదాసీనతలు మీకు ఉపకరించకలవు।

నవంబరు:- గురుని భాగ్యస్థితిచే ప్రయోజనములు చూస్తారు। ప్రమాదములు జరగ కుండా జాగ్రత్తలవసరము ఆర్థిక సమతుల్యతలు ఏర్పడతాయి। వృత్తి-ఉద్యోగములందు అంకితభావములు చూపుకోగలరు। విద్యార్థులు వ్యాసంగములకు అంకితభావములు చూపుకోగలరు। గృహనిర్మాణపు పనులను కొందరు చేపట్టుకోగలరు । వివాహాది నిశ్చియములు ఏర్పడకలవు ।

డిసెంబరు:-రాహుకేతువులు రాశి మార్పులచే ఇంటా-బయటా విరోధభావములు పెరగకలవు. శ్రమఒత్తిడి లుంటున్న ప్రయత్నకార్యములను పూర్తిచేసుకోగలరు। శుభయ త్నములు ముందుకు సాగకలవు। ఖర్చులు ఒకదాని వెంట ఒకటిగా ఉంటాయి। వృత్తి- ఉద్యోగములందు వత్తిడిని తగ్గించుకోగలరు। వ్యాపారులు నిల్వసరుకుల కొనుగోలు నందు జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి। కొందరికి విదేశీప్రయాణములు ఏర్పడకలవు

జనవరి:- గ్రహసంచారములు క్రమముగా 3డింతల 2వంతులు ప్రతికూలమగు చున్నవి పూర్వార్ధములో కొంత వెసులుబాటు తనములు గోచరించినా ద్వితీయార్ధము నుండి తిరిగి వత్తిడి కర్షకులేర్పడకలవు। ఇతరులపై ఆదారపడక చిన్నపనైనా స్వయం చేసుకోండి కుటుంబ వ్యక్తులచే సహకారములుంటాయి। ఖర్చులందు, వాగ్విషమము లందు జాగ్రత్తలు అవసరము। సమచారములను ఇచ్చి-పుచ్చుకొనుటలో జాప్యము లుండకలవు

ఫిబ్రవరి:- 13న రవి రాశిమార్పు చేతను బుధ-శుక్రుల చేతను కొన్నిట మంచి మార్పులున్న గోచారము ప్రతికూలమనే చెప్పాలి। విమర్శలు పెరిగి ప్రతిప్రయత్నమనకు ఆటంకములుంటాయి। కర్తవ్యముల పట్ల అంకిత భావములతో సాగాలి। విద్యార్థులు వ్యాసంగములకే అంకితమవ్వాలి। క్రయ-విక్రయములకు దూరంగా ఉండుటమే ఉపకరించకలదు। అపార్థములు అభాండములు వంటివి రాజ్యమేలు సూచనలు కలవు జాగ్రత్తల వసరము। ఆధ్యాత్మికతలను తప్పనిసరి చేసుకోండి।

మార్చి:- గ్రహసంచారము లందు అధికభాగము ప్రతికూలంగా సాగుతున్నవి। ఇంటా-బయటా సమస్యలు, అనవసర వ్యవహారములపై దృష్టి పెట్టుట, ఒంటరి పోరుగా నుండకలదు. అర్హత లేనివారి సలహాలు తీసుకొంటారు। మాతాపితురుల కనారోగ్యము లుండకలవు। బంధుమిత్రుల నుండి సహాయ-సహకారములు ఉంటాయి। ఆస్థి వ్యవహార ములు, అనారోగ్య భావనలు వంటివి తిరిగి ఇబ్బందులను ఏర్పరచు సూచనలుకలవు

మూలవారికి:-మీకు గురుడు 18జూన్ నుండి 31 అక్టోబరు వరకు శుభుడు। శని మే 17 నుండి 9అక్టో వరకు పాపి। రాహువు వత్సరమంతా పాపి। కేతవు వత్సరమంతా శుభుడు। శ్రమకి తగిన ప్రయోజనములు పొందుతున్న స్నేహవర్గంచే మోసపోవు సూచనలు కలవు।

పూర్వాషాఢ:- వత్సరమంతా గురుడు-పాపి। శని వత్సరాది నుండి 17 మే వరకు తిరిగి 9అక్టో నుండి 8ఫిబ్రవరి వరకు పాపి। రాహు-కేతువులు వత్సరమంతా శుభులు। వ్యవహారములను తెలివిగా పూర్తిచేసుకొంటారు। గత ఋణములను తీర్చగలరు । అభివృద్ధి ఉంటుంది।

శాంతి: నవగ్రహ ఆరాధనములకు ప్రాధాన్యతనిచ్చి దత్తాత్రేయ-సుబ్రహ్మణ్య ఆరాధనలు చేసుకుంటు గురు-శని రాహువులకు మధ్యమధ్య దానాదుల ఇచ్చుకొనుట మంచిది।

మకర రాశి ఫలితములు

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు (భో,జా,జి) శ్రవణము 1,2,3,4 పాదములు (ఖి,ఖు,ఖె,ఖో) ధనిష్ఠ 1,2 పాదములు (గా,గి)

ఆదాయం-2 | వ్యయం-8 | పూజ్యత-7 | అవమానం-2

మీకు గురుడు షష్ఠమందు 2జూన్ వరకు రజతమూర్తిగాను, నాటి నుండి 31 అక్టో వరకు సప్తమమున లోహమూర్తిగాను నాటి నుండి 24-01-2027 వరకు అష్టమమున సువర్ణమూర్తిగాను నాటి నుండి వత్సరాంతము వరకు లోహమూర్తిగా సప్తమ మందు సంచరించును।

శని వత్సరమంతా తృతీయమున తామ్రమూర్తిగా సంచరించును। రాహు-కేతువులు 5-12-2026 వరకు 2-08 రాశులందు సువర్ణమూర్తులుగాను నాటి నుండి 1-07 రాశులందు తామ్రమూర్తులుగాను సంచరించును।

వేధగోచారంచే గురుడు 31అక్టో నుండి 24జన వరకు శుభుడు మే 17నుండి అక్టో 9వరకు శని పాపి। డిశెం 5వరకు రాహువు పాపి। వత్సరమంతా కేతువు పాపి।

ఈ సంవత్సరము అంతా శుభాశుభ మిశ్రమమముగా ఉండును। ఆరోగ్యము ధనలాభము ఇష్టకార్యసిద్ధి -మనోనిశ్చియము- శత్రువులపై విజయము వృత్తి-ఉద్యోగము లందు అభివృద్ధి అవివాహితల మనోనిశ్చయతులు సిద్ధించుట వంటివి జూన్ అక్టోబరుల మధ్య ఉండకలవు ద్వితీయార్ధమున రక్షకభట సమాలోచనలు, కోర్టు వ్యవహారములు వంటివి ఉండకలవు. నవంబరు నుండి ధన విషయమున బాగున్న ఆరోగ్యకరంగా ఇబ్బందులుండకలవు వ్యాపార వ్యవహారములందు భాగస్వాములచే విభేదములు ఏర్పడకలవు। సొంత వ్యాపారములు నిర్వహించు వారికి గత సం॥ కన్నా బాగుండును।

విద్యార్థులకు ఈ సం॥ సామాన్యఫలితములుంటాయి। ఉన్నత ఫలితములకై పక్కా ప్రణాళికా పరంగా సాగాల్సి ఉంటుంది। ఉన్నత విద్యలకై ప్రయత్నములందు అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవాలి।

రాజకీయ రంగములోని వారికి ఈసం॥ ప్రతికూలముగా నుండగలదు। పదవీ రక్షణ చర్యలు తీసుకొనుట మంచిది।

రైతులకు 2 పంటలందు మొదటి పంట అనుకూలంగా ఉండి 2వ పంటలో అంతంత మాత్రపు ఫలితములు చేతికందుతాయి।

ఏప్రియల్:- గ్రహసంచారములు అనుకూలముగా ఉన్నవి। వృత్తి-వ్యాపార వ్యవహార ములందు సాధారణతలు కొనసాగుతాయి। విద్యార్థుల వ్యాసంగములపట్ల ఏకాగ్రతలతో యత్నించుకోవాలి। కుటుంబమున ఏక వాక్యతలు కొనసాగుతాయి। ద్వితీయార్ధమున చిన్నతరహా చికాకులుంటున్న ఉత్సాహములు కొనసాగుతాయి। భాతృవర్గమున విందు లందు పాల్గొనకలరు। హావభావ వ్యక్తి కరణ లందు జాగ్రత్తలవసరము।

మే:- గ్రహసంచారములు మిశ్రమ ప్రయోజనములిచ్చేవిగా ఉన్నవి। సమాచార ములను ఇచ్చిపుచ్చుకొనునప్పుడు జాగ్రత్తలు తప్పనిసరిచేసుకోవాలి। ఆరోగ్యమందు చిన్న చిన్న సమస్యలను ఏదుర్కోవలసి రావచ్చును। తలపెట్టుకొన్న పనులను పట్టుదలలతో సాధించుకోవాలి। బంధువర్గంచే అపవాదులు ఎదుర్కోవలసివచ్చును। 11న అర్ధాష్టమ కుజస్థితి కల్గుచుండుటచే వాహన- యంత్రాదులతో జాగ్రత్తలవసరము।

జూన్:- 2న గురుని మార్పు క్రమంగా ప్రయోజనములను ఏర్పరచకలదు। అర్థికంగా సాధరణతలు సిద్ధిస్తాయి। ఖర్చులు తగ్గుట స్థిరాస్తులకు విలువపెరుగుట వంటివి ఉంటాయి। ద్వితీయార్ధమున కొత్తఉద్యోగములు ఏర్పడుట, అవివాహితులకు, నిరుద్యో గులకు శుభములు ఏర్పడుట వంటివి ఉంటాయి। వ్యాపార-వృత్తులందు మంచి కదలి కలు సిద్ధించకలవు, కళాశాల ప్రవేశములు ఏర్పడకలవు.

జూలై:- గ్రహసంచారమున మార్పులు ప్రతికూలమైనవి అయిన సాధారణతలు కొనసాగుతాయి। సమస్యలు సూచితమగుతున్న పరిష్కారముల కూడా వెంటనే ఉండకలవు. కుటుంబమున ఏకవాక్యతలుంటాయి। ఆకాల ఆహార- విరామదులకు దూరంగా ఉండండి। చెల్లింపులు పూర్తిచేసుకొనువిధముగా ఆదాయంలుంటాయి। వస్తు వాహన సదుపాయములు ఏర్పరచుకోగలరు। విద్యార్థులకు అనుకూలసమయము। సంతాన వ్యవహారములందు సర్దుకు పోవలసి రావచ్చును।

ఆగష్టు:- గ్రహసంచారములు మిశ్రమ ప్రయోజనములను ఇస్తాయి। కుటుంబమున సమిష్టి ప్రతయ్నము లుంటాయి। ఆరోగ్య ఆర్థికములు సామాన్యంగా సాగకలవు। బంధు- మిత్రవర్గపు ఉత్సాహములందు పాల్గొంటారు। 17న రవి అష్టమ రాశిని పొందుచుండుటచే అధికార్లతో పెద్దలతో సంయమనములతో సాగాలి। పూర్వార్థమున అగ్రిమెంట్లు రెన్యువల్స్ వంటివి పూర్తిచేసుకోగల్గుతారు।

సెప్టెంబరు:- గ్రహసంచారములందు 18న కుజుని రాశి మార్పు చిన్నతరహా యిబ్బ ందులను ఇవ్వగలదు। ప్రయత్నములు ఊహించినట్లుగా సాగకలవు। అధికార్లచేఉదానతలు ఏర్పరచు కోగల్గుతారు। స్థలము- వాహనము వంటివి ఏర్పరచుకోగలరు। 18న కుజుని రాశిమార్పుచే ప్రతికూలతలు వంటివి పెరుగు సూచనలుకలవు కుజునికై శాంతి నిర్వహి ంచుకొనుట మంచిది।

అక్టోబరు:- కుజ-రాహువుల సంచార ప్రతికూలముచే సంకల్పబలము ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోండి। ఇంటా-బయటా ఓర్పుతో వ్యవహరించుకొన్నచో ప్రయోజనములు ఏర్పరచుకోగల్గుతారు। బంధుమిత్రులు రాకపోకలుంటాయి। వృత్తి-ఉద్యోగములందు ఇష్టతలేని పనులను కర్తవ్యములుగా గ్రహించవలసి రావచ్చును। ఖర్చులు మీకు అనుకూల మైనవిగానే ఉంటాయి। అధికార్లతో లౌక్యముగా సాగండి।

నవంబరు:- మాసాదిగా గురుని అష్టమ రాశి స్థితి, 12న కుజుడు అష్టమమున చేరుట వెరసి ఊహించని విధముగా అన్ని వ్యవహరములు నత్తనడకన సాగుట, ఉద్వేగ ములకు గురికావుట, పెట్టుబడులందు పొరపాట్లు ఏర్పడుట వంటివి ఉంటాయి। వృత్తి- ఉద్యోగములందు బాధ్యతా రాహిత్యములకు ఫనిష్‌మెంట్లు పొందు సూచన్నలున్నాయి। ఆరోగ్యమునకై ఔషధసేవలు అవసరమగు సూచనలుకలవు.

డిసెంబరు:- 5న రాహువు జన్మస్థానమునకు చేరుట, గురు కుజులు అష్టమ రాశి సంచారములచే సంఘ-కుటుంబ వ్యతిరేక పనులను చేపట్టుకొను సూచనలు కలవు। వృత్తి-ఉద్యోగ-వ్యాపారములందు సాధారణతలు కొనసాగుతాయి। బంధుజన సహకార ములచే కొన్నిట ఉత్సాహములుంటాయి. పనులను వాయిదా పడనీయకుండా జాగ్రత్తలు పాటించుకోండి। స్పెక్యులేషన్లకు పెటుబడులకు దూరముగా ఉండండి।

జనవరి:- గ్రహసంచారములు పూర్వార్థమున సామాన్య అనుకూలతలుండి 14న రవిజన్మ గతుడు అవుటచే ఉష్ణజ్వరాది యిబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చును। స్వజన విరోధము- అంతంత మాత్రపు మనశ్శాంతి- శ్రమ ఎక్కువ చేయవలసి రావడం, కోర్డులావాదేవీలు ప్రతికూలించుట వంటివి ఉంటాయి। అప్పులిచుటకు-చేయుటకు అనుకూల సమయము కాదు।

ఫిబ్రవరి:- గురుని సప్తమ రాశి సంచారము చిన్నతరహా ప్రయోజనములు ఇచ్చేది అయినా ఆసక్తి కరముగా వ్యవహరించుకోలేక పోతారు। అధికారుల సహకరించే వారైనా సంయమనము తప్పని సరిచేసుకోండి। కొన్ని అనవసర ప్రయాణములు ప్రయత్నములు వంటివి ఉంటాయి। మెలకువలు అవసరము। వ్యాపారములందు చెల్లింపులకు ఎక్కువ ప్రాధాన్యతనీయాలి।

మార్చి:- బుధ-శుక్ర-గురు శని సంచారములు శుభదాయక మగుటచే కొన్ని ముఖ్య మైన పనులను చేపట్టుకోగలరు। బంధు-స్నేహ వర్గములు వారి నందు మంచి మార్పులు చూడగలరు। నిత్యకృత్యములు వంటివి కాలాతీతములతో సాగిన భవిష్యత్ ప్రయోజన ములు ఏర్పరచుకోగలరు। విద్యార్థులు ప్లేస్ మెంటులు ఏర్పరచుకోగలరు।

ఉత్తరాషాఢ వారలకు:- వత్సరమంతా గురుడు పాపి। శని-రాహు-కేతువులు శుభులు ఇంచుమించు అన్నిరంగముల వారికి అభివృద్ధి ఏర్పడును।

శ్రవణ వారలకు:- 31 అక్టో నుండి 24జన వరకు గురుడు శుభుడు శని వత్సరమంతా శుభుడు। 2ఆగ నుండి రాహువు పాపి। వత్సరమంతా కేతువు పాపి। ముందుగొయ్యి వెనుక నుయ్యి చందమున ఉండగలదు। అన్నిటా జాగ్రత్తలు తప్పనిసరి చేసుకోవాలి।

ధనిష్ఠ వారలకు:- జూన్ 2 నుండి గురుడు శుభుడు శని వత్సరమంతా శుభుడు డిసెం 5వరకు రాహువు పాపి। డిసెం 5 నుండి కేతువు పాపి।

శాంతి : నవగ్రహారాధనలకు ప్రాధాన్యత నిచ్చి శతరుద్రీయము సుబ్రహ్మణ్య ఆరాధన నిత్యము చేసుకొనుటచేమేలు జరుగును

కుంభ రాశి ఫలితములు

ధనిష్ఠ 3,4 పాదములు (గూ,గే) శతభిషం 1,2,3,4 పాదములు
(గో,సా,సీ,సు) పూర్వాభాద్ర 1,2,3 పాదములు (సే,సో,దా)

ఆదాయం-2	వ్యయం-8	పూజ్యత-4	అవమానం-2

మీకు గురుడు వత్సరాదినుండి 2జూన్ వరకు పంచమమున లోహమూర్తిగా కార్య లాభములు శ్రమచేచేకూరును। నాటి నుండి 31అక్టో వరకు షష్ఠమందు సువర్ణమూర్తిగా ఆపదలను నివారించును। నాటి నుండి 24 జనవ వరకు సప్తమమున రజతమూర్తి సునాయాస విజయములిచ్చును। తదాది వత్సరాంతము వరకు తిరిగి షష్ఠమందు త్రామమూర్తిగా కష్టఫలితములు యిచ్చును।

శని వత్సరమంతా ద్వితీయమున రజతమూర్తిగా శ్రమ-అనారోగ్యములు ఉన్న చిన్న తరహా ప్రయోజనమిచ్చును। రాహు-కేతువులు 1-07 రాశులందు 5డిసెం వరకు లోహమూర్తులుగాను తదాది 12.06 రాసులందు రజతమూర్తులుగా మనోభీతి మిగుల్చును।

వేధగోచారంచే మీకు గురుడు 2జూన్ నుండి శుభుడు। 17మే నుండి 9అక్టో వరకు తిరిగి ఫిబ్ర2 నుండి శని పాపి। రాహువు 2 ఆగష్టు నుండి పాపి। 5డిసెం నుండి కేతువు పాపి।

స్థితి వేధగోచారములను పరిశీలించగా గత సం॥ కంటే ఒక్కోసారి శ్రమ కరంగాను ఒక్కోసారి ఉత్సాహంగాను ఉండగలదు। వ్యక్తిగత జాతక పరిశీలను తప్పనిసరి చేయండి। సామాన్యములైన పట్టుదలలు చూపుకోవాలి। ఊహించని ఖర్చులు వంటిని తరచు ఎదు ర్కోవలసి రావచ్చును। గృహమార్పు- ప్రాంతమార్పు వంటికి తప్పవు। విదేశీప్రయత్న సన్నాహములు ప్రథమార్ధమందు వాయిదా పడినా ద్వితీయార్ధంలో ఫలించును। ద్వితీయార్ధ మందు వివాహప్రయత్నములు ఉపకరించును। స్థిరమైన నిర్ణయములు కొన్ని తీసుకొని
పట్టుదలలు చూసి అమలు చేసుకొంటారు।

వృత్తి- ఉద్యోగులకు పూర్వార్ధమున కన్న ద్వితీయార్ధమందు ఆశించిన ప్రాంతములకు బదిలీలుండకలవు ఉద్యోగ మార్పు యత్నములకు దూరముగా ఉండుట మంచిది।

వ్యాపార-వ్యవహారములందు మిశ్రమ ప్రయోజనములుండి సర్దుబాట్లుచే ప్రయోజన ములు ఏర్పరచుకోగలరు।

విద్యార్థులు అతి విశ్వాసము చూపక సమయ సందర్భములకు ప్రాధాన్యతనిచ్చుకొని సాగాల్సి ఉంటుంది।

రైతులకు సామాన్యాధిక ప్రయోజనములుంటాయి। శ్రమ వత్తిడిలు ఉంటున్న ప్రయోజనములు పొందుతారు।

